సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
బుధవారం | 24 డిసెంబర్ 2025 | హైదరాబాద్
సంపుటి 19 | సంచిక 64
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, పుష్య మాసం శుక్లపక్షం చవితి ఉ.10.50, ధనిష్ఠ తె.6.14, వర్జ్యం ఉ.9.47 నుంచి 11.26 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.26 నుంచి 12.11 వరకు

## పీఎం అభ్యర్థిగా
# ప్రియాంక గాంధీ?

● ప్రియాంక ప్రధాని కావాలని కార్యకర్తలు కోరుకుంటున్నారు : రాబర్ట్ వాద్రా ● ప్రియాంక గాంధీ ప్రధాని కావడం తథ్యమన్న రాబర్ట్ వాద్రా ● రాజకీయాల్లో ఆమె ఎదుగుదలను ఎవరూ ఆపలేరని వ్యాఖ్య ● ఇందిరా గాంధీతో పోలుస్తూ కాంగ్రెస్ ఎంపీ చేసిన వ్యాఖ్యలపై స్పందన ● రాహుల్ గాంధీపై విశ్వాసం లేదనడానికి ఇదే నిదర్శనమన్న బీజేపీ


6 లో

కాంగ్రెస్ పార్టీ తరపున ప్రధాని అభ్యర్థిగా ప్రియాంకా గాంధీని ఎన్నుకోవాలని ఆ పార్టీ ఎంపీ ఇమ్రాన్ మసూద్ చేసిన వ్యాఖ్యలపై ఆమె భర్త రాబర్ట్ వాద్రా స్పందించారు. పార్టీ కార్యకర్తలంతా తమ సతీమణి ప్రధాని కావాలని కోరుకుంటున్నారని.. చాలా చోట్ల నుంచి ఇలాంటి డిమాండ్లు వస్తూనే ఉన్నాయని అన్నారు. రాజకీయాల్లో ప్రియాంక ముందడుగు వేయాలని.. తాను కూడా రాజకీయాల్లోకి రావాలని అందరూ కోరుకుంటున్నారని పేర్కొన్నారు. కానీ ప్రస్తుతం ప్రియాంక దృష్టి ప్రజా సమస్యలపైనే ఉందన్నారు.ఇటీవల కాంగ్రెస్ నేత ఇమ్రాన్ మసూద్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రియాంకా గాంధీ ని ప్రధాన మంత్రిగా ఎన్నుకుంటే ఆమె తన నాన్నమ్మ, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ లాగా మంచి ప్రజాదరణ సొంతం చేసుకుంటారని అన్నారు.

## అభివృద్ధిలో కవులు, కళాకారులు
# భాగస్వాములు కావాలి

● జోగులాంబ గద్వాల జిల్లాలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపు
● బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలు చారిత్రకంగా ఆధ్యాత్మికంగా ప్రాముఖ్యత ఉన్నవే
● ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని హామీ



2 లో

జోగులాంబ గద్వాల జిల్లా కవులు, కళాకారులు జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. మంగళవారం ఐడీఓసీ సమావేశ హాల్ నందు జిల్లా అధికారులు మరియు వివిధ రంగాల ప్రముఖులతో సమావేశమై మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ అలంపూర్ శ్రీ జోగులాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలు చారిత్రకంగా, ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన క్షేత్రమని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. వికసిత భారత్ జాతీయ స్లోగన్ గా పేర్కొంటూ ప్రజలందరూ దేశాభివృద్ధికి పాటుపడాలని పేర్కొన్నారు.


5 లో

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు

● ఐటీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి ప్రభావం ● ఆర్థిక, ఎఫ్ఎంసీజీ రంగాల షేర్లు మార్కెట్‌కు మద్దతు ● స్థిరంగా ముగిసిన రూపాయి విలువ


6 లో

## బంగ్లాదేశ్‌లో హింసపై ఐరాస ఆందోళన

● పౌరుల భద్రతపై స్పందించిన ఐరాస చీఫ్ గుటెరస్
● ఐరాస మానవ హక్కుల కమిషనర్‌ని కదిలించిన హాదీ మృతి

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## విలువల రాజకీయాలకు ప్రతీక
# అటల్ బిహారీ వాజ్ పాయ్

● తెలంగాణ అభివృద్ధిలో వాజ్ పాయ్ శ్రమ ఉంది ● వాజ్ పాయ్ స్ఫూర్తితో రాజకీయాల్లో కొనసాగాం ● మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు


2 లో

ప్రజాస్వామ్యాన్ని కాపాడడం, దాన్ని ముందుకు నడిపించిన విషయంలో మనకు ఆదర్శంగా తీసుకోవాల్సిన నాయకుడు భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి అని భారత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. మంగళవారం భారత సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సహకారంతో త్రినేత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా.. హైదరాబాద్‌లోని నారాయణగూడలో 'అటల్ జీ స్మృతి సమ్మేళనం'ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

## 3 నెలలకోసారి కార్యదర్శుల పనితీరుపై
# నేనే సమీక్షిస్తా

● అధికారులకు స్పష్టం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి
● గతంలో ఎనర్జీ, ఎడ్యుకేషన్, ఇరిగేషన్, హెల్త్ పాలసీలు లేవు
● గొప్ప కార్యాచరణ అమలుకు అధికారుల సహకారం ఉండాలి ● సచివాలయంలో అన్ని విభాగాల కార్యదర్శుల భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి

తెలంగాణ సచివాలయంలోని అధికారులు సమన్వయం చేసుకొని పనిచేయడం కీలకమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సచివాలయంలోని అన్ని విభాగాల కార్యదర్శులతో ఆయన సమావేశమయ్యారు. ప్రభుత్వ శాఖల మధ్య, అధికారుల మధ్య సమన్వయం లేకపోతే ఎలాంటి ఫలితాలు రావని సీఎం అధికారులకు సూచించారు.


3 లో

## అంతా ఇంతే!




రిపోర్టులన్నీ అధిష్టానానికి పంపిస్తారేమో !

## రాహుల్ గాంధీది
# భారత్ బద్‌నామ్ యాత్ర



6 లో

● ఇంకా చిన్నపిల్లాడిలా ప్రవర్తన : బీజేపీ
● జర్మనీలో కేంద్రంపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు ● విదేశాల్లో భారత్‌ను అవమానిస్తున్నారని బీజేపీ మండిపాటు, దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలుపుతున్నారని ఆగ్రహం

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ రాజధాని బెర్లిన్‌లో కేంద్ర ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో తీవ్ర దుమారాన్ని రేపాయి. హర్టీ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన రాహుల్ గాంధీ, భారత ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, స్వతంత్ర సంస్థలపై బీజేపీ ప్రభుత్వం దాడి చేస్తోందని ఆరోపించారు.

## సింగరేణి లోకల్ కాదు
# గ్లోబల్‌గా ఎదగాలి


2 లో

● ప్రపంచవ్యాప్తంగా సింగరేణి జెండా ఎగరాలి
● సత్తుపల్లి బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ● రాష్ట్రంలోని బొగ్గు బ్లాక్‌లు అన్నీ సింగరేణి దక్కించుకునేందుకు పకడ్బందీ ప్రణాళిక ● సత్తుపల్లిలో సింగరేణి జిఎం కార్యాలయం ప్రారంభం

## యూరియా యాప్ 5 జిల్లాలలో
# ప్రయోగాత్మకంగా అమలు

● వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి ● యాప్ పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన రైతులు ● గత రెండు రోజుల్లో 60,510 బస్తాలు యాప్ ద్వారా కొనుగోలు చేసిన రైతులు
● త్వరలో అన్ని జిల్లాలలో అమలుకు సన్నాహాలు

వ్యవసాయశాఖ ద్వారా ప్రవేశపెట్టిన యూరియా యాప్ 5 జిల్లాలలో ప్రయోగాత్మకంగా గత మూడు రోజుల నుండి పరిశీలించడం జరిగిందని, 5 జిల్లాలలో దాదాపు లక్ష మందికి పైగా డౌన్ లోడ్ చేసుకోవడం జరిగిందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో 897, జనగామ జిల్లాలో 5150, మహబూబ్ నగర్ 3741, నల్లగొండ 3618 మరియు పెద్దపల్లి జిల్లాలోని 6289 మొత్తం 19695 మంది రైతులు ఈ యాప్ ద్వారా యూరియాను తమ సమీప డీలర్ దగ్గర 60,510 యూరియా బస్తాలు బుక్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా 217 మంది కౌలు రైతులు కూడా 678 యూరియా బస్తాలు ఈ యాప్ ద్వారా బుక్ చేసుకోవడం జరిగిందని, మొదటి రోజు అక్కడక్కడ తలెత్తిన సాంకేతిక సమస్యలను కూడా వెంటనే పరిష్కరించడం జరిగిందని పేర్కొన్నారు.


2 లో




# అభివృద్ధిలో కవులు, కళాకారులు భాగస్వాములు కావాలి

● జోగులాంబ గద్వాల జిల్లా లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపు
● బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలు చారిత్రకంగా ఆధ్యాత్మికంగా ప్రాముఖ్యత ఉన్నవే
● ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని హామీ




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జోగులాంబ గద్వాల జిల్లా కవులు, కళాకారులు జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. మంగళవారం ఐడీఓసీ సమావేశ హాల్ నందు జిల్లా అధికారులు మరియు వివిధ రంగాల ప్రముఖులతో సమావేశమై మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ అలంపూర్ శ్రీ జోగులాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలు చారిత్రకంగా, ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన క్షేత్రమని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. వికసిత భారత్ జాతీయ స్లోగన్ గా పేర్కొంటూ ప్రజలందరూ దేశాభివృద్ధికి పాటుపడాలని పేర్కొన్నారు. 'వికసిత్ భారత్' దిశగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాజ్ భవన్‌ను ప్రజలకు దగ్గరగా ఉండాలనే ఉద్దేశంతో 'లోక్ భవన్'గా పేరు మార్చినట్లు గవర్నర్ తెలిపారు. విద్య అత్యంత ముఖ్యమైన అంశమని పేర్కొంటూ, విద్యా రంగంలో గుణాత్మక అభివృద్ధి సాధించి, జిల్లాలో ఉత్తమ స్థాయికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని గవర్నర్ పేర్కొన్నారు. టీబీ ముక్త భారత్ కార్యక్రమంను జిల్లాలో సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తదాన శిబిరాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారని, భవిష్యత్తులో వాటిని ఇంకా మెరుగ్గా నిర్వహించి మరింత ఎక్కువగా రక్తదాన కార్యక్రమాలు చేపట్టాలని గవర్నర్ సూచించారు. జిల్లా పరిపాలన యంత్రాంగం పనితీరు ప్రశంసనీయంగా ఉందని, భవిష్యత్తులో ఎదురయ్యే కొత్త సవాళ్లకు నూతన పరిష్కారాలు కనుగొని ప్రజల సంక్షేమానికి మరింత కృషి చేయాలని అధికారులకు సూచించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా జిల్లా భౌగోళిక వివరాలు, చరిత్ర, ప్రసిద్ధ ఆలయాలు, వివిధ రంగాల్లో సాధించిన ప్రగతి, వివిధ శాఖల సంక్షేమ పథకాల అమలు గురించి గవర్నర్ కు క్షుణ్ణంగా వివరించారు. అనంతరం గవర్నర్ కు గద్వాల చేనేత పట్టు చీర ఫ్రేమ్ ను జ్ఞాపికగా అందజేశారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జ్ఞాపికను బహూకరించారు. పలువురు ప్రజాప్రతినిధులతోపాటు వివిధ రంగాల ప్రముఖులు గవర్నర్ కు వినతి పత్రాలు అందజేశారు. అంతకుముందు అలంపూర్ నుంచి కలెక్టరేట్ కు చేరుకున్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు జిల్లా అధికార యంత్రాంగం, పలువురు ప్రజాప్రతినిధులు పుష్ప గుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. గద్వాల బాల భవన్ చిన్నారులు స్వాగతం పలుకుతూ చేసిన నృత్యం ఆకట్టుకుంది. ఇక్కడి ఆవరణలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను గవర్నర్ సందర్శించారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లాలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలు. ఇతర కార్యక్రమాల వివరాలను తెలుసుకొని నిర్వాహకులను ప్రశంసించారు. మెప్మా. సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లు పరిశీలించి మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు రుణాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి వ్యాపారాల్లో రాణించడం అభినందనీయమన్నారు. వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్ లో టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం గురించి నిర్వాహకులు గవర్నర్ కు తెలియజేశారు. నషా ముక్త భారత్, మహిళా, శిశు సంక్షేమ శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలపై ఏర్పాటుచేసిన స్టాల్లు పరిశీలించారు. చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మగ్గం, రాట్నం పరిశీలించి చేనేత కార్మికుల పనితీరును ప్రశంసించారు. గద్వాల చీరల ప్రత్యేకత, ఇతర వివరాలను క్షుణ్ణంగా చేనేత కార్మికులను అడిగి తెలుసుకున్నారు. ఆయా స్టాల్స్ నిర్వాహకులు గవర్నర్ కు గౌరవార్థం వివిధ హస్త కళా వస్తువులను బహూకరించారు. అనంతరం కలెక్టరేట్ గార్డెన్ లో గవర్నర్ మొక్కను నాటారు. చివరగా జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి గవర్నర్ గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు, గవర్నర్‌కు సంయుక్త కార్యదర్శి జె.భవానీ శంకర్, గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అలంపూర్ శాసన సభ్యులు విజయుడు, డీసీసీబీ మాజీ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, గవర్నర్‌కు ఏడీసీ మేజర్ అమన్ కుందూ, ఏడీసీ కాంతిలాల్ పటేల్, సీఎస్ఓ ఎల్.శ్రీనివాస రావు, గవర్నర్ వ్యక్తిగత కార్యదర్శి పవన్ సింగ్, అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, ఆర్డీవో అలివేలు, జిల్లా అధికారులు, ఇతర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి లోకల్ కాదు గ్లోబల్‌గా ఎదగాలి

● ప్రపంచవ్యాప్తంగా సింగరేణి జెండా ఎగరాలి ● సత్తుపల్లి బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
● రాష్ట్రంలోని బొగ్గు బ్లాక్లు అన్ని సింగరేణి దక్కించుకునేందుకు పకడ్బందీ ప్రణాళిక
● సత్తుపల్లిలో సింగరేణి జిఎం కార్యాలయం ప్రారంభం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సుమారు 136 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి లోకల్ గా కాదు గ్లోబల్ గా ఎదగాలని సింగరేణి జెండా ప్రపంచవ్యాప్తంగా ఎగిరేలా చేసేందుకు అవసరమైన అన్ని ప్రణాళికలను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన సత్తుపల్లిలో సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం స్థానికంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం బొగ్గు ఉత్పత్తికి పరిమితం అయితే సింగరేణి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది అందుకే బొగ్గు బావులకే పరిమితం కాకుండా రేర్ ఎర్త్ మినరల్స్, క్రిటికల్ మినరల్స్ కు సంబంధించిన బ్లాకుల వేలంలో పాల్గొని ఆ బ్లాకులను సాధించాలని ఆలోచనలో సింగరేణి యాజమాన్యం ఉందని తెలిపారు. సింగరేణి ఉజ్వల భవిష్యత్తు కోసమే తాను గనుల సందర్శన, కార్యాలయాల సందర్శన, సమీక్ష వంటివి ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. థర్మల్ విద్యుత్తు ఉత్పత్తి కోసం రాష్ట్రంలోనే కాదు ఇతర రాష్ట్రాలకు సింగరేణి బొగ్గు ఉత్పత్తి చేసి సరఫరా చేస్తుందని తెలిపారు. మొన్నటి వరకు ప్రభుత్వ రంగ సంస్థల పరిధిలోని బొగ్గు తవ్వకాలు జరిగేవి కాలక్రమమైన వచ్చిన మార్పుల్లో భాగంగా కేంద్రం బొగ్గు గనులను వేలం వేస్తోంది అని వివరించారు. ఈ వేలంలో ప్రపంచవ్యాప్తంగా ప్రైవేటు సంస్థలు కూడా పాల్గొంటున్నాయని, విదేశాల నుంచి బొగ్గు కూడా దిగుమతి చేసుకునే మార్పులు జరిగాయని ఫలితంగా విపరీతంగా పోటీ తత్వం ఏర్పడిందని తెలిపారు. ఈ నేపథ్యంలో గొప్ప చరిత్ర కలిగిన సింగరేణి పోటీకి నిలబడి పథకాల్సిన అవసరం ఏర్పడింది నాణ్యతతో కూడిన బొగ్గును వెలికి తీయాలి, సరఫరా చేయాలి మార్కెట్ ధరలకు అనుగుణంగా బొగ్గును విక్రయించే స్థాయికి సింగరేణి ఎదగాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం వివరించారు. మొత్తంగా 85,000 మంది ఉద్యోగుల భవిష్యత్తు సింగరేణి సంస్థపై ఆధారపడి ఉంది అన్నారు. అందుకే అన్ని మార్పులపైన రాష్ట్ర ప్రభుత్వం విస్తృతంగా అధ్యయనం చేస్తూ పోటీలో నిలబడి ప్రథమ స్థానాన్ని సాధించేందుకు అవసరమైన ప్రణాళికలు రచిస్తుంది అని డిప్యూటీ సీఎం వివరించారు.



కేవలం విద్యుత్తు ఉత్పత్తి కే పరిమితం కాకుండా గ్రీన్ ఎనర్జీ లో భాగంగా సోలార్, హైడల్, బ్యాటరీ, పంపుడు స్టోరేజ్, హైడ్రోజన్ వంటి విభాగాల్లో విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు చేస్తున్నామని తెలిపారు.
మారిన పోటీ ప్రపంచంలో సింగరేణి బొగ్గు ఉత్పత్తి చేస్తే మార్కెట్లో ధరలు కొనుగోలు సమస్య ఏర్పడి కంపెనీ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి అందుకే సింగరేణి బొగ్గు బావులకే పరిమితం కాకుండా రేర్ ఎర్త్ మినరల్స్, క్రిటికల్ మినరల్స్ తవ్వకాలు ఉత్పత్తి వైపు మళ్ళిస్తున్నామన్నారు.
బొగ్గు బావులతోనే సంతృప్తి చెందకుండా లిథియం, గ్రాఫైట్, కాపర్ వాటన్నిటికీ పోటీపడి ఆ బ్లాకులను సైతం సాధించాలని ఆలోచనలో సింగరేణి సంస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.
ఏ ఏ దేశాల్లో, రాష్ట్రాల్లో సింగరేణి ప్రవేశించడానికి అవకాశం ఉంది, తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు ఉజ్వలంగా ఉండేందుకు అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వాలని గ్లోబల్ టెండర్లు పిలిచి నిపుణుల సలహాలు స్వీకరించామని తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో గోల్డ్, కాపర్ గనుల తవ్వకాల్లో టెండర్లు దక్కించుకొని సింగరేణి భాగస్వామిగా మారిందని వివరించారు.
తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని బొగ్గు బ్లాక్లు సింగరేణి దక్కించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రచించిందని, ఇతర రాష్ట్రాల్లోనూ బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొని టెండర్లు దక్కించుకుంటామని డిప్యూటీ సిఎం తెలిపారు.
సింగరేణి ఆధ్వర్యంలో జైపూర్ లో పెద్ద ఎత్తున థర్మల్ పవర్ ను తీసుకున్నామని , 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్తులో రాజస్థాన్ ప్రభుత్వం భాగస్వామి అయ్యే దశకు సింగరిని ఎదిగిందని తెలిపారు. గ్రీన్ ఎనర్జీ లో సైతం సింగరేణి ముందుకు వెళుతుందని ఇప్పటికే ఫ్లోటింగ్ సోలార్ ఎనర్జీని సింగరేణి ఉత్పత్తి చేస్తుంది అన్నారు.
1500 మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తి కోసం రాజస్థాన్ ప్రభుత్వంతో సింగరేణి జాయింట్ వెంచర్ లో పాల్గొంటుందని డిప్యూటీ సీఎం వివరించారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తికే పరిమితం కాకుండా థర్మల్ ,సోలార్, ఫ్లోటింగ్, పంపుడు స్టోరేజ్, రేర్ ఎర్త్ మినరల్స్, క్రిటికల్ మినరల్స్ ఇలా బహుముఖంగా విస్తరించేందుకు సింగరేణి ముందుకు వెళుతుందని డిప్యూటీ సీఎం అన్నారు. సింగరేణి మన అందరిదీ ఈ సంస్థను బతికించుకోవాలి లాభాలు పెంచుకోవాలి భవిష్యత్తు తరాలు సింగరేణి పై ఆధారపడి జీవించాలంటే ఎప్పటికప్పుడు అప్డేట్ కావలసిన అవసరం ఉందని కార్మికులు గుర్తించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి కాదు ఈరోజు దేశానికి సంబంధించి అతి ముఖ్యమైన రోజు 136 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకుని 137 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న చారిత్రాత్మక సింగరేణి సంస్థ విజయోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు.

## విలువల రాజకీయాలకు ప్రతీక

# అటల్ బిహారీ వాజ్ పాయ్

● తెలంగాణ అభివృద్ధిలో వాజ్ పాయ్ శ్రమ ఉంది
● వాజ్ పాయ్ స్ఫూర్తితో రాజకీయాల్లో కొనసాగాం ● ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రజాస్వామ్యాన్ని కాపాడడం, దాన్ని ముందుకు నడిపించిన విషయంలో మనకు ఆదర్శంగా తీసుకోవాల్సిన నాయకుడు భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి అని భారత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. మంగళవారం భారత సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సహకారంతో త్రినేత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా.. హైదరాబాద్‌లోని నారాయణగూడలో 'అటల్ జీ స్మృతి సమ్మేళనం'ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రధాన అతిథులుగా భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాజ్యసభ సభ్యులు బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డా. కె. లక్ష్మణ్, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, మల్క కొమురయ్య, తదితర నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా అటల్ బిహారీ వాజ్‌పేయి జీవితం, ప్రజాస్వామ్య స్ఫూర్తి, నాయకత్వం, విలువలపై ప్రసంగాలతో పాటు అర్థవంతమైన చర్చలు జరిగాయన్నారు. ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు మాట్లాడుతూ సాధారణంగా ప్రజాప్రతినిధులు, నాయకులు శాసనసభలలో వాదనలు, విభేదాలు జరిపే అవకాశం ఉంటుందన్నారు. అయినప్పటికీ, సభ వెలుపల వ్యక్తిగత శత్రుత్వాలను పక్కన పెట్టి ముందుకు సాగడం అత్యంత అవసరం. దురదృష్టవశాత్తు, గతంలో ఒక ఎమ్మెల్యే మరో ఎమ్మెల్యేను గేట్ వద్ద కొట్టిన సంఘటనలను మనం చూశాం. అలాంటి ఘటనలు ఎప్పుడూ సమర్థించదగినవి కావు. అదేవిధంగా జయలలిత ను అసెంబ్లీ లోపలే దారుణంగా అవమానించిన సంఘటన మనందరికీ గుర్తుంది. ఆ దురదృష్టకరమైన ఘటన ద్రౌపది వస్త్రాపహరణం దృశ్యాన్ని తలపించింది. ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్యంలో జరగకూడదన్నారు.
తాను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు కౌన్సిల్‌లో, ముఖ్యమంత్రి గారితో సహా, "ప్రతిదీ ఫ్రీ" అనే విధానం ప్రమాదకరమని స్పష్టం చేశానన్నారు. ప్రస్తుత పరిస్థితులలో చాలా ప్రభుత్వాల వద్ద ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి కూడా నిధులు లేవు. రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు పెన్షన్లు ఇవ్వలేని పరిస్థితులు వస్తున్నాయి. కొందరు పెన్షనర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు, మరికొందరు రోడ్లపైకి వచ్చి భిక్ష అడిగే స్థితి ఏర్పడుతోంది. ఇది చాలా బాధాకరం. అందుకే ప్రభుత్వాలు ఆదాయం – ఖర్చు మధ్య సమతుల్యత పాటించాలి. రెవెన్యూ, ఎక్స్పెండిచర్ మధ్య సమతుల్యత అవసరం అని అన్నారు. వెల్ఫేర్ ప్రోగ్రామ్స్‌తో పాటు డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ కూడా సమానంగా అమలు చేయాలి. ఈ సమతుల్యతను సాధించిన నాయకుడు అటల్ బిహారీ వాజ్‌పేయి, అందుకే వాజ్ పేయి జయంతిని 'గుడ్ గవర్నెన్స్ డే'గా దేశం మొత్తం జరుపుకుంటోందన్నారు.
మనం రాజకీయాల్లో భాషా ప్రయోగం ఎంత దూరం వెళ్లిందో గమనించాలి. వ్యక్తిగత విమర్శలను మించి, విధానపరమైన విమర్శలు, సైద్ధాంతిక చర్చలను కొంతమంది మర్చిపోయారు. ఏదైనా వాదనలతో మాట్లాడితే కూడా బూతుల వంటి వ్యాఖ్యలు చేస్తున్న ఘటనలను చూస్తున్నాం అని అన్నారు.అందుకే ప్రజాస్వామ్య పద్ధతిలో నిజమైన డిబేట్, చర్చలు, ప్రజాస్వామ్య విలువలను గౌరవించడం తప్పనిసరి. కొందరు పార్టీ సిద్ధాంతాలను విమర్శించవచ్చు, విధానాలను ప్రశ్నించవచ్చు, కానీ వ్యక్తిగత విమర్శలు చేయకూడదు. అటల్ బిహారీ వాజ్‌పేయి గారి స్ఫూర్తి మనకు ఇదే నేర్పిస్తుంది. ఆయన ఎన్ని విమర్శలు ఎదుర్కొన్నా, వ్యక్తిగత దాడులకు పాల్పడకుండా, విధానాలపై మాత్రమే చర్చించేవారన్నారు. తెలంగాణ రాజకీయాల్లో కూడా ఇలాంటి కొత్త పరంపరను కొనసాగించాలి. వ్యక్తిగత దాడుల ద్వారా రాజకీయాలు చేయడం మంచిది కాదు. ప్రభుత్వాలు, ప్రతిపక్షాలు రెండూ విధానపరమైన విమర్శలను స్వీకరించి, వ్యక్తిగత దాడులను నివారించాలి. ఈ సందర్భంలో, త్రినేత్ర ఫౌండేషన్ వారు నిర్వహించిన ఈ అద్భుతమైన కార్యక్రమానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# బిజెపిని విస్తరించడమే నా లక్ష్యం

● తెలంగాణ కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ కట్టుబడి ఉన్నారు
● ఈ దఫా సర్పంచ్ ఎన్నికల్లో ఊహించిన విజయం ● హుజురాబాద్ అంటే తనకు ప్రత్యేక అభిమానం
● బిజెపి ఎంపీ ఈటల రాజేందర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బిజెపిని విస్తరించడమే తన లక్ష్యమని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ నియోజకవర్గం లో గెలిచిన సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు మెంబర్ల సన్మాన కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం లో 25 ఏళ్లలో అన్ని పదవులు మేమే గెలుచుకునే వాళ్ళం.
అది ఉత్తగా బాయ్ బాయ్ చెప్తే సాధ్యం కాలేదు. ఒళ్ళు మంచి పని చేసి ప్రజలకు కాళ్లలో ముళ్ళు గుచ్చుకుంటే పన్నుతో పీకెంత సర్వీస్ చేస్తేనే సాధ్యమైందన్నారు.
2021 కంటే పూర్వం పార్టీలపరంగా కొట్లాట లేని ఏకైక నియోజకవర్గం హుజురాబాద్ పార్టీ కండువాలు వేరైనా మా నాయకుడు ఈటల రాజేందర్ అని చెప్పుకున్నారన్నారు.
మంచి చెడు లాగా అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ కలిసిమెలిసి ఉంటాయి తప్ప 100కు 100% ఒకవైపు ఉండవు అని అన్నారు. 2004లో కాంగ్రెస్ అలయన్స్ లో 19800 ఓట్లతో కమలాపూర్ ఎమ్మెల్యేగా గెలిస్త
2008లో రాజీనామా చేసిన 17 మందిలో ఏడుగురే గెలిచారని గుర్తు చేశారు.
అప్పుడు కమలాపూర్ లో కాంగ్రెస్ మీద 23 వేల ఓట్ల మెజారిటీతో గెలిచాము.
2004 కంటే 2008లో మెజారిటీ పెంచుకున్న ఏకైక నియోజకవర్గం కమలాపూర్ అంత గొప్ప కమిట్మెంట్ ఉన్న నియోజకవర్గం అప్పటి కమలాపూర్ ఇప్పటి హుజురాబాద్ తల్లికి పిల్లలకు ఎంత బంధం ఉంటుందో నాకు ఈ మట్టికి అంత బంధం ఉంది. ప్రేమతో ఉండేవాళ్లే మనతో ఉంటారు కానీ ఆశపడి పోయేవాళ్లు ఎన్నటికీ ఉండరు అని అన్నారు. ఇప్పుడు గెలిచినవారు చాలామంది మీతోనే ఉంటామని నా దగ్గరికి వచ్చి చెప్పారు. నాతో 25 ఏళ్ల పాటు పనిచేసిన చాలామంది ఇప్పుడు సర్పంచ్ గా గెలిచారు, రాజకీయాల కంటే రాజేందర్ అన్నతో ఉండే బంధమే ఎక్కువ అని వేరే పార్టీలో గెలిచినవారు కూడా నా దగ్గరికి వస్తున్నారన్నారు. సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు గెలిపించిన హుజురాబాద్ ప్రజలకు శిరస్సు వంచి నమస్కారం అని పేర్కొన్నారు. ఏ నమ్మకాన్ని మా మీద పెట్టారు ఆ విశ్వాసాన్ని తూచా తప్పకుండా నెరవేరుస్తారని మీకు హామీ ఇస్తున్నాను వారికి తోడుగా నేను కూడా ఉంటా అని ఆనాడు చెప్పాను మళ్లీ మాట ఇచ్చి వెళ్తున్న అని అన్నారు. గెలిచిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.
ఇంత కష్టపడి మీరు గెలిచారు నాకు తెలు సునని, ఎంపీగా ఎమ్మెల్యేలగా గెలవడం కంటే వార్డు మెంబర్లుగా గెలవడం కష్టం
ఉప్పల్ వార్డు మెంబర్గా పోటీ చేసిన రాణా ప్రతాప్ దగ్గర ఒక్క రూపాయి లేవు అతని మీద పోటీ చేసిన మాజీ ఎంపీటీసీ 3000 రూపాయల ఓటుకి ఇచ్చినా ఆయనకు వచ్చినవి 16 ఓట్లే.. రానాకి 270 ఓట్లు వచ్చాయి అంటే ప్రజలు ఎంత గొప్పవారు ఇది నిదర్శనం.హుజురాబాద్ నియోజకవర్గం లో పెద్ద గ్రామపంచాయతీ కమలాపురం 9800 ఓట్లు. గెలిచిన సతీష్ మెజారిటీ 2200 ఓట్లు. గూడూరు గుండేడు భారీ మెజారిటీతో గెలిచారు. డబ్బులు లేకపోయినా ప్రజలు గెలిపిస్తారు అనడానికి వీరే ప్రత్యక్ష ఉదాహరణ. ఒక్క ఓటుతో ఓడిపోయిన వారు కూడా ఉన్నారన్నారు. 25 ఏళ్లుగా నన్ను గెలిపించిన మా నాయకుల రుణం తీర్చుకోవడానికే గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారానికి వచ్చానన్నారు.రాజేందర్ ను గెలిపిస్తే పేదల గొంతుకై కొట్లాడుతాడు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారు అని 75 రోజుల్లోనే మల్కాజిగిరి ప్రజలు నన్ను 4 లక్షల మెజారిటీతో గెలిపించారు. వారికి సేవ చేసే ప్రయత్నం చేస్తున్నానన్నారు. ఈటల రాజేందర్ హుజురాబాద్ లో తట్టెడు మట్టి తీశారా అని ప్రశ్నించే వారిని ప్రజలు మెంటల్ గాళ్ల లెక్క చూస్తున్నారన్నారు. మొన్న పడ్డ కనీ వినీ ఎరగని వర్షాలలో ఏ ఒక్క గ్రామం కూడా మునగలేదు అప్పుడే 24 బ్రిడ్జిలు కట్టడం వల్ల ఏ గ్రామానికి రాకపోకలు ఆగిపోలేదన్నారు. ఉద్యమాలప్పుడు ఉద్యమం చేశాము.మంత్రులుగా ఉన్నప్పుడు అభివృద్ధి చేశామనీ ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రశ్నిస్తున్నామన్నారు.

## మహిళలకు అండగా తెలంగాణ మహిళా కమిషన్

● మహిళా బాధితుల నుండి దరఖాస్తుల స్వీకరణ
● మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మహిళా కమిషన్ ఎల్లప్పుడూ మహిళకు అండగా నిలుస్తుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద అన్నారు . మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో "నారీ న్యాయ్: హియర్ హర్ ఔట్" అనే బహిరంగ విచారణ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా నుంచి ఉద్యోగ, గృహ హింస వేధింపులు, వివక్ష, ఆర్థిక, సైబర్ క్రైమ్ తదితర సమస్యలకు సంబంధించిన మహిళా బాధిత ఫిర్యాదులను స్వీకరించారు. నిన్న మంగళవారం ఉదయం 10:00 గం.ల నుండి మధ్యాహ్నం 2:30 గం.ల వరకు కొనసాగిన ఈ విచారణలో దాదాపు
100 మంది పైగా మహిళలు సమర్పించిన ఫిర్యాదులను చైర్ పర్సన్ నేరెళ్ల శారద, అదనపు కలెక్టర్ కదిరవన్ పలని, ఉమెన్ సెఫ్టీ డి.సి.పి. లు డా. లావణ్య, టి. ఉషా రాణి, అలాగే జిల్లా రెవిన్యూ అధికారి ఈ. వెంకటాచారి బాధితుల సమస్యలు విని తగు పరిష్కారాలు సూచిస్తూ సంబంధిత శాఖల నుండి చర్యలు, పెండింగ్ ఫిర్యాదులపై నివేదికలు కోరారు. మహిళల ఆవేదనను విని వారికి న్యాయం చేకూరేలా, త్వరితగతిన అవసరమైన చర్యలు చేపట్టేలా చూడటానికే "నారీ న్యాయ్: హెయిర్ హర్ ఔట్" అనే బహిరంగ విచారణ ఏర్పాటు చేసి ఇందులో వివిధ విభాగాలను విచారణలో భాగస్వామ్యం చేయడం జరిగిందని ఆమె తెలిపారు. అధిక శాతం ఫిర్యాదులు గృహ హింస పై అందాయని ఎక్కువ ఫిర్యాదుల్లో నిందితులు ఎన్.ఆర్.ఐ లై ఉండటం వలన ఈ విషయాన్ని కేంద్ర హోం శాఖ దృష్టి కి తీసుకువెళ్ళి తగు పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అనేక సమస్యలతో బాధపడుతున్న మహిళలకు మహిళా కమిషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ కార్యదర్శి పద్మజా రమణ, సభ్యులు షాహిన్ అఫ్రోజ్, ఈశ్వరి బాయ్, శుద్ధం లక్ష్మి, గద్దల పద్మ, కొమ్ము ఉమాదేవి యాదవ్, ఏ రేవతి రావు, జిల్లా సంక్షేమ శాఖాధికారులు అక్కేశ్వర్ రావు, రాజేందర్, ప్రవీణ్ కుమార్, ఆర్. కోటాజీ, జి. ఆశన్న, ఇలియాజ్ అహ్మద్, వివిధ శాఖాధికారులు, వివిధ జోన్‌ల పోలీస్ అధికారులు, సఖి నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అందోల్ నియోజకవర్గంలో

# కేజీబీవీ స్కూల్స్‌కు మహర్దశ

● మంత్రి దామోదర్ రాజనర్సింహ కృషితో నాబార్డ్ నుండి రూ. 3 కోట్ల 58 లక్షల నిధులతో మౌలిక సదుపాయాలు ● కార్పొరేట్ స్కూల్స్ తరహాలో అందోల్ నియోజక వర్గంలోని 7 కేజీబీవీ స్కూల్స్ అభివృద్ధి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక కృషి తో సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజక వర్గం లోని 7 కేజీబీవీ స్కూల్స్ అభివృద్ధి కి మహర్దశ పట్టనుంది. రాష్ట్రం లో ఇప్పటికే అందోల్ నియోజకవర్గం ఎడ్యుకేషనల్ హబ్‌గా నిలిచి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తూ ఆదర్శం గా నిలిచి ఉత్తమ విద్యార్థులగా అందరి మన్ననలను పొందుతున్నారు. అందోల్ నియోజకవర్గం లో అల్లాదుర్గ్ కేజీబీవీ – 10 లక్షలు, రేగోడ్ కేజీబీవీ స్కూల్‌కు 33 లక్షలు, టేక్మాల్ కేజీబీవీ కోసం 42 లక్షలు, ఆందోళ్ కేజీబీవీ కోసం 110 లక్షలు, పుల్‌కల్ కేజీబీవీ కోసం 42 లక్షలు, రాయికోడ్ కేజీబీవీ కోసం 60 లక్షలు, తాటిపల్లి కేజీబీవీ కోసం 61 లక్షల ను కేజీబీవీ స్కూల్స్ లలో విద్యార్థుల సంఖ్యకు సరిపడే విధంగా అదనపు తరగతి గదులను నిర్మించడానికి , పాఠశాల లోని రిపేర్ల కోసం 3 కోట్ల 58 లక్షల రూపాయలతో నిర్మాణ పనులను చేపట్టడానికి ఈ నిధులను వినియోగించ నున్నారు.

## యూరియా యాప్

# 5 జిల్లాలలో ప్రయోగాత్మకంగా అమలు

● వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి ● యాప్ పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన రైతులు ● గత రెండు రోజుల్లో 60,510 బస్తాలు యాప్ ద్వారా కొనుగోలు చేసిన రైతులు ● త్వరలో అన్ని జిల్లాలలో అమలుకు సన్నాహాలు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వ్యవసాయశాఖ ద్వారా ప్రవేశపెట్టిన యూరియా యాప్ 5 జిల్లాలలో ప్రయోగాత్మకంగా గత మూడు రోజుల నుండి పరిశీలించడం జరిగిందని, 5 జిల్లాలలో దాదాపు లక్ష మందికి పైగా డౌన్ లోడ్ చేసుకోవడం జరిగిందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో 897, జనగామ జిల్లాలో 5150, మహబూబ్ నగర్ 3741, నల్లగొండ 3618 మరియు పెద్దపల్లి జిల్లాలోని 6289 మొత్తం 19695 మంది రైతులు ఈ యాప్ ద్వారా యూరియాను తమ సమీప డీలర్ దగ్గర 60,510 యూరియా బస్తాలు బుక్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా 217 మంది కౌలు రైతులు కూడా 678 యూరియా బస్తాలు ఈ యాప్ ద్వారా బుక్ చేసుకోవడం జరిగిందని, మొదటి రోజు అక్కడక్కడ తలెత్తిన సాంకేతిక సమస్యలను కూడా వెంటనే పరిష్కరించడం జరిగిందని పేర్కొన్నారు. రైతులు కూడా ఈ యాప్ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారని, వారికి వారి ఊరిలో ఏ డీలర్ దగ్గర ఎంత స్టాక్ ఉందో తెలుస్తుందని, తద్వారా వారు బుక్ చేసుకొని, వారికి నచ్చిన సమయంలో షాప్ వద్దకు వెళ్లి ఒటిపి చూపించి కొనుగోలు చేసారని తెలిపారు. ఈ రెండు రోజుల్లో యాప్ విజయవంతం కావడంతో, ఈ యాప్ ను మరికొన్ని రోజులు పరిశీలించి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడానికి సిద్ధం కావాల్సిందిగా అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు. మంగళవారం నాడు రైతునేస్తం కార్యక్రమంలో కూడా రైతులకు యాప్ పై గల సందేహాలను నివృత్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ రబీ సీజన్ కు గాను రాష్ట్రానికి ఇప్పటికే 5.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావడం జరిగిందని, యూరియా వినియోగం అధికంగా ఉండే జనవరి, ఫిబ్రవరి నెలలకు గాను సరిపడ యూరియాను ముందస్తుగానే తెప్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తుమ్మల వెల్లడించారు.




# ప్రతి 3 నెలలకోసారి కార్యదర్శుల పనితీరుపై నేనే సమీక్షిస్తా

- అధికారులకు స్పష్టం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి
- గతంలో ఎనర్జీ, ఎడ్యుకేషన్, ఇరిగేషన్, హెల్త్ పాలసీలు లేవు
- గొప్ప కార్యాచరణ అమలుకు అధికారుల సహకారం ఉండాలి
- సచివాలయంలో అన్ని విభాగాల కార్యదర్శుల భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ సచివాలయంలోని అధికారులు సమన్వయం చేసుకొని పనిచేయడం కీలకమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సచివాలయంలోని అన్ని విభాగాల కార్యదర్శులతో ఆయన సమావేశమయ్యారు. ప్రభుత్వ శాఖల మధ్య, అధికారుల మధ్య సమన్వయం లేకపోతే ఎలాంటి ఫలితాలు రావని సీఎం అధికారులకు సూచించారు. ప్రతి నెల కార్యదర్శుల పనితీరుపై సీఎస్(ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి) సమీక్షిస్తారని తెలిపారు. ప్రతి నెల కార్యదర్శులు సీఎస్‌కు రిపోర్టు సమర్పించాలని ఆదేశించారు. ప్రతి 3 నెలలకోసారి కార్యదర్శుల పనితీరుపై స్వయంగా తానే సమీక్షిస్తానని సీఎం చెప్పారు.సమన్వయం కోసం మెకానిజం ఉండాలి : అధికారులు సమన్వయం చేసుకొని పనిచేయడం కీలకమని, అభివృద్ధి విషయంలో సమన్వయం కోసం మెకానిజం ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో కొన్ని విజయాలు సాధించామన్నారు. కొన్ని ప్రణాళికలు సైతం రూపొందించుకున్నట్లు తెలిపారు. గతంలో ఎనర్జీ, ఎడ్యుకేషన్, ఇరిగేషన్, హెల్త్ పాలసీలు లేకపోవడంతో అనేక సమస్యలు ఏర్పడ్డాయన్నారు.

కార్యాచరణ అమలుకు మీ సహకారం ఉండాలి : ముఖ్యమైన విభాగాలకు పాలసీలు తీసుకొచ్చామని తెలిపారు. తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేసి రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. స్పష్టమైన విధానాలతో ముందుకెళ్తున్న సందర్భంలో గొప్ప కార్యాచరణ అమలుకు అధికారుల సహకారం ఉండాలని సీఎం అన్నారు. అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, వివిధ శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.రెగ్యులర్, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల వివరాలు ఇవ్వండి : జనవరి 26లోగా రెగ్యులర్, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల వివరాలను సీఎస్కు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఔట్ సోర్సింగ్ సిబ్బందికి జీతాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యంపై ఆరా తీశారు. జీతాలు, ఈపీఎఫ్ అందుతున్నాయో లేదో విభాగాధిపతులు పరిశీలించాలని సూచించారు. ఇక నుంచి ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండకూడదని స్పష్టం చేశారు. జనవరి 26లోగా అద్దె భవనాల్లోని కార్యాలయాలను ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని ఆదేశించారు.

## సింగరేణి బలం కార్మికులే కార్మికుల భద్రత, సంక్షేమం,

# నైపుణ్యాభివృద్ధే ప్రాధాన్య అంశాలు

- మార్పులను అందిపుచ్చుకొని ముందుకుసాగితే సింగరేణికి సుస్థిర భవిష్యత్
- సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఇన్చార్జి సీఎండీ డి.కృష్ణ భాస్కర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సింగరేణి సంస్థ బలం కేవలం ఉత్పత్తిలో కాదని.. తరతరాల శ్రమ, క్రమశిక్షణ, పరస్పర నమ్మకంతో పనిచేస్తున్న కార్మికులేనని ఇన్చార్జి సీఎండీ శ్రీ డి.కృష్ణ భాస్కర్ అన్నారు. 137 సంవత్సరాలుగా ఈ సంస్థ దృఢంగా నిలబడటం వెనక వీరి కృషి ఉందని పేర్కొన్నారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మికుల భద్రత, సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి ప్రధాన ప్రాధాన్యాలని స్పష్టం చేశారు. ఇప్పటికే అమలులో ఉన్న పథకాలను మరింత మెరుగుపరచడం, పని పరిస్థితులను మరింత సురక్షితంగా చేయడమే లక్ష్యమన్నారు. ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరం కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ ఏడాది ఎన్నో వాతావరణ ప్రతికూలతలు, సాంకేతిక సవాళ్లు, మార్కెట్ మార్పులు ఉన్నప్పటికీ భద్రత ప్రమాణాలను పాటిస్తూ వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ముందుకు సాగినట్లు గుర్తుచేశారు. ఈ ప్రయత్నంలో ప్రతీ గని కార్మికుడు, సూపర్ వైజర్, అధికారి చూపిన బాధ్యతలను ఆయన ప్రశంసించారు. రానున్న సింగరేణి భవిష్యత్తై అందరం ప్రశ్నించుకోవాలని, వాటికి సమాధానాలు వెతుక్కోవాల్సిన బాధ్యత మనదే అన్నారు. ఈ దిశలోనే ఉత్పత్తి సామర్థ్యం, సంస్థ స్థిరత్వం, భవిష్యత్తు అవకాశాల కోసం మన అనుభవం, సామర్థ్యంతో రాణించే ఇతర రంగాలపైనా దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో, కీలక ఖనిజాలు, అనుబంధ రంగాల్లో అవకాశాలు ఉన్నాయా అనే అంశాన్ని మనం పరిశీలించడం ప్రారంభించామన్నారు. ఇవి ఇంకా ఆలోచన దశలోనే ఉన్నప్పటికీ, భవిష్యత్తును నిర్లక్ష్యం చేయకుండా ముందే సిద్ధమవ్వాలన్న భావనతోనే ప్రయత్నాలు సాగిస్తున్నామని వివరించారు. అలాగే ఇంధన రంగంలో జరుగుతున్న మార్పులను గమనిస్తూ, పునరుత్పాదక శక్తి వంటి రంగాల్లో సింగరేణి ఏ పాత్ర పోషించగలదో అన్న దానిపై కూడా ఆలోచన చేస్తున్నట్లు వెల్లడించారు. సామాజిక బాధ్యతలో భాగంగా, పరిసర ప్రాంతాల అభివృద్ధి, విద్య, ఉపాధి అవకాశాల విషయంలో సింగరేణి తన వంతు పాత్రను కొనసాగిస్తోందని వివరించారు. సింగరేణి లో మహిళా శక్తి పెరుగుతున్న తీరు, గనుల్లో, ఆపరేషన్లలో, రక్షణ బృందాల్లో మహిళల భాగస్వామ్యం సింగరేణి పరిణతికి గొప్ప సూచికగా అభివర్ణించారు. రెస్క్యూ జట్లు, గనుల నిర్వహణకు జాతీయ స్థాయిలో వచ్చిన గుర్తింపులతో స్ఫూర్తి పొందుతూ మన పనితీరును మరింతగా మెరుగు పరచుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. సరైన వేగంతో, సరైన దిశలో, పరస్పర విశ్వాసంతో ముందుకు సాగితే సింగరేణి తన సుస్థిరతను కాపాడుకుంటూ మారు తున్న కాలానికి తగినట్టుగా మారగలదన్న నమ్మకం ఉందని భరోసా ఇచ్చారు.

# కూరగాయలు, పాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలి

- పండ్లు, కూరగాయల సాగు విస్తీర్ణం పెంచేందుకు తగిన సబ్సిడీలు అందించాలి
- కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి విజ్ఞప్తి
- ములుగులో 11వ ఫౌండేషన్ డే, జాతీయ రైతు దినోత్సవం సదస్సు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రైతాంగం కూరగాయలు, పాలు ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించాలని, తద్వారా రాష్ట్ర అవసరాలు తీరుస్తూనే, ఎగుమతి అవకాశాలు పెంచుకునే అవకాశాలు ఉన్నాయని తెలంగాణ ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి అన్నారు. ములుగు లోని తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన 11వ ఫౌండేషన్ డే, జాతీయ రైతు దినోత్సవం సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో పండ్లు, కూరగాయల సాగు విస్తీర్ణం పెంచేందుకు ప్రభుత్వం తగిన సబ్సిడీలు అందించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. విశ్వవిద్యాలయంలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసి, యువతను ఉద్యాన పంటల సాగు వైపు ఆకర్షించాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ రైతుల ప్రయోజనాల కోసం కొత్త విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో ద్రాక్ష సాగుకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొల్లాపూర్ మామిడి, బాలానగర్ సీతాఫలం పంటలకు విశిష్టతల దృష్ట్యా వీటిపై పరిశోధన ముమ్మరం చేసి ఎగుమతుల ద్వారా రైతులకు ఆదాయం పెంచాలని సూచించారు. మహారాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉద్యాన ప్రాముఖ్య పాలసీలను అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. పంట సాగులో కీలకమైన విత్తనాలు డ్రిప్పు స్ప్రింక్లర్లు ఇతర వ్యవసాయ పరికరాలు సబ్సిడీపై అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని డాక్టర్ చిన్నారెడ్డి అన్నారు.

ఈ సందర్భంగా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉద్యాన వర్సిటీ ఉపకులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూరగాయల సాగు 12 లక్షలకు పైగా పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. వర్సిటీ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఆధునిక కట్టింగ్ ఎడ్జ్ టెక్నాలజీలు, పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ, ట ఏఐ-ఎంఎల్, రిమోట్ సెన్సింగ్ లపై త్వరలోనే నూతన పరిశోధనలను ప్రారంభిస్తామని ఈ సందర్భంగా డాక్టర్ రాజిరెడ్డి అన్నారు.

ఈ సందర్భంగా వర్సిటీలో విశేష సేవలందించిన బోధన, బోధనేతర సిబ్బందిని అవార్డులతో సత్కరించారు.

వ్యవస్థాపక దినోత్సవం ప్రత్యేక ఉపన్యాసాన్ని డా. ఎస్.డి. శికమణి, మాజీ ఉపకులపతి, డా. వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం అందించారు. “ఉద్యానంలో కృత్రిమ మేధస్సు () వినియోగం” అనే అంశంపై ఆయన ప్రసంగిస్తూ, ఆధునిక సాంకేతికతలు ఉద్యాన రంగ ఉత్పాదకతను పెంచడంలో కీలకంగా మారుతున్నాయని తెలిపారు.

రైతులతో నిర్వహించిన పరస్పర చర్చలో కూరగాయలు, పండ్ల సాగు విస్తీర్ణం పెంపు, మార్కెట్ ధరలు, మధ్యవర్తుల కమిషన్లు వంటి అంశాలపై రైతులు తమ సమస్యలను వివరించారు. సాగుకు తగిన మద్దతు ధరలు కల్పించాల్సిన అవసరాన్ని రైతులు ఈ సందర్భంగా ప్రస్తావించారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. భగవాన్, పివి నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎం. జ్ఞాన ప్రకాష్, కొండ లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి డాక్టర్ బి. నీరజ ప్రభాకర్, డీన్ ఆఫ్ హార్టికల్చర డాక్టర్. జె. చీనా, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్. డి. లక్ష్మీనారాయణ, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డాక్టర్ సురేష్ కుమార్, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రియల్ అండ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ డాక్టర్ ఎన్ శ్రీనివాసన్, యూనివర్సిటీ లైబ్రేరియన్ డాక్టర్ ఎం రాజ శేఖర్, డాక్టర్ వీరాంజనేయులు, బోర్డు మెంబర్లు డాక్టర్ పి. ప్రశాంత్, డాక్టర్ బి.అనిత కుమార్, బోధన, బోధన సిబ్బంది, విద్యార్థులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# సోలార్ వ్యవస్థ అభివృద్ధికి శ్రీకారం

- క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ భాగస్వామ్యం
- భారత్ క్లీన్ ఎనర్జీ మార్పును వేగవంతం చేసే వ్యూహాత్మక నిర్ణయం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ట్రూజన్ సోలార్ అనే బ్రాండ్ పేరుతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న సన్‌టెక్ ఎనర్జీ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రముఖ క్రికెటర్, ప్రపంచ క్రీడా దిగ్గజం దాత సచిన్ టెండూల్కర్ తో వ్యూహాత్మక పెట్టుబడి దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని ఇవాళ ప్రకటించిందన్నారు. ఈ కీలక భాగస్వామ్యం, ట్రూజన్ సోలార్ అభివృద్ధి ప్రయాణంలో ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తూ, 2030 నాటికి భారతదేశంలోని అగ్ర మూడు సౌర విద్యుత్ నిర్మాణ సంస్థలలో ఒకటిగా అవతరించాలనే సంస్థ లక్ష్యాన్ని మరింత బలపరుస్తోంది. విశ్వాసం, నాణ్యత, జాతీయ గర్వానికి ప్రతీకగా నిలిచిన సచిన్ టెండూల్కర్ తో అనుబంధం, ట్రూజన్ సోలార్ బ్రాండ్ విశ్వసనీయతను గణనీయంగా పెంచి, దేశవ్యాప్తంగా నిజమైన క్లీన్ ఎనర్జీ సంస్థగా మారే దిశగా దాని ప్రయాణాన్ని వేగవంతం చేస్తోంది.

ఈ వ్యూహాత్మక పెట్టుబడి ద్వారా, ట్రూజన్ సోలార్ తన తదుపరి విస్తరణ దశకు మద్దతు లభించనుంది. అమలు సామర్థ్యాల విస్తరణ, ఆపరేషనల్ మౌలిక వసతులను లోతుగా అభివృద్ధి చేయడం, అలాగే సోలార్ విలువ శ్రేణి అంతటా డెలివరీ సామర్థ్యాన్ని మరింత పటిష్టం చేయడంలో ఈ భాగస్వామ్యం కీలకంగా నిలవనుంది. ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ మరియు కర్ణాటక రాష్ట్రాల్లో బలమైన ఉనికిని కలిగిన సంస్థ, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, ఒడిశా మరియు కేరళ వంటి అధిక అవకాశాలున్న మార్కెట్లలో దూకుడుగా విస్తరించనుంది.

ఈ భాగస్వామ్యంపై స్పందిస్తూ, ట్రూజన్ సోలార్ వ్యవస్థాపకులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ చరుగుండ్ల భవాని సురేష్ మాట్లాడుతూ సచిన్ టెండూల్కర్ తో మా అనుబంధం ఒక సాధారణ పెట్టుబడికి మించినది. ఇది మా విలువలు, గవర్నెన్స్ ప్రమాణాలు మరియు దీర్ఘకాలిక దృష్టిపై లభించిన విశ్వసనీయమైన ముద్ర. ట్రూజన్ సోలార్‌పై ఆయన చూపిన నమ్మకం, విశ్వసనీయమైన, విస్తరించగలిగే మరియు భవిష్యత్‌కు సిద్ధమైన సోలార్ సంస్థను నిర్మించాలన్న మా కట్టుబాటును మరింత బలపరుస్తోంది. కలిసి, భారత్ అంతటా గృహాలు, వ్యాపార సంస్థలు మరియు పరిశ్రమల కోసం క్లీన్ ఎనర్జీని ప్రధాన, బాధ్యతాయుతమైన ఎంపికగా మార్చడమే మా లక్ష్యం” అని తెలిపారు.

ట్రూజన్ సోలార్, రెసిడెన్షియల్, కమర్షియల్, ఇండస్ట్రియల్ అలాగే భారీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విభాగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తూ, అభివృద్ధి జీవనచక్రం మొత్తం మీద పూర్తి యాజమాన్యంతో ఎండ్-టు-ఎండ్ సోలార్ పరిష్కారాలను అందిస్తోంది. యుటిలిటీ-స్కేల్ ఈపీసీ ప్రాజెక్టులు, రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్స్, పీఎం కుసుమ వ్యవసాయ సోలార్ కార్యక్రమాలు, ఇండస్ట్రియల్ సి ఎస్ జి ప్రాజెక్టులు, అలాగే సమగ్ర ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ సేవలు సంస్థ సమగ్ర సామర్థ్యాలలో భాగంగా ఉన్నాయి. బలమైన పనుల అమలు అనుభవం, వినియోగదారుడే కేంద్రంగా ఉన్న దృక్పథం, అలాగే దేశవ్యాప్తంగా పెరుగుతున్న ఉనికితో, ట్రూజన్ సోలార్ నాణ్యత, విశ్వసనీయ దీర్ఘకాలిక ప్రయోజనాలను కేంద్రంగా చేసుకున్న ప్రత్యేకమైన సౌర శక్తి వేదికను నిర్మిస్తోంది. సచిన్ టెండూల్కర్ తో భాగస్వామ్యం, భాగస్వామ్య వర్గాల్లో నమ్మకాన్ని మరింత బలపరచి, వ్యూహాత్మక సహకారాలకు మార్గం సుగమం చేస్తూ, వేగంగా మారుతున్న భారత పునరుత్పాదక శక్తి రంగంలో సంస్థ నాయకత్వ స్థానాన్ని మరింత దృఢం చేస్తుందని అంచనా వేయబడుతోందన్నారు. ఈ భాగస్వామ్యానికి సంబంధించిన దీర్ఘకాలిక దృష్టి, భారత్ పునరుత్పాదక శక్తి లక్ష్యాలకు అర్థవంతమైన సహకారం అందించడం. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని లక్షలాది వినియోగదారులు సోలార్ ఎనర్జీ వైపు మారేందుకు శక్తినిచ్చి, భవిష్యత్ తరాలకు శుభ్రమైన, ప్రకాశవంతమైన మరియు స్వయం సమృద్ధి చెందిన భవిష్యత్తును నిర్మించడమే ఈ భాగస్వామ్యం యొక్క ప్రధాన లక్ష్యం అన్నారు.

## 29 నుంచి తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు

హైదరాబాద్ ః 29వ తేదీ నుంచే తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు జరగనున్నాయి. డిసెంబర్ 30, 31, జనవరి ఒకటో తేదీల్లో సమావేశాలు జరగవు. మళ్లీ జనవరి 2వ తేదీ నుంచి కొనసాగనున్న శాసనసభ సమావేశాలతో రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక చర్చలు ఈ సమావేశాల్లో ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల రిజర్వేషన్లు, ఎన్నికలు, అలాగే 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

సమావేశాల అజెండా పరిశీలిస్తే... ఎంపిటిసి, జెడ్పిటిఔఈ ఎన్నికల రిజర్వేషన్లపై చర్చ ః స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్ విధానంపై స్పష్టత తీసుకురావడమే లక్ష్యంగా చర్చలు జరగనున్నాయి.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఎన్నికలపై నిర్ణయంః ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ( ఎన్నికల నిర్వహణపై విధానపరమైన నిర్ణయం తీసుకునే సూచనలు.

42% బీసీ రిజర్వేషన్లుః బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంపై అసెంబ్లీలో విస్తృత చర్చ జరగనుంది.కేంద్రంపై ఒత్తిడి ప్రణాళిక - 42% బీసీ రిజర్వేషన్లకు కేంద్ర ప్రభుత్వ అనుమతి/మద్దతు సాధించేందుకు రాజకీయ, పరిపాలనా స్థాయిలో ఒత్తిడి పెంచే వ్యూహాలపై ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం.అవసరమైతే అసెంబ్లీ తీర్మానాలు, ఎంపీలతో సమన్వయం వంటి చర్యలు తీసుకునే అవకాశం.ఈ సమావేశాలు తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపుగా మారే అవకాశముండటంతో, ప్రభుత్వ నిర్ణయాలపై అన్ని వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# పీవీ నిజమైన జాతీయవాది

## సీనియర్ జర్నలిస్ట్ ఎ.కృష్ణారావు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: విద్యార్థిగా ఉండగానే నిజాం ప్రభుత్వ నిషేదాజ్ఞలను ధిక్కరించి వందేమాతర గీతాలాపన చేసిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు నిజమైన జాతీయవాది అని సీనియర్ జర్నలిస్ట్ ఎ.కృష్ణారావు అన్నారు. పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా శ్యామాప్రసాద్ ముఖర్జీ రీసెర్చ్ ఫౌండేషన మంగళవారం క్యానిస్టిట్యూషన క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన కీలక ప్రసంగం చేస్తూ.. ఆర్యసమాజ్, వందేమాతరం ఉద్యమాలు స్వాతంత్ర్య ఉద్యమం, నిజాం వ్యతిరేక పోరాటం పీవీపై ప్రగాఢ ప్రభావాన్ని చూపాయని ఆయన అన్నారు. నెహ్రూ నుంచి రాజీవ్‌గాంధీ వరకు స్వాతంత్ర్యఅనంతర సామాజిక, ఆర్థిక చరిత్ర ఒక ఘట్టమైతే ఆధునిక భారత దేశ చరిత్ర పీవీతోనే ప్రారంభమైందని ఆయన అన్నారు. భారతను తీవ్ర ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించిన పీవీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో దేశం ఒంటరిగా మిగిలిపోకుండా ఒక అభివృద్ధి చెందిన దేశంగా మారేందుకు బాటలు వేశారని అన్నారు. టెలికమ్యూనికేషన విప్లవం, మౌలిక సదుపాయాల రంగాల్లో భారీ పెట్టుబడులు, ఐటీ విప్లవం, ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం వంటి అనేక పరిణామాలు పీవీ హాయాంలోనే మొదలయ్యాయని చెప్పారు. నరేగాకు ముందే 1991లోనే జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ప్రవేశపెట్టడం , పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టం చేయడం, మహిళలకు స్థానిక సంస్థలలో 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం ఇవన్నీ పీవీ హయాంలోనే జరిగాయని అన్నారు. బాబ్రీ మసీదు కూల్చివేత తర్వాత ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోకపోతే రామమందిర నిర్మాణం సాధ్యమయ్యేదీ కాదని ఆయన చెప్పారు. కాశ్మీర్, పంజాబ్ సమస్యలను పరిష్కరించడం, మైనారటీ ప్రభుత్వంలో ఉన్న ఏకాభిప్రాయంతో నిర్ణయాలు తీసుకోవడం పీవీకే చెల్లిందని చెప్పారు. కాగా, ఈ సమావేశంలో మాట్లాడిన రాజ్యసభ బీజేపీ ఎంపీ సుధాంశు త్రివేది, ఆల్ ఇండియా యాంటీ టెర్రరిస్ట్ ఫ్రంట్ చైర్మన మణీందర్‌జీత సింగ్ బిట్టా.. పీవీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. వాజ్‌పేయితో పీవీకి సత్సంబంధాలు ఉండేవని , వాజ్‌పేయిని జెనీవాకు పంపి కాశ్మీర్‌పై పాక్‌ను ఎండగట్టే బాధ్యతను అప్పజెప్పారని సుందాశు త్రివేది అన్నారు.

## సోమశిల బ్యాక్ వాటర్‌లో మంత్రి జూపల్లి విహారం!..

# కుటుంబంతో కలిసి ఆహ్లాదం!

**కుటుంబ సమేతంగా సోమశిల కృష్ణా నది తీరంలో సందడి చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కొల్లాపూర్, డిసెంబర్ 23: నిత్యం అధికారిక పర్యటనలు, అభివృద్ధి సమీక్షలు, రాజకీయ కార్యకలాపాలతో తీరిక లేకుండా గడిపే పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం స్వల్ప విరామం తీసుకున్నారు. పదవీ బాధ్యతల ఒత్తిడిని పక్కన పెట్టి, కుటుంబ సభ్యులతో కలిసి సోమశిల కృష్ణమ్మ ఒడిలో ఆహ్లాదంగా గడిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన సోమశిల వద్ద కృష్ణా నది బ్యాక్ వాటర్స్‌లో ఆయన జల విహారం చేశారు. ఉదయం కుటుంబ సమేతంగా సోమశిలకు చేరుకున్న మంత్రి, కృష్ణా నది బ్యాక్ వాటర్ లో బోటు షికారు చేశారు. బ్యాక్ వాటర్ లో బోటుపై ప్రయాణిస్తూ ప్రకృతి సౌందర్యాన్ని తిలకించి ముగ్ధులయ్యారు.నిత్యం ప్రోటోకాల్స్ మధ్య ఉండే ఆయన, తన తోబుట్టువులు మనవలు, మనవరాళ్లు ఇతర కుటుంబ సభ్యులతో ముచ్చటిస్తూ, సెల్ఫీలు దిగుతూ సేదతీరారు.

సోమశిల బ్యాక్ వాటర్ లో పర్యటించిన మంత్రి, ఈసారి కేవలం ప్రయాణికుడిగానే పరిమితం కాలేదు. పర్యాటక శాఖ మంత్రి హోదాలో కాకుండా ఒక సాహస యాత్రికుడిలా మారి, స్వయంగా బోటు స్టీరింగ్ పట్టి కృష్ణ జలాలపై విహరించారు. అలలను చీల్చుకుంటూ ఆయన బోటు నడుపుతుంటే కుటుంబ సభ్యులు ఉత్సాహంగా కేరింతలు కొట్టారు.

జల విహారంలో భాగంగా మంత్రి జూపల్లి కాసేపు గాలం పట్టి చేపలు పట్టారు. ఎంతో ఓపికగా వేచి చూసి, గాలానికి చేప చిక్కినప్పుడు ఆయన ముఖంలో కనిపించిన చిరునవ్వు, ఒక సామాన్య పర్యాటకుడి సంతోషాన్ని తలపించింది.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సోమశిల అద్భుతమైన పర్యాటక క్షేత్రం. ఇక్కడి ప్రశాంతత మనసులోని అలసటను దూరం చేస్తుంది. ప్రతి ఒక్కరూ తమ బిజీ జీవితం నుంచి కొద్దిగా సమయం కేటాయించి కుటుంబంతో ఇలాంటి ప్రకృతి సిద్ధమైన ప్రదేశాలను సందర్శించాలి అని పేర్కొన్నారు. మంత్రి రాకతో సోమశిల తీరంలో సందడి నెలకొంది. తమ మధ్యలో మంత్రిని చూసిన స్థానిక పర్యాటకులు ఆయనతో ఫోటోలు దిగేందుకు ఆసక్తి చూపారు.

# కాంగ్రెస్‌లో కోవర్టులు ఎవరు..?

- మెదక్‌లో పార్టీ పుంజుకునేది ఎన్నటికి
- కోవర్టులకు చెక్ పెట్టాలని మైనపల్లి సంచలన వ్యాఖ్యలు
- చర్యలు లేకుంటే పాతాళానికి పోతుందని హెచ్చరికలు



మెదక్ : మెదక్ కాంగ్రెస్ పార్టీ లో కోవర్ట్ లు ఉన్నారన్న ప్రచారం కలకలం రేపుతోంది. ఆ కోవర్టులను ఏరి పారేస్తే కాని పార్టీకి పునర్వైభం కాదుకదా..కనీసం పుంజుకునే పరిస్థితి లేదని పార్టీ శ్రేణులు వాపోతున్నాయి. ఇప్పటికైనా కోవర్టులకు చెక్ పెట్టకపోతే కాంగ్రెస్ పార్టీకి పాతాళానికి పోతుందని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి.హనుమంత్రావు చేసి వ్యాఖ్యలు కాంగ్రెస్ పెద్ద కుదుపునకు కారణమవుతున్నాయి. అసలు ఉమ్మడి.మెదక్ జిల్లా కాంగ్రెస్‌లో కొనసాగుతున్న కోవర్ట్ పాలిటిక్స్ ఏంటి?

మెదక్ రాంగ్రెస్‌ను నిండా ముంచుతున్న కోవర్డులు మెదక్ జిల్లాలో అధికార కాంగ్రెస్ పార్టీలో కోవర్ట్ రాజకీయాలు అధికార కాంగ్రెస్ పార్టీని నిండా ముంచుతున్నాయా.అంటే.. ఔను అంటున్నారు ఆ పార్టీ నేతలు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు చేసిన ఈ కోవర్ట్ వ్యాఖ్యలు మరోసారి తెలంగాణ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయట. ఇటీవల మెదక్ లో మీడియాతో మాట్లాడుతూ మైనంపల్లి ఓపెన్ గానే తమ పార్టీలో కోవర్టులు ఉన్నారని అందువల్లే అధికారంలో ఉన్నప్పటికీ జిల్లాలో కాంగ్రెస్ ఎదగడం లేదన్నట్టుగా మాట్లాడారు. కాంగ్రెస్‌లో ఉంటూ ఇతర పార్టీల కోసం పనిచేస్తున్న కార్యకర్తలను, నేతలను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారట. జిల్లాలో చాలా మంది కాంగ్రెస్ నాయకులు ఇప్పటికీ బీఆర్‌ఎస్ కు బీ టీమ్ గా పని చేస్తున్నారన్న పద్ధతిలో తీవ్ర ఆరోపణలు చేశారటా. అలాంటి వారినందరినీ గాలం వేసి పట్టుకుని మరీ బయటకు పంపేస్తానని కాస్త ఘాటుగానే హెచ్చరించారు.

మైనంపల్లి వ్యాఖ్యలతో రాష్ట్ర వ్యప్తంగా సంచలనం

రెండేళ్ల కిత్రం కూడా మైనంపల్లి ఇలాంటే వ్యాఖ్యలు చేశారన్నది జిల్లాలో టాక్. పార్టీకి వ్యతిరేకంగా పని చేసేవారెవరైనా, ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని అప్పట్లోనే వార్నింగ్ ఇచ్చారు . సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలలో కొందరు పార్టీ కోసం నిజాయితీగా పని చేస్తూ పార్టీ సిద్ధాంతాలను తు.చా. తప్పకుండా అనుసరించేవారూ ఉన్నారు. అలాగే పార్టీ, ప్రజలను పట్టించుకోకుండా ఇతర పార్టీలతో లోపాయికారీ ఒప్పందాలతో అంట కాగేవారు, పార్టీకి నష్టం కలిగించేవారు మరి కొందరు ఉన్నారనేది టాక్.

వాళ్లవల్లే పార్టీకి తీరని నష్టం

కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యానికి కొదవ లేదు. ఈ స్వేచ్ఛ ముసుగులో ఇప్పుడు కోవర్ట్ పాలిటిక్స్ నడుస్తున్నాయని ప్రకటించి కలకలం రేపారు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు. అలాంటి వాళ్ళవల్ల పార్టీకి తీరని నష్టం జరిగిపోతోందని ఆరోపించారు. ఈ కోవర్ట్ సిస్టం పోతే తాము వంద శాతం గెలుస్తామన్నది మాజీ ఎమ్మెల్యే మాట. మెదక్ నియోజకవర్గంలో 75 శాతం మేర పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులు గెలిచారనికోవర్ట్ రాజకీయాలు లేకుంటే ఇంకా మెరుగైన ఫలితాలు సాధించే వాళ్లమంటున్నరు మైనంపల్లి వర్గీయులు

బీఆర్ఎస్ ఓడినా సిద్దిపేటలో హరీష్ రావు కమాండ్ కొనసాగుతోందా?

జిల్లాలో అధికారులు కూడా కాంగ్రెస్ నేతల మాట వినడం లేదంట.. అధికారం మారినా జిల్లాలో ఇప్పటికీ మాజీ మంత్రి హరీష్ రావు, కేసీఆర్ చెప్పిందే నడుస్తుందనే మాట కాంగ్రెస్ నేతల నోట నుండి వస్తుందట. బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయినా మాజీ మంత్రి హరీశ్ రావుకు ఇప్పటికీ పోలీసులు, అధికారులపై పూర్తిస్థాయి కమాండ్ ఉందని చెప్పి ఇంకో సంచలనానికి తెర తీశారు మైనంపల్లి. కొన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ప్రత్యర్థులకు సమాచారం అందిస్తున్నారని.. వాళ్ళ వల్ల కాంగ్రెస్‌కు తీవ్ర నష్టం జరుగుతోందంటున్నారు మైనంపల్లి. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ది పేట వేదికగా హరీష్ రావు.. ఇక నీ రాజకీయం క్లోజ్ అని చెప్పినా, స్థానిక ఎన్నికల్లో సిద్దిపేట నియోజకవర్గంలో 78 సర్పంచ్ స్థానాలు కైవసం చేసుకోవడం కాంగ్రెస్ పెద్దలు జీర్ణించుకోలేక పోతున్నారట. ఉమ్మడి మెదక్ జిల్లాలో బీఆర్ఎస్ రాజకీయాన్ని క్లోజ్ చేద్దామని అనుకున్నా.. అది ఇక్కడి మంత్రులు, కాంగ్రెస్ నేతలకు సాధ్యం కావడం లేదనే చర్చ నడుస్తుందట. సిద్దిపేట జిల్లాలో ఒకరకంగా అధికారంలో ఉన్నప్పటికీ, తమ పరిస్తితి ప్రతిపక్షం కంటే హీనంగా మారిందన్న ఆవేదన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల్లో వ్యక్తం అవుతుతోందంట.

కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ కోవర్టులు

మెదక్, సిద్దిపేట జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ కోవర్టులు ఉన్నారని, వారివల్లే పంచాయితీ ఎన్నికల్లో కొన్ని సీట్లు కోల్పోవాల్సి వచ్చిందని అనడంలో ఆంతర్యం ఏంటని నాయకులు చర్చించుకుంటున్నారు. మైనంపల్లి వ్యాఖ్యల్లో నిజం ఉందా లేదా ఒకవేళ లేకుంటే గనక ఆయన టార్గెట్ ఎవరన్న చర్చలు సైతం నడుస్తున్నాయట. మెదక్, సిద్దిపేట జిల్లాల్లో చాలా గ్రామపంచాయతీల్లో కాంగ్రెస్ రెబల్స్ ఎక్కువగా పోటీ చేసి గెలిచారు. వాళ్ళకు బీఆర్ఎస్ ఆర్థిక సహాయం చేసి గెలిపించిందని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. అసలు ఈ పరిస్థితి ఎందుకొచ్చిందనే చర్చ నడుస్తుందట. ఏళ్ళ తరబడి పార్టీని నమ్ముకుని పని చేస్తే చివరికి పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం రాకపోవడంతోనే రెబల్స్‌గా పోటీ చేశారన్నది మరో వాదన నడుస్తుందట. రెబల్స్‌ను బుజ్జగించి దారిలోకి తీసుకురావడంలో నాయకత్వం విఫలమైందనే వాదనలు కూడా వినిపిస్తున్నాయట. ఆ క్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి తీరుపై కూడా కొందరు నాయకులు పెదవి విరుస్తున్నారట

కోవర్టులకు పదవులు ఇస్తే ప్రమాదమే

కోవర్టుల ప్రమాదాన్ని, వారి వల్ల జరుగుతున్న నష్టాన్ని గుర్తించిన కొందరు కట్టర్ కాంగ్రెస్ వాదులు ముందునుంచి హెచ్చరిస్తూనే ఉన్నారట. కోవర్టులకు పదవులు వస్తె ప్రమాదమని, పార్టీలో అనేక తప్పిదాలు జరిగాయని, జరుగుతున్నాయనిపద్ధతి మారకుంటే పార్టీకి ఇబ్బందులు తప్పవని కాంగ్రెస్ నే నమ్ముకున్న క్యాడర్ హెచ్చరిస్తున్నాయట. ఇప్పటికైనా పార్టీలో తప్పిదాలను, దొంగలను గుర్తించి, ప్రక్షాళన చేయాలని, అసలు సిసలైన కాంగ్రెస్ నాయకులను గుర్తించాలని హైకమాండ్ కు సూచిస్తున్నాదట. వారి పై నిజంగానే చర్యలు ఉంటాయా అనేదివేచి చూడాలి.

## జాగృతి కార్యాలయంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ జాగృతి కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. జాగృతి క్రిస్టియన్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు డేవిడ్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్ తో పాటు పలువురు జాగృతి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్ మాట్లాడుతూ క్రిస్టియన్ మైనార్టీ ల హక్కుల కోసం కవితమ్మ పోరాటం చేస్తున్నారని చెప్పారు. ఆమెకు జీసస్ ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయన్నారు. క్రిస్టియన్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు డేవిడ్ మాట్లాడుతూ అన్ని మతాలు బాగుండాలని కవితమ్మ ఎప్పుడు కోరుకుంటారని చెప్పారు.


**తెలంగాణ ప్రభుత్వం**
**సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్, ఆపరేషన్,రాజేంద్రనగర్ సర్కిల్**
**టెండర్ నోటిఫికేషన్ నెం. 10/25-26**
Lr.No.SE/Op/RJNR/Tech/F.No.D.No.1822/25-26 Dt: 23/12/2025
అర్హత గల బిడ్డర్ల నుండి ఓపెన్ టెండర్ల ద్వారా క్రింది పనుల కోసం బిడ్లు ఆహ్వానించబడ్డాయి: 1) 3 ఇంటర్‌లింకింగ్ పనులు, 2) 11 డిటిఆర్ఎస్ ఏర్పాటు పనులు, 3) రాజేంద్రనగర్ డివిజన్‌లో 1 ఇంటర్‌లింకింగ్ పని. 01 మరియు 02 అంశాల కోసం - (టెండర్ పత్రాల అమ్మకం 27.12.2025 నుండి 05.01.2026 వరకు మరియు సమర్పించడానికి చివరి తేదీ 06.01.2026 మధ్యాహ్నం 3:00 గంటల వరకు, టెండర్లు తెరిచే తేదీ 06.01.2026 సాయంత్రం 4:00 గంటలకు డివిజనల్ ఇంజనీర్, ఆపరేషన్, రాజేంద్రనగర్ కార్యాలయంలో). ఐటెం నెం. 03 పనిని సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్, రాజేంద్రనగర్ కార్యాలయంలో ప్రాసెస్ చేయబడుతుంది. మరిన్ని వివరాల కోసం దయచేసి www.tcisoutherpower.com మరియు www.eprocurement.gov.in వెబ్‌సైట్‌లను సందర్శించండి.
ఫోన్ నెం. 040-23431232. సెల్ నెం.8712470038
సం/- SE/OP/RJNR రెతిబౌలి, నానల్ నగర్ క్రాస్‌రోడ్, హైదరాబాద్-28
DIPR.RO.No.12505-PP/CL/Advt/1/2025-26 , Dt: 23-12-2025



**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC
**ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-30, బేగంపేట్, సికింద్రాబాద్ జోన్**
**'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన**
**నిట్ నెం.43/EE-30/SDZ/GHMC/2025-26,** **తేదీ: 23-12-2025**
**పని పేరు:** 1 అంతర్జాతీయ గాలిపటాల పండుగ మరియు గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయడం - 2 పనులు, 2. లిఫ్ట్ (లిఫ్ట్) వ్యవస్థ సరఫరా, డెలివరీ మరియు సంస్థాపన -1 పని. **అంచనా వ్యయం రూ. లక్షలలో : 49.45 లక్షలు. బిడ్స్ సమర్పించుటకు డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ మరియు సమయం** : 24-12-2025 మ॥ 12.00 గం॥ల నుండి **బిడ్స్ సమర్పించుటకు ముగింపు తేదీ మరియు సమయం:** 01-01-2026 మ॥ 12.00 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** శ్రీ సుబ్రమణ్య, SVRNRD, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ - 30, బేగంపేట్, సికింద్రాబాద్ జోన్, GHMC, సెల్ నెం. 7995468066/ 7331181426: 9849906750. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-30, బేగంపేట్, GHMC
DIPR.RO.No.12531-PP/CL/Advt/1/2025-26 , Dt: 23-12-2025

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## 'వికసిత్ భారత్' దిశగా మరో భారీ అడుగు!

భారతదేశం తన ఆర్థిక వ్యవస్థను పటిష్టపరిచే దిశగా అంతర్జాతీయ వాణిజ్య రంగంలో మరో చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. గత 5 ఏళ్లలో 6 స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను విజయవంతంగా పూర్తి చేసిన భారత్, తాజాగా న్యూజిలాండ్‌తో కుదు-ర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాల్లో ఒక కీలక మైలు రాయిగా నిలిచింది. మార్చి 2025 లో ప్రారంభమైన ఈ చర్చలు డిసెంబర్ 2025 నాటికి ముగిశాయి, ఇది భారత్ అతి త్వరగా పూర్తి చేసిన ఒప్పందాలలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఈ ఒప్పందం ద్వారా భారతీయ ఎగుమతులకు 100% అంటే 8,284 టారిఫ్ లైన్లలో సుంకం లేని ప్రవేశం లభించనుంది. దీనికి బదులుగా భారత్ 70.03% టారిఫ్ లైన్లలో మార్కెట్ ప్రవేశాన్ని కల్పించగా, మిగిలిన 29.97% కొన్ని రంగాలను మినహాయింపు జాబితాలో ఉంచి దేశీయ ప్రయోజనాలను కాపాడింది.

భారత్- న్యూజిలాండ్ మధ్య వాణిజ్య సంబంధాలు అద్భుతమైన వృద్ధిని కనబరుస్తున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రెండు దేశాల మధ్య వస్తు వర్తకం 873 మిలియన్ డాలర్ల నుండి 1.3 బిలియన్ డాలర్లకు పెరిగింది, ఇది 49% వృద్ధిని సూచిస్తుంది. ఇందులో భారతదేశ ఎగుమతులు 711 మిలియన్ డాలర్లకు చేరుకుని 32% సానుకూల వృద్ధిని నమోదు చేశాయి. అలాగే సేవల రంగం ఎగుమతులు 13% వృద్ధి చెంది 634 మిలియన్ డాలర్లకు చేరాయి. గత 10 ఏళ్ల గణాంకాలను పరిశీలిస్తే, 2015-16 లో 855 మిలియన్ డాలర్లుగా ఉన్న మొత్తం వాణిజ్యం 2024-25 నాటికి 1,298 మిలియన్ డాలర్లకు పెరిగింది. ఈ కాలంలో భారతదేశ ఎగుమతులు 130% వృద్ధి చెందగా, దిగుమతులు కేవలం 7.21% మాత్రమే పెరగడం విశేషం. న్యూజిలాండ్‌లో నివసిస్తున్న సుమారు 3,00,000 మంది భారతీయ సంతతి ప్రజలు ఈ రెండు దేశాల మధ్య ఆర్థిక మరియు సాంస్కృతిక వారధిగా నిలుస్తున్నారు. ఈ ఒప్పందం ద్వారా వివిధ రంగాలకు చేకూరే ప్రయోజనాలు గణనీయంగా ఉన్నాయి. ఇంజనీరింగ్ రంగంలో 1,396 టారిఫ్ లైన్లలో సుంకాలు రద్దు కావడంతో ఎగుమతులు 47.76 మిలియన్ డాలర్ల నుండి 68.26 మిలియన్ డాలర్లకు పెరిగాయి. టెక్స్‌టైల్స్ మరియు దుస్తుల రంగంలో గతంలో ఉన్న 10% గరిష్ట సుంకాలు ఇప్పుడు సున్నాకి చేరాయి, దీనివల్ల 103.14 మిలియన్ డాలర్ల ఎగుమతులు మరింత వృద్ధి చెందనున్నాయి. తోలు మరియు పాదరక్షల రంగంలో 181 టారిఫ్ లైన్లలో సుంకాలు రద్దయ్యాయి. ఫార్మా రంగంలో 90 టారిఫ్ లైన్లలో 5% వరకు ఉన్న సుంకాలు తొలగిపోవడంతో భారతీయ మందులకు న్యూజిలాండ్‌లో 1.4 బిలియన్ డాలర్ల మార్కెట్ అందుబాటులోకి రానుంది. వ్యవసాయ రంగంలో 1,379 టారిఫ్ లైన్లలో సుంకాలు రద్దు చేయడం వల్ల పండ్లు, కూరగాయలు, కాఫీ మరియు సుగంధ ద్రవ్యాల ఎగుమతులకు మార్గం సుగమమైంది. సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు కూడా 15.35 మిలియన్ డాలర్ల నుండి 15.89 మిలియన్ డాలర్లకు పెరిగాయి.

నైపుణ్యం కలిగిన మానవ వనరులు , విద్యార్థుల కదలికల విషయంలో ఈ ఒప్పందం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. మొదటిసారిగా న్యూజిలాండ్ విద్యార్థుల మొబిలిటీ మరియు పోస్ట్ స్టడీ వర్క్ వీసాపై ప్రత్యేక అనుబంధాన్ని చేర్చింది. దీని ప్రకారం భారతీ-య విద్యార్థులు చదువుకుంటూనే వారానికి 20 గంటలు పని చేసుకోవచ్చు. స్టెమ్ గ్రాడ్యుయేట్లు 3 ఏళ్లు, మాస్టర్స్ చేసిన వారు 3 ఏళ్లు మరియు డాక్టరేట్ పూర్తి చేసిన వారు 4 ఏళ్ల వరకు పోస్ట్ స్టడీ వర్క్ వీసా పొందవచ్చు. ఐటీ, ఇంజనీరింగ్, ఆరోగ్యం వంటి రంగాల్లోని 5,000 మంది భారతీయ నిపుణుల కోసం ప్రత్యేక వీసా కోటాను కేటాయించారు. అలాగే ఏటా 1,000 మంది యువ భారతీయులకు 12 నెలల కాలపరిమితితో వర్కింగ్ హాలిడే వీసా మంజూరు చేయబడుతుంది. ఆయుష్ రంగంలో ఆయుర్వేదం మరియు యోగా నిపుణులకు కూడా న్యూజిలాండ్‌లో కొత్త ఉపాధి మార్గాలు ఏర్పడనున్నాయి. పెట్టుబడులు-వ్యూహాత్మక సహకారం పరంగా న్యూజిలాండ్ భారత్‌లో రాబోయే 15 ఏళ్లలో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు అంగీకరించింది. వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి ఆపిల్, కివీ మరియు తేనె ఉత్పత్తుల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు మరియు సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయనున్నారు. మేధో సంపత్తి హక్కుల రక్షణలో భాగంగా భారతీయ భౌగోళిక గుర్తింపులకు యూరప్ స్థాయి రక్షణ కల్పించేందుకు న్యూజిలాండ్ 18 నెలల్లో తన చట్టాలను సవరించనుంది. కస్టమ్స్ నిబంధనలను సరళీకరించి, వస్తువుల క్లియరెన్స్‌ను 48 గంటల్లోగా (పాడైపోయే వస్తువులకు 24 గంటల్లోగా) పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటారు. ఈ సమగ్ర ఒప్పందం 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడంలో మరియు అంతర్జాతీయ సరఫరా గొలుసులో భారత్ తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడంలో కీలక పాత్ర పోషిస్తుంది. భారత్ - న్యూజిలాండ్ మధ్య కుదిరిన ఈ ఒప్పందం కేవలం వర్తకానికే పరిమితం కాకుండా, భవిష్యత్తులో సాంకేతిక మరియు వ్యూహాత్మక రంగాలలో సహకారాన్ని మరింత విస్తృతం చేసేలా రూపొందించబడింది. ప్రధానంగా వ్యవసాయ ఉత్పాదకత భాగస్వామ్యం ద్వారా భారత్‌లోని యాపిల్, కివీ మరియు తేనె సాగు చేసే రైతులకు న్యూజిలాండ్ ప్రపంచ స్థాయి సాంకేతికతను అందించనుంది. ఇందుకోసం జాయింట్ అగ్రికల్చర్ ప్రొడక్టివిటీ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసి, కనీస దిగుమతి ధర మరియు కాలానుగుణ దిగుమతుల ద్వారా భారతీయ రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. న్యూజిలాండ్ నుండి వచ్చే వస్తువులపై 30% టారిఫ్ లైన్లలో తక్షణ సుంకం రద్దు వర్తిస్తుంది, ఇందులో ముఖ్యంగా కలప, ఉన్ని, గొర్రె మాంసం వంటి వస్తువులు ఉన్నాయి. మిగిలిన 35.60% వస్తువులపై 3, 5, 7 మరియు 10 ఏళ్ల కాలపరిమితిలో దశలవారీగా సుంకాలు తగ్గించబడతాయి. సేవల రంగంలో న్యూజిలాండ్ ఇప్పటివరకు ఏ దేశానికి ఇవ్వని అత్యుత్తమ ఆఫర్‌ను భారత్‌కు అందించింది. మొత్తం 118 సేవా రంగాలలో కట్టుబాట్లు ప్రకటించగా, 139 రంగాలలో మోస్ట్ ఫేవర్డ్ నేషన్ హోదాను కల్పించింది. దీనివల్ల భారతీయ ఐటీ కంపెనీలు, ఆరోగ్య సంరక్షణ సంస్థలు మరియు విద్యా సంస్థలకు న్యూజిలాండ్‌లో సమాన అవకాశాలు లభిస్తాయి. ముఖ్యంగా హెల్త్ అండ్ ట్రెడిషనల్ మెడిసిన్ అనే ప్రత్యేక అధ్యాయం ద్వారా భారతీయ ఆయుష్ వ్యవస్థలకు (ఆయుర్వేదం, యోగా, యునాని, సిద్ధ మరియు హోమియోపతి) అంతర్జాతీయ గుర్తింపు లభించడమే కాకుండా, న్యూజిలాండ్‌లోని మావోరీ సాంప్రదాయ వైద్య పద్ధతులతో కలిసి పరిశోధనలు చేసే అవకాశం ఏర్పడింది. ఇది వైద్య పర్యాటకాన్ని ప్రోత్సహించడమే కాకుండా భారత్‌ను ప్రపంచ వెల్నెస్ హబ్‌గా తీర్చిదిద్దుతుంది.

పెట్టుబడుల విషయంలో కూడా ఈ ఒప్పందం అత్యంత పారదర్శకమైన మరియు అంచనా వేయదగిన వాతావరణాన్ని కల్పిస్తుంది. న్యూజిలాండ్ ఏటా తన జీడీపీలో 8% విదేశాల్లో పెట్టుబడి పెడుతుంది, మార్చి 2025 నాటికి ఆ దేశం మొత్తం విదేశీ పెట్టుబడులు 422.6 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఈ భారీ మూలధనం నుండి భారత్ రాబోయే 15 ఏళ్లలో 20 బిలియన్ డాలర్లను ఆకర్షించనుంది. ఎంఎస్ఎంఈ రంగంలో చిన్న వ్యాపారాలకు అంతర్జాతీయ సమాచారం మరియు మార్కెట్ యాక్సెస్ అందించడానికి ప్రత్యేక సంస్థాగత అనుసంధానాలను ఏర్పాటు చేశారు. మేధో సంపత్తి హక్కుల విషయంలో, భారతీయ భౌగోళిక గుర్తింపులకు తగిన రక్షణ కల్పించేలా న్యూజిలాండ్ తన చట్టాలను 18 నెలల్లోగా సవరించాలని నిర్ణయించడం ఒక గొప్ప విజయం.ముందుకు సాగే దిశలో, ఈ ఒప్పందానికి సంబంధించిన చర్చలు ముగిసినందున, ఉభయ దేశాలు తమ దేశీయ చట్టపరమైన ప్రక్రియలను పూర్తి చేసిన తర్వాత వచ్చే ఏడాది నుండి ఇది అధికారికంగా అమలులోకి రానుంది. ఫార్మాస్యూటికల్స్ మరియు మెడికల్ పరికరాల కోసం త్వరితగతిన అనుమతులు ఇచ్చే నిబంధనలు (అడ్వాన్స్ రూలింగ్స్) ఈ ఒప్పందంలో ఉండటం వల్ల భారతీయ ఫార్మా కంపెనీలకు అమెరికా మరియు బ్రిటన్ మార్కెట్లతో సమానంగా న్యూజిలాండ్‌లో కూడా గుర్తింపు లభిస్తుంది. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలన్న లక్ష్యంలో ఈ ఒప్పందం ఒక బలమైన పునాదిగా నిలుస్తుంది.

భారత్-న్యూజిలాండ్ మధ్య కుదిరిన ఈ చారిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఇరు దేశాల ఆర్థిక మరియు వ్యూహాత్మక సంబంధాలలో ఒక నూతన అధ్యాయాన్ని లిఖించింది. భారతీయ ఎగుమతులకు లభించిన సుంకం లేని ప్రవేశం, భారీ పెట్టుబడి నిబద్ధతలు మరియు సేవల రంగంలో లభించిన అపూర్వమైన అవకాశాలు దేశ ఆర్థిక వృద్ధికి బలమైన ఊతాన్ని ఇస్తాయి. మన దేశీయ వ్యవసాయ ప్రయోజనాలను కాపాడుకుంటూనే, సాంకేతిక సహకారం మరియు నిపుణులైన శ్రామిక శక్తికి గ్లోబల్ మార్కెట్‌లో గుర్తింపు సాధించడం ఈ ఒప్పందం యొక్క ప్రధాన విజయం. అంతర్జాతీయ వేదికపై భారత్ ఒక నమ్మకమైన ఆర్థిక భాగస్వామిగా ఎదగడానికి మరియు స్వదేశీ నైపుణ్యాలను ప్రపంచవ్యాప్తం చేయడానికి ఈ భాగస్వామ్యం ఒక గొప్ప మార్గదర్శిగా నిలుస్తుంది.

# 2030 నాటికి ఏఐ స్వర్ణ యుగమా? సంక్షోభ సమయమా?



- మానవ మేధస్సుకు ప్రతిరూపంగా, యంత్రాలే నిర్ణయా
- చరిత్ర గమనాన్ని మార్చగలిగే ఒక శక్తివంతమైన సాధనం.
- వైద్య శాస్త్రంలో ప్రాణదాతగా స్తున్న కృత్రిమ మేధస్సు
- ఔషధాల తయారీలో ఎంతో సహాయపడుతోన్న సాంకేతికత
- మరింత నాణ్యంగా విద్యా వ్యవస్థను మారుస్తున్న వైనం

తేజస్విని
హైదరాబాద్

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధస్సు) నేడు ప్రపంచవ్యాప్తంగా ఒక విప్లవంలా దూసుకుపోతోంది.మానవ మేధస్సుకు ప్రతిరూపంగా, యంత్రాలే స్వయంగా ఆలోచించి నిర్ణయాతీసుకునే అద్భుత సాంకేతికతనే కృత్రిమ మేధస్సు అంటారు. గతంలో కేవలం సైన్స్ ఫిక్షన్ సినిమాలకే పరిమితమైన ఈ అద్భుతం, నేడు మన దైనందిన జీవితంలో ఒక భాగమైపోయింది. స్మార్ట్‌ఫోన్ల నుండి అంతరిక్ష పరిశోధనల వరకు ప్రతిచోటా ఈ సాంకేతికత తన ముద్ర వేస్తోంది. ఇది కేవలం ఒక కొత్త పరికరం మాత్రమే కాదు, మానవ చరిత్ర గమనాన్ని మార్చగలిగే ఒక శక్తివంతమైన సాధనం.

ఈ సాంకేతికత వల్ల ప్రపంచం మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది.అదే సమయంలో, దీనివల్ల తలెత్తే సవాళ్లు కూడా సామాన్యమైనవి కావు. ఇది మన పనితీరును, జీవనశైలిని మరియు ఆలోచనా విధానాన్ని పూర్తిగా పునర్నిర్వచించబోతోంది. ఒకవైపు అంతు చిక్కని రోగాలకు చికిత్స అందించడం, మరోవైపు మానవ ఉపాధికి ముప్పు తీసుకురావడం వంటి అంశానేడు చర్చనీయాంశంగా మారాయి.

**కృత్రిమ మేధస్సు -ప్రయోజనాలు.**

**వైద్య రంగం:** వైద్య శాస్త్రంలో కృత్రిమ మేధస్సు ఒక ప్రాణదాతగాస్తోంది. రోగుల రిపోర్టులను సెకన్లలో విశ్లేషించి, వ్యాధి తీవ్రతను ఇది ఖచ్చితంగా చెప్పగలదు. ముఖ్యంగా క్యాన్సర్ వంటి వ్యాధులను మొదటి దశలోనే గుర్తించడం ద్వారా ప్రాణాపాయం నుంచి కాపాడటంలో ఇది కీలక పాత్ర పోషిస్తోంది. శస్త్రచికిత్సల సమయంలో రోబోటిక్ పరికరాఈ మేధస్సుతో పనిచేస్తూ అత్యంత ఖచ్చితత్వాన్ని ప్రదర్శిస్తున్నాయి. మానవ చేతులతో సాధ్యం కాని అతి సూక్ష్మమైన ఆపరేషన్లను కూడా ఇవి విజయవంతంగా నిర్వహిస్తున్నాయి. దీనివల్ల రక్తస్రావం తగ్గడమే కాకుండా, రోగుత్వరగా కోలుకోవడానికి అవకాశం ఉంటుంది. ఔషధాల తయారీలో కూడా ఈ సాంకేతికత ఎంతో సహాయపడుతోంది. కొత్త వైరస్లను ఎదుర్కోవడానికి ఏ రకమైన మందుఅవసరమో ఏఐ విశ్లేషించి చెప్తుంది. దీనివల్ల పరిశోధనలకు పట్టే సమయం భారీగా తగ్గి, అత్యవసర సమయాల్లో వ్యాక్సిన్లు త్వరగా అందుబాటులోకి వస్తాయి.

**విద్యా రంగం:** చదువుకునే విధానంలో ఈ మేధస్సు ఒక కొత్త ఒరవడిని సృష్టించింది. ప్రతి విద్యార్థి యొక్క తెలివితేట, నేర్చుకునే వేగం వేరుగా ఉంటాయి. ఏఐ ఆధారిత యాప్లు విద్యార్థి స్థాయిని బట్టి పాఠాలను రూపొందించి, వారికి అర్థమయ్యేలా వివరిస్తాయి.

డిజిటల్ ట్యూటర్లు 24 గంటూ అందుబాటులో ఉండి విద్యార్థుల సందేహాలను తీరుస్తున్నాయి. దీనివల్ల విద్యార్థుకేవలం తరగతి గదికే పరిమితం కాకుండా, తమకు నచ్చిన సమయంలో నచ్చిన అంశాన్ని నేర్చుకోవచ్చు. క్లిష్టమైన సైన్స్ మరియు గణిత పాఠాలను యానిమేషన్ల ద్వారా సులభంగా అర్థం చేసుకునే వీకగుతోంది.ఉపాధ్యాయుల పనిభారాన్ని తగ్గించడంలో కూడా ఇది తోడ్పడుతుంది. పరీక్షా పత్రాల దిద్దడం, అటెండెన్స్ వంటి పనులను ఏఐ చూసుకోవడం వల్ల, ఉపాధ్యాయువిద్యార్థుల వ్యక్తిత్వ వికాసంపై ఎక్కువ దృష్టి సారించవచ్చు. ఇది విద్యా వ్యవస్థను మరింత నాణ్యంగా మారుస్తుంది.

**వ్యవసాయ రంగం:** రైతులకు ఏఐ ఒక స్మార్ట్ సలహాదారుగా పనిచేస్తోంది. నేల స్వభావాన్ని బట్టి ఏ పంట వేయాలి, ఎంత ఎరువు వాడాలి అనేది సెన్సార్ల ద్వారా తెలుకోవచ్చు. దీనివల్ల వనరుల వృథా తగ్గి, తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి వస్తుంది.వాతావరణ మార్పులను ముందే ఊహించి హెచ్చరించడం వల్ల రైతుతమ పంటను కాపాడుకోగలుగుతున్నారు. పురుగులేదా తెగుళ్లు సోకినప్పుడు డ్రోన్ల ద్వారా కేవలం ఆ భాగంలోనే మందుచల్లడం సాధ్యమవుతోంది. దీనివల్ల పంటపై రసాయనాల ప్రభావం తగ్గుతుంది. పంట కోత సమయాన్ని కూడా ఈ మేధస్సు ఖచ్చితంగా సూచిస్తుంది. మార్కెట్లో ధరఎలా ఉన్నాయి, ఎప్పుడు అమ్మితే లాభం వస్తుంది వంటి విషయాలను విశ్లేషించి రైతులకు లాభదాయకమైన మార్గాలను చూపిస్తుంది. ఇది వ్యవసాయాన్ని ఒక లాభసాటి వ్యాపారంగా మారుస్తుంది.

ట్రాఫిక్ , రవాణా నియంత్రణ : నగరాల్లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి ఏఐ ఒక అద్భుతమైన మార్గం. సిగ్నల్స్ దగ్గర వాహనాల రద్దీని బట్టి ఆటోమేటిక్గా టైమింగ్ మార్చుకోవడం వల్ల ట్రాఫిక్ జామ్ కాకుండా చూడవచ్చు. ఇది ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. డ్రైవర్ లేని కార్లు భవిష్యత్తులో రహదారి ప్రమాదాలను తగ్గిస్తాయి. మానవ తప్పిదాల వల్ల జరిగే యాక్సిడెంట్లను ఇవి అడ్డుకో గలవు. వాహనాఒకదానితో ఒకటి మాట్లాడుకోవడం ద్వారా సురక్షితమైన ప్రయాణ దూరాన్ని పాటిస్తాయి. ప్రజారవాణా వ్యవస్థలో బస్సు, రైళ్లు ఎప్పుడు వస్తాయో నిమిషాల వ్యవధిలో తెలుకోవచ్చు. దీనివల్ల ప్రజతమ ప్రయాణాలను ముందుగానే ప్లాన్ చేసుకోవచ్చు. అత్యవసర వాహనాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే వ్యవస్థ ద్వారా ప్రాణనష్టాన్ని నివారించవచ్చు.శాంతి భద్రతల పరిరక్షణ: నేరాలను అరికట్టడంలో పోలీసుఈ మేధస్సును సమర్థవంతంగా వాడుతున్నారు. నేరగాళ్ల ముఖ గుర్తింపు (ఫేస్ రికగ్నిషన్) ద్వారా జనసంచారం ఉన్న చోట కూడా నిందితులను సులభంగా పట్టుకోవచ్చు. ఇది నేర పరిశోధనలో వేగాన్ని పెంచుతుంది. సైబర్ నేరాలను గుర్తించడంలో ఏఐ అత్యంత వేగంగా పనిచేస్తుంది. బ్యాంక్ లావాదేవీల్లో జరిగే మోసాలను ఇది వెంటనే పసిగట్టి అప్రమత్తం చేస్తుంది. డేటా భద్రతను పెంచడం ద్వారా ఆన్లైన్ వ్యవస్థను సురక్షితంగా మారుస్తుంది.సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారాన్ని (ఫేక్ న్యూస్) గుర్తించి తొలగించడంలో ఇది తోడ్పడుతుంది. దీనివల్ల సమాజంలో అనవసరమైన గొడవజరగకుండా శాంతిని కాపాడవచ్చు. నిఘా వ్యవస్థను బలోపేతం చేసి ప్రజలకు రక్షణ కల్పిస్తుంది.

**ఆర్థిక , బ్యాంకింగ్ సేవ:**

బ్యాంకింగ్ రంగంలో కస్టమర్లకు సేవఅందించడం ఇప్పుడు చాలా సులభమైంది. చాట్బాట్స్ ద్వారా ఖాతాదారుతమ సమస్యలను క్షణాల్లో పరిష్కరించుకుంటున్నారు. బ్యాంకులకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే మెరుగైన సేవఅందుతున్నాయి. స్టాక్ మార్కెట్ మరియు పెట్టుబడుల విషయంలో ఏఐ ఇచ్చే విశ్లేషణపెట్టుబడిదారులకు లాభాలను చేకూరు-స్తున్నాయి. మార్కెట్ ఒడిదుడుకులను ముందే అంచనా వేయడం ద్వారా నష్టపోయే అవకాశాతగ్గుతాయి. ఇది ఆర్థిక స్థిరత్వాన్ని పెంచుతుంది. రుణాల మంజూరు ప్రక్రియలో దరఖాస్తుదారుల విశ్వసనీయతను ఏఐ ఖచ్చితంగా అంచనా వేస్తుంది. దీనివల్ల బ్యాంకునష్టపోకుండా సరైన వ్యక్తులకు రుణాఇవ్వడం సాధ్యమవుతుంది. ఆర్థిక రంగంలో పారదర్శకతను ఇది పెంపొందిస్తుంది.

**కృత్రిమ మేధస్సు - నష్టాలు. నిరుద్యోగ సమస్య పెరగడం :**ఏఐ వల్ల కలిగే అతిపెద్ద నష్టం ఉద్యోగాల కోత. మనుషుచేసే పనులను యంత్రాలే తక్కువ ఖర్చుతో, వేగంగా చేస్తుండటంతో కంపెనీఉద్యోగులను తొలగిస్తున్నా యి. ముఖ్యంగా తయారీ రంగం, డేటా ఎంట్రీ మరియు కస్టమర్ కేర్ విభాగాల్లో కోట్లాది మంది ఉపాధి కోల్పోతున్నారు. కేవలం సామాన్య ఉద్యోగాలే కాకుండా, సాఫ్ట్వేర్ మరియు ఇతర నైపుణ్యం కలిగిన రంగాల్లో కూడా దీని ప్రభావం కనిపిస్తోంది. ప్రోగ్రామింగ్ వంటి పనులను కూడా ఏఐ తక్కువ సమయంలో పూర్తి చేస్తోంది. దీనివల్ల కొత్తగా చదువు పూర్తి చేసుకున్న యువతకు అవకాశాతగ్గుతున్నాయి. మనుషుయంత్రాలతో పోటీ పడలేక పోవడం వల్ల సమాజంలో ఆర్థిక అసమానతపెరుగుతాయి. నైపుణ్యం లేని కార్మికుఅత్యంత దారుణమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇది దేశంలో నిరుద్యోగ రేటును పెంచి, ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుంది.

**వ్యక్తిగత గోప్యతకు ముప్పు:** మనం చేసే ప్రతి పనిని ఏఐ పర్యవేక్షించడం వల్ల మన వ్యక్తిగత గోప్యతకు భంగం కలుగుతోంది. మనం ఎక్కడికి వెళ్తున్నాం, ఏం కొంటున్నాం, ఎవరితో మాట్లాడుతున్నాం అనే డేటా అంతా సర్వర్లలో నిక్షిప్తమై ఉంటుంది. ఇది దుర్వినియోగం అయ్యే అవకాశం ఉంది.ప్రకటనల కంపెనీమన డేటాను కొనుగోలుచేసి, మనల్ని ప్రభావితం చేసే ప్రయత్నం చేస్తాయి. మన ప్రమేయం లేకుండానే మన ఇష్టా యిష్టాలను యంత్రానియంత్రిస్తాయి. ఇది మనిషి యొక్క స్వేచ్ఛను హరిస్తుంది. ప్రభుత్వానిఘా పేరుతో పౌరుల ప్రతి కదలికను గమనించడం వ ల్ల ప్రజాస్వామ్య విదెబ్బతినవచ్చు. డేటా హ్యాకింగ్ జరిగితే మన వ్యక్తిగత వివరానేరగాళ్ల చేతుల్లోకి వెళ్లి బ్లాక్ మెయిలింగ్కు దారితీయవచ్చు.

**డీప్ ఫేక్స్, తప్పుడు సమాచారం:** కృత్రిమ మేధస్సు ద్వారా ఒక వ్యక్తి ఫోటోను లేదా వాయిస్ను అచ్చం వారిలాగే మార్చవచ్చు. దీనివల్ల ఎవరో మాట్లాడిన మాటలను మరొకరు మాట్లాడినట్లుగా సృష్టించి సమాజాన్ని తప్పుదోవ పట్టించవచ్చు. ఇది సెలబ్రిటీమరియు రాజకీయ నాయకుల పరువు తీయడానికి ఉపయోగపడుతోంది. నిజం ఏదో, అబద్ధం ఏదో తెలియని అయోమయ స్థితి ఏర్పడుతోంది.తప్పుడు వీడియోసోషల్ మీడియాలో వైరల్ అవ్వడం వల్ల అల్లర్లు జరిగే ప్రమాదం ఉంది. ఇది ఎన్నికల ఫలితాలను కూడా ప్రభావితం చేయగలదు.వ్యక్తులవ్యక్తిత్వాన్ని హననం చేయడానికి నేరగాళ్లు దీనిని ఒక ఆయుధంగా వాడుకుం టున్నారు. ఏఐ సృష్టించిన తప్పుడు ఆధారాల వల్ల కోర్టుల్లో కూడా చిక్కు ఎదురయ్యే అవకాశం ఉంది. ఇదిసామాజిక భద్రతకు పెద్ద సవాగా మారింది.

**మనుషుల్లో సోమరితనం ఆలోచనా శక్తి తగ్గడం :** ప్రతి చిన్న పనికి ఏఐ పై ఆధారపడటం వల్ల మనుషుల్లో సృజనాత్మకత తగ్గిపోతోంది. లెక్కల దగ్గర నుండి మెయిల్స్ రాయడం వరకు అంతా యంత్రాలే చేస్తుంటే, మెదడుకు పని తగ్గిపోతుంది. దీనివల్ల భవిష్యత్తు తరాసొంతంగా ఆలోచించే శక్తిని కోల్పోవచ్చు.శారీరక శ్రమ తగ్గిపోవడం వల్ల ఆరోగ్య సమస్యతలెత్తుతున్నాయి. ప్రతిదీ స్మార్ట్ డివైజెస్ చూసుకోవడం వల్ల మనిషి యంత్రానికి బానిసలా మారుతున్నాడు. ఇది మానసిక ఒత్తిడికి మరియు బద్ధకానికి కారణమవుతోంది. విద్యార్థుఅసైన్మెంట్లు చేయడానికి ఏఐని వాడుకోవడం వల్ల వారిలో నేర్చుకోవాలనే తపన తగ్గుతోంది. కేవలం కాపీ కొట్టడం ద్వారా మార్కుపొందవచ్చేమో కానీ, జ్ఞానం సంపాదించడం సాధ్యంకాదు. ఇదివిద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తుంది.

**నైతిక వి, బాధ్యతారాహిత్యం :** ఏఐ వ్యవస్థవాటికి ఇచ్చే డేటా ఆధారంగా పనిచేస్తాయి. ఒకవేళ ఆ డేటాలో వివక్ష ఉంటే, ఏఐ కూడా అదే వివక్షను ప్రదర్శిస్తుంది. ఉదాహరణకు, ఉద్యోగ ఎంపికలో కొన్ని జాతులేదా వర్గాల పట్ల వివక్ష చూపే అవకాశం ఉంది.యంత్రాలకు మనుషులలాగా జాలి, కరుణ వంటి భావోద్వేగాఉండవు. అవి కేవలం లెక్కల ప్రకారం నిర్ణయాతీసుకుంటాయి. కొన్ని క్లిష్ట పరిస్థితుల్లో మానవత్వంతో కూడిన నిర్ణయాఅవసరమైనప్పుడు ఏఐ విఫలమవుతుంది. సాంకేతికత ఎంత పెరిగినా, ఒక యంత్రం తీసుకునే నిర్ణయానికి ఎవరిని బాధ్యులను చేయాలనేది ఒక పెద్ద ప్రశ్న. ఏఐ వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే దానికి బాధ్యత ఎవరిది అన్న విషయంపై ఇంకా స్పష్టమైన చట్టాలేవు. ఇది చట్టపరమైన సమస్యలకు దారితీస్తుంది.

**సైబర్ యుద్ధా,భద్రతా ముప్పు:** యుద్ధ రంగంలో ఏఐని వాడుకోవడం వల్ల మానవజాతికే ముప్పు పొంచి ఉంది. స్వయంప్రతిపత్తి కలిగిన ఆయుధా(కిల్లర్ రోబోట్స్) తమంతట తామే లక్ష్యాలను ఎంచుకుని దాడి చేయగలవు. ఇది నియంత్రణ తప్పితే ఊహించని ప్రాణనష్టానికి దారితీస్తుంది.దేశాల మధ్య సైబర్ యుద్ధాపెరిగే అవకాశం ఉంది. ఒక దేశం యొక్క విద్యుత్ వ్యవస్థను, రక్షణ వ్యవస్థను ఏఐ ద్వారా హ్యాక్ చేసి ధ్వంసం చేయవచ్చు. దీనివల్ల భౌతిక యుద్ధం కంటే ఎక్కువ నష్టం జరుగు తుంది.టెక్నాలజీ దుర్మార్గుల చేతుల్లోకి వెళ్తే అది ప్రపంచ శాంతికి విఘా తం కలిగిస్తుంది. ఏఐని ఉపయోగించి చేసే దాడులను గుర్తించడం లేదా అడ్డుకోవడం చాలా కష్టం. ఇది మానవాళి మనుగడకే ఒక సవాగా మారవచ్చు.

ఆధునిక ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లేదా కృత్రిమ మేధ అనేది ఒక శక్తివంతమైన సాధనం, ఇది శాపం లేదా వరం అనేది పూర్తిగా మనం దానిని ఎలా ఉపయోగిస్తామనే దానిపైనే ఆధారపడి ఉంటుంది. వైద్య రంగంలో ప్రాణాపాయ స్థితిని ముందుగానే గుర్తించడం, అంతరిక్ష పరిశోధన, మరియు సంక్లిష్టమైన పారిశ్రామిక పనులను సులభతరం చేయడంలో ఏఐ అద్భుతమైన వరంలా పనిచేస్తుంది. అయి-తే, దీనివల్ల ఉపాధి అవకాశాతగ్గడం, గోప్యతకు భంగం కలగడం మరియు మానవ ఆలోచనా శక్తి మందగించడం వంటి సవాళ్లు కూడా ఉన్నాయి. సాంకేతికత ఎప్పుడూ మానవాళికి సహాయకారిగా ఉండాలి తప్ప, మానవ ఉనికికి ముప్పుగా పరిణమించకూడదు.

ఏఐని ఒక నియంత్రిత పద్ధతిలో, నైతిక విలతో అనుసంధానించి వాడుకున్నప్పుడే అది సమాజానికి నిజమైన వరంగా మారుతుంది. మానవ మేధస్సు మరియు కృత్రిమ మేధస్సు చేతుకలిపితే అసాధ్యమైన విజయాలను సాధించవచ్చు, కానీ ఆ క్రమంలో బాధ్యతాయుతమైన పర్యవేక్షణ అత్యవసరం. రాబోయే కాలంలో ఏఐని ఒక శాపంగా మార్చుకోకుండా, సృజనాత్మకతకు మరియు అభివృద్ధికి ఇంధనంగా మలచుకోవడంలోనే మన విజ్ఞత దాగి ఉంది. కేవలం యంత్రాలపైనే ఆధారపడకుండా, మానవీయ విలను కాపాడుకుంటూ సాంకేతికతతో కలిసి ప్రయాణించడమే ప్రస్తుత కాలపు అవసరం.

# నిజం నిద్ర లేచేసరికి.. అబద్ధం ప్రపంచమంతా చుట్టి వస్తుంది!?

నేటి ప్రపంచంలో వాస్తవం కంటే వర్ణనకే విఎక్కువైంది. పైనా పిటారం.. లోన లొటారం అన్న సామెత చందాన, బాహ్యంగా కనిపించే ఆడంబరమే పరమావధిగా సమాజం పరుగుతీస్తోంది. సత్యం తన అడుగువేయడానికి సిద్ధమయ్యే లోపే, అబద్ధం రంగుపూసుకుని ప్రపంచాన్ని చుట్టేస్తోంది. ఈ ధోరణి వ్యక్తులకే పరిమితం కాకుండా అంతర్జాతీయ వ్యవస్థలను, కార్పొరేట్ సామ్రాజ్యాలను కూడా కమ్మేసింది. లోపల డొల్లతను దాచిపెట్టి, పైన అద్భుతమైన పిటారాన్ని (ముసుగును) ప్రదర్శించే ఈ వంచనపై లోతైన విశ్లేషణ అవసరం.

**అబద్ధపు వేగం - నిజాయితీ నడక..**మానవ మేధస్సు ఎప్పుడూ ఆకర్షణీయ-ంమైన అసత్యాల వైపు త్వరగా మొగ్గు చూపుతుంది. నిజం అనేది కఠినంగా, నిరాడంబరంగా ఉంటుంది కాబట్టి అది జన బాహుళ్యంలోకి వెళ్లడానికి సమయం పడుతుంది. కానీ అబద్ధం అలా కాదుబీ అది తనను తాను అందంగా తీర్చిదిద్దుకుని ఃపైనా పిటారంఃలా కనిపిస్తుంది. సోషల్ మీడియా యుగంలో ఒక తప్పుడు వార్త క్షణాల్లో వైరల్ అవ్వడం, ఆ తర్వాత అది అబద్ధమని తేలేసరికి జరగాల్సిన సామాజిక నష్టం జరిగిపోవడం మనం చూస్తూనే ఉన్నాం. నిజం నిద్ర లేచి తన ఉనికిని చాటుకునే లోపే, అబద్ధం సృష్టించిన భ్రమప్రపంచాన్ని ఒక చిత్రం లో బంధిస్తున్నాయి.

**పిటారం వెనుక లోటారం..** ప్రపంచ ప్రసిద్ధ సంస్థతమ బ్రాండ్ వికాపాడుకోవడానికి చేసే ప్రయత్నాతరచుగా ఈ సామెతను గుర్తుకు తెస్తాయి.గ్లోబల్ మార్కెట్‌లో అనేక కంపెనీతమ ఉత్పత్తుపర్యావరణ హితమని, నైతికమైనవని ప్రచారం చేసుకుంటాయి (పిటారం). కానీ అంతర్జాతీయ పౌర సమాజం లోతుగా పరిశీలిస్తే, ఆ కంపెనీల వెనుక పన్ను ఎగవేత, బాలకార్మికుల దోపిడీ వంటి ఃలోటారంః వాస్తవాబయటపడతాయి. 2001 నాటి ఎన్రాన్ కుంభకోణం దీనికి అతిపెద్ద నిదర్శనం. ఆ సంస్థ బయటికి అత్యంత శక్తివంతంగా కనిపించినా, లోపల మాత్రం అబద్ధపు లెక్కలతో పేకమేడలా కూలిపోయింది.

**రాజ్యాంగం ముసుగులో అధికారం..**అంతర్జాతీయ రాజకీయ యవనికపై అనేక దేశాతమను తాము అత్యుత్తమ ప్రజాస్వామ్యాగా చిత్రీకరించుకుంటాయి. ఐక్యరాజ్యసమితి వంటి వేదికలపై మానవ హక్కుల గురించి గొప్పగా ప్రసంగిస్తాయి. అయితే, వారి సొంత దేశాల్లో వాక్ స్వాతంత్ర్యాన్ని హరించడం, మైనారిటీలను అణచివేయడం వంటి పనునిత్యకృత్యంగా మారుతుంటాయి. ఈ రాజకీయ పిటారం పైన మె-రుస్తున్నా, లోపల మాత్రం ప్రజాస్వామ్య స్ఫూర్తి శూన్యంగా మారుతోంది. ఒక అబద్ధాన్ని పదే పదే ప్రచారం చేయడం ద్వారా ప్రజలను మభ్యపెట్టే ప్రక్రియ ప్రపంచవ్యాప్తంగా ఒక ప్రమాదకరమైన ధోరణిగా పరిణమించింది.

**లీగల్ ముసుగులో అక్రమా..**చట్టం యొక్క కళ్ళు గప్పడం నేటి మేధావి నేరగాళ్లకు వెన్నతో పెట్టిన విద్య. అంతర్జాతీయంగా మనీ లాండరింగ్ మరియు షెల్ కంపెనీల నిర్వహణ అంతా చాలా చట్టబద్ధంగా, గౌరవప్రదమైన వ్యాపారాల వలె కనిపిస్తాయి. పైకి చూస్తే ఇవి దేశాభివృద్ధికి తోడ్పడే సంస్థలలా (పిటారం) అనిపించినా, వాటి లోపల జరిగే ఆర్థిక ఉగ్రవాదం వ్యవస్థలను దెబ్బతీస్తుంది. న్యాయస్థానాసాక్ష్యాధారాలను సేకరించి నిజాన్ని నిరూపించే లోపు, ఆ నేరగాళ్లు చట్టంలోని గాప్‌హోల్స్‌ను వాడుకుని సురక్షిత తీరాలకు చేరుకుంటున్నారు. ఇక్కడ అబద్ధం చట్టం కంటే వేగంగా ప్రయాణిస్తోంది.

**ఆత్మాభిమానం లేని ఆడంబరం..** నేటి తరం యువత బాహ్య సౌందర్యానికి, డిజిటల్ లైకులకు బానిస అవుతోంది. సోషల్ మీడియాలో ప్రతి ఒక్కరూ తమ జీవితం అత్యంత సుఖమయంగా ఉన్నట్లు అబద్ధపు పిటారాన్ని ప్రదర్శిస్తున్నారు. ఆ ఫిల్టర్లు, ఫోటోల వెనుక ఉన్న మానసిక ఆందోళన, అసూయ మరియు శూన్యం ఎవరికీ కనిపించవు. తనను తాను లోకానికి గొప్పగా చాటుకోవాలనే తాపత్రయంలో ఃనిజమైన వ్యక్తిత్వంః నిద్రపోతోంది. ఒక అబద్ధపు జీవనశైలిని నిర్మించుకోవడం వల్ల సామాజిక సంబంధాల్లో నిజాయితీ కరువవుతోంది, ఇది భవిష్యత్తులో ఒక పెను నైతిక సంక్షోభానికి దారితీసే ప్రమాదం ఉంది.

**కాలపరీక్షలో నిలిచేది నిజమే..** అబద్ధం ప్రపంచాన్ని ఎన్నిసార్లు చుట్టి వచ్చినా, అది సృష్టించిన సామ్రాజ్యం ఎప్పటికీ శాశ్వతం కాదు. కాలపరీక్షకు నిలబడేది కేవలం సత్యం మాత్రమే. పైన ఎన్ని పిటారా(మెరుగు) అద్దినా, లోపల సారం (లోటారం) లేనప్పుడు ఆ వ్యవస్థగానీ, వ్యక్తుగానీ పతనం కాక తప్పదు. అంతర్జాతీయ సమాజం బాహ్య ప్రదర్శనల కంటే అంతర్గత విలకే ప్రాధాన్యత ఇవ్వాలి. అబద్ధపు వెగుల కంటే నిజాయితీతో కూడిన చీకటి మిన్న అనే విషయాన్ని మనం గుర్తించాలి. ఎప్పటికైనా నిజం నిద్ర లేస్తుంది, అప్పుడు అది అబద్ధపు ముసుగులను చీల్చుకుంటూ సూర్యకాంతిలా వెగుతుంది.

ఫిరోజ్ ఖాన్, 9640466464

# కొంపముంచుతున్న టెక్నాలజీ

ఈ మధ్య కాలంలో మీడియా లో వచ్చిన ఒక వార్త తీవ్ర ఆందోళనకు కలిగించేలా వుంది.అదేమిటంటే కింగ్ 567 అనే ఆన్ లైన్ గేమ్ ను డౌన్ లోడ్ చేసుకొని మరీ ఆడిన హర్షవర్ధన్ రెడ్డి అనే డిగ్రీ చదువుతున్న విద్యార్థి ఏకంగా ఏదో అవసరం నిమిత్తమై తమ తల్లిదండ్రులు తన ఖాతా లోకి బదిలీ చేసిన 95 లక్షల రూపాయలను పోగొట్టుకున్న తీరును చూస్తుంటే ఈ సమాజంలోని యువత ఎలా చెడు,వక్ర మార్గంలో పయనిస్తున్నారో ఇట్టే ఊహించవచ్చు.అంతేకాదు ఈ బాధాకరమైన సంఘటనకు కేవలం ఆ విద్యార్థిని ఒక్కడినే బాధ్యున్ని చేయలేం. ఎందుకంటే ఈ సంఘటనలో తమ పిల్లల అలవాటును పసిగట్టలేక అత్యంత నిద్రాణావస్థలో కూరుకుపోయి, బాధ్యతారాహిత్యంతో వ్యవహరించిన వారి తల్లిదండ్రుల ఘోర తప్పిదం కూడా అందులో దాగి వుంది.ముఖ్యంగా చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకునే కన్నా ముందుగానే మేల్కొని ప్రతి ఒక్క విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల వ్యవహారశైలిపై,వారి అలవాట్లపై ఎల్లవేళలా ఓక కన్నేసి ఉంచాలి.ఎందుకంటే ఈ మధ్యకాలంలో ఊహకు కూడా అందనంత రీతిలో టెక్నాలజీ తుఫాన్ వేగంతో కొత్త పుంతలు త్రొక్కుతున్న నేపథ్యంలో ఓక వైపు అలాంటి టెక్నాలజీ మన దేశాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతున్నప్పటికీ, మరో వైపు విద్యార్థుల ఉజ్వల భవితకు, ఎదుగుదలకు ఓక శనిలా,శాపంలా ఆన్ లైన్ గేమ్ ల రూపంలో ఈ టెక్నాలజీ మాయ పరిణమించడం అత్యంత దురదృష్టకరమైన విషయం.కాబట్టి ఇప్పటికైనా మించిపోయింది లేదు అలస్యం అమృతం విషం లాగా పరిస్థితి తలఎత్తకుండా ప్రతి ఒక్క విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల,ముఖ్యంగా వారి స్నేహితుల విషయంలో అత్యంత జాగురత తో వ్యవహరించాలి.తమ పిల్లలు మంకు పట్టు పడుతున్నారనో,వారికి బోర్ కొడుతుందనో వారి చేతికి పొరపాటున స్మార్ట్ ఫోన్ అందించి చేతులు దులుపుకున్నారు అంటే మాత్రం మున్ముందు భారీ మూల్యం చెల్లించక తప్పదు అనే విషయాన్నీ ప్రతి ఒక్క విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో వివేకంతో,పరిణతితో ఒక్కసారి ఆలోచించాలి.ఎలాగంటే ఈ పాటికే స్మార్ట్ ఫోన్ ల వల్ల విద్యార్థులు ఎంతగా తమ చదువు సంధ్యలను,జ్ఞానాన్ని కోల్పోతున్నారో,ఎలాగ ఏ రీతిలో వారి అమూల్యమైన జీవితాలను భ్రష్టు పట్టించుకుంటున్నారో అందుకు సంబంధించి ఇటీవల మీడియాలలో వచ్చిన పలు వార్తలు మన కళ్ళ ముందు సాక్షాత్కరిస్తూనే వున్నాయి అనేది ఎవరు కాదనలేని జగమెరిగిన సత్యం. ఏదిఏమైన ఇదివరకటి కంటే కూడా విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికపై,వారి తీరు తెన్నులపై ఒక గట్టి నిఘాను పెట్టాల్సిన తరుణం అసన్నమైంది.అంతేకాదు తరచుగా తమ పిల్లలకు చదువు నేర్పుతున్న టీచర్ లను సైతం కలిసి తమ పిల్లల వ్యవహారశైలి పై, కదలికలపై వారిని వాకబు చేస్తూ ఉండాలి. తమ పిల్లలను నిరంతరం కనిపెట్టుకొని ఉండటం కోసం విద్యార్థుల తల్లిదండ్రులు తమకు ఎన్ని పనులు,బాధ్యతలు ఉన్నప్పటికీ వాటిని కాస్త ప్రక్కకు పెట్టి పిల్లల ఎదుగుదల కోసం,వారి ఉజ్వల భవిష్యత్ కోసం రోజులో కనీసం కొంత సమయాన్ని వారికి కేటాయించక తప్పని పరిస్థితి ఈ అత్యంత వేగవంతమైన టెక్నాలజీ పుణ్యమా అని దాపురించింది అనే మాట సత్యదూరం కాదు.ఏమైనా ఆన్ లైన్ గేమ్ లా బారినపడి విద్యార్థులు తమ విలువైన జీవితాలు కోల్పోకుండా,వారు మంచి సరస్వతి పుత్రుల లాగా మున్ముందు విద్య రంగంలో రాణించి మన దేశానికి ఎనలేని పేరు,ప్రతిష్టలు సంపాదించి వారి తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలబడాలంటే మాత్రం ప్రతి ఒక్క విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రంగా శ్రమించక తప్పదు.అంతేకాదు తమ పిల్లల పట్ల అత్యంత క్రమశిక్షణ,బాధ్యతతో మసలుకోవాల్సిన కాలం అసన్నమైంది అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు. నేటి పిల్లలే రేపటి బాధ్యత గల పౌరులుగా నిలిచి ఈ యావత్తు దేశప్రజలు మెచ్చేలా నిలువాలంటే మాత్రం ఈ ఆన్ లైన్ గేమ్ ల వాసన కూడా తమ పిల్లల దరిచేరకుండా ప్రతి ఒక్క విద్యార్థుల తల్లిదండ్రులు జాగ్రత్త వ్యవహరించాలి.అప్పుడే విద్యార్థులు ఈ ఆన్ లైన్ గేమ్ ల బారిన పడకుండా తమ అమూల్యమైన జీవితాలను బహు చక్కగా చక్కదిద్దుకుంటారు!

# బిజినెస్

## భారతదేశంలో తక్షణ వాణిజ్య డార్క్ స్టోర్స్ విస్తరణ



సావిల్స్ ఇండియా నివేదిక ప్రకారం, తక్షణ వాణిజ్య సేవల వేగవంతమైన వృద్ధి మరియు నిమిషాల్లో సరుకుల పంపిణీపై వినియోగదారుల ఆశల కారణంగా భారతదేశంలో చీకటి దుకాణాల సంఖ్య రెండువేల ఐదు వందలకుపైగా చేరి, రెండువేల ముప్పై సంవత్సరానికి మూడు రెట్లు పెరిగి సుమారు ఏడువేల ఐదు వందలకు చేరనుంది. ప్రధాన నగరాలు ఎక్కువ భాగాన్ని ఆక్రమిస్తుండగా, మధ్యస్థ మరియు చిన్న నగరాల్లో కూడా వేగంగా విస్తరణ జరుగుతోంది. ఢిల్లీ పరిసర ప్రాంతాలు, బెంగళూరు, ముంబై, చెన్నై వంటి నగరాలు ముందంజలో ఉండగా, భవిష్యత్తులో ఉపనగరాలు మరియు చిన్న పట్టణాలు ముఖ్యమైన అవకాశాల కేంద్రాలుగా మారనున్నాయి. సక్రమంగా వ్యవస్థీకృత సంస్థల కొరత ఉన్న ఈ రంగంలో నిర్మాణకర్తలు మరియు పెట్టుబడిదారులకు ముందస్తు అవకాశాలు విస్తృతంగా కనిపిస్తున్నాయి.అంతేకాకుండా, ఆన్‌లైన్ రిటైల్ అపూర్వమైన వేగంతో అభివృద్ధి చెందుతోంది, దీనికి కారణం పెరుగుతున్న ఇంటర్నెట్ వ్యాప్తి మరియు ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌ల విస్తృత స్వీకరణ. క్యూ-కామర్స్ మరియు త్వరిత, జస్ట్-ఇన్-టైమ్ డెలివరీ సేవలు ఒక ప్రమాణంగా మారుతున్నాయి, సమర్థవంతమైన చివరి-మైల్ మౌలిక సదుపాయాల కోసం బలమైన అవసరాన్ని సృష్టిస్తున్నాయి. 2030 నాటికి డార్క్ స్టోర్‌లు ది3 ఎక్స్ పెరుగుతాయని అంచనా వేయబడినందున, వీటికి సమ-ర్థవంతమైన లేఅవుట్‌లు, ఉష్ణోగ్రత-నియంత్రిత నిల్వ మరియు ఆటోమేషన్-రెడీ సౌకర్యాలతో సహా ప్రత్యేక డిజైన్ మరియు మౌలిక సదుపాయాలు అవసరం. ఈ రంగంలో వ్యవస్థీకృత ఆటగాళ్లు లేకపోవడం వల్ల బిల్డర్లు మరియు పెట్టుబడిదారులు తమను తాము ప్రారంభ మూవర్స్‌గా స్థిరపరచుకోవడానికి అవకాశాలను సృష్టిస్తుంది.

## సిట్రోయెన్ విస్తరణతో సేవల జాలం బలోపేతం



భారతదేశంలో వినియోగదారులకు మెరుగైన చేరువ మరియు సేవా అనుభవం కల్పించాలనే లక్ష్యంతో సిట్రోయెన్ సంస్థ చెన్నైలో కొత్త మూడు విభాగాల విక్రయ-సేవా కేంద్రాన్ని ప్రారంభించి మొత్తం కేంద్రాల సంఖ్యను నూరు ఇరవై ఆరుకు పెంచింది. కొత్త వ్యూహం అమలుతో స్వల్ప కాలంలోనే గణనీయమైన వృద్ధి సాధించడమే కాకుండా, ప్రధాన నగరాలతో పాటు మధ్యస్థ మరియు చిన్న పట్టణాల్లోనూ తన ఉనికిని బలోపేతం చేస్తోంది. సేవా కేంద్రాల విస్తరణ, కొత్త భాగస్వామ్యాలు, ఆధునిక సాంకేతికతతో కూడిన సౌకర్యాల ద్వారా వినియోగదారులకు సమగ్ర అనుభవాన్ని అందించడమే లక్ష్యంగా సంస్థ ముందుకు సాగుతోంది. స్టెల్లాంటిస్ బ్రాండ్ హౌస్ కేవలం ఒక డీలర్‌షిప్ కంటే ఎక్కువ, ఇది ఒక సమగ్ర ఆటోమోటివ్ గమ్యస్థానం. ఇది అత్యాధునిక మౌలిక సదుపాయాలు, అధునాతన డయాగ్నస్టిక్స్‌తో సహా ఇంటరాక్టివ్ డిజిటల్ సాధనాలు మరియు పూర్తిగా అమర్చబడిన సేవా కేంద్రాన్ని అనుసంధానిస్తుంది. జీప్ మరియు సిట్రోయెన్ రెండింటి ద్వారా శిక్షణ పొందిన సిబ్బంది, వారి ప్రయాణంలోని ప్రతి దశలోనూ అసాధారణమైన ఉత్పత్తి జ్ఞానం మరియు మద్దతును అందించడంపై దృష్టి సారించారు.

## సూక్ష్మ వ్యాపారాలకు డిజిటల్ రుణ సౌలభ్యం

AXIS BANK

భారతదేశంలోని సూక్ష్మ మరియు చిన్న వ్యాపారాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అక్షిస్ బ్యాంక్ పూర్తిగా డిజిటల్ ఆధారిత నగదు ముందస్తు రుణాలను ప్రారంభించింది. ఈ పథకం ద్వారా భరోసా అవసరం లేకుండా తక్కువ మొత్తాల నుంచి పెద్ద మొత్తాల వరకు రుణాలు పొందే అవకాశం కల్పించి, వ్యాపార నగదు ప్రవాహానికి అనుగుణంగా రోజువారీ చెల్లింపుల విధానాన్ని ప్రవేశపెట్టింది. సాంప్రదాయ ఆర్థిక పత్రాలపై ఆధారపడకుండా నగదు లావాదేవీల విశ్లేషణతో అర్హత నిర్ణయించడం, వేగవంతమైన అనుమతి, సులభమైన చెల్లింపులు వంటి సౌకర్యాల ద్వారా వ్యాపారులకు నిరంతరంగా పని మూలధనం అందించడమే ఈ ప్రయత్నం లక్ష్యం.

## యమహా ఇండియా గ్రూప్‌కు నూతన చైర్మన్ నియామకం



యమహా మోటార్ ఇండియా గ్రూప్‌కు కొత్త చైర్మన్‌గా హాజిమే ఆటా నియమితులయ్యారని సంస్థ ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా వ్యూహాత్మక ప్రణాళికలు, కొత్త వ్యాపారాల అభివృద్ధి, డిజిటల్ మార్పు వంటి రంగాల్లో విశాల అనుభవం కలిగిన ఆయన, భారత మార్కెట్‌లో యమహా బ్రాండ్‌ను మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారించనున్నారు. యువ వినియోగదారుల ఆశయాలకు అనుగుణంగా నూతన ఆవిష్కరణలు, ప్రీమియం ఉత్పత్తులు, వినియోగదార కేంద్రిత విధానాలతో స్థిరమైన వృద్ధిని సాధించడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సామాజిక బాధ్యత నివేదిక విడుదల

HDFC BANK

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తన సామాజిక బాధ్యత కార్యక్రమాలపై తొలి వార్షిక నివేదికను విడుదల చేసి, పరివర్తన్ కార్యక్రమం ద్వారా దశాబ్ద కాలంలో సాధించిన సామాజిక ప్రభావాన్ని వెల్లడించింది. ఆర్థిక సంవత్సరం రెండువేల ఇరవై నాలుగు%-%ఇరవై ఐదులో వెయ్యి అరవై ఎనిమిది కోట్లకు పైగా వ్యయం చేయగా, ఇప్పటివరకు పది కోట్లు యాభై ఆరు లక్షల మందికి లబ్ధి చేకూరింది. గ్రామీణ అభివృద్ధి, విద్య ప్రోత్సాహం, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్యం, ఆర్థిక అవగాహన, సహజ వనరుల పరిరక్షణ వంటి రంగాల్లో దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో కార్యక్రమాలు అమలు చేస్తూ సమగ్ర మరియు స్థిరమైన అభివృద్ధికి బ్యాంక్ కట్టుబడి ఉందని ఈ నివేదిక స్పష్టం చేస్తోంది.

## సృష్టికర్తల ఆర్థిక వ్యవస్థ వినియోగ ధోరణులపై ప్రభావం



భారతదేశంలో సుమారు ఇరవై నుండి ఇరవై ఐదు లక్షల డిజిటల్ సృష్టికర్తలు వినియోగదారుల కొనుగోలు నిర్ణయాల్లో ముప్పై శాతానికి పైగా ప్రభావం చూపుతున్నారని తాజా అధ్యయనం వెల్లడిస్తోంది. దుస్తులు, సౌందర్య సాధనాలు, ఎలక్ట్రానిక్స్, నిత్యావసర వస్తువులు వంటి విభిన్న రంగాల్లో వినియోగదారులు ప్రకటనలకన్నా సృష్టికర్తల అభిప్రాయాలపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. విశ్వాసం, సముదాయ ఆధారిత పరిచయంతో ఈ వ్యవస్థ వేగంగా విస్తరిస్తూ, రాబోయే సంవత్సరాల్లో అపారమైన వ్యాపార అవకాశాలను సృష్టించనుంది. దీర్ఘకాలిక భాగస్వామ్యాలు, ఫలితాల ఆధారిత విధానాలు అవలంబించే సంస్థలే భవిష్యత్ వృద్ధిలో ముందంజలో నిలవనున్నాయి.

## స్టాక్ సూచీలు రెండ్రోజుల లాభానికి బ్రేక్



దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలు, నిఫ్టీ వీక్లీ ఎక్స్‌పైరీ వంటి కారణాల వల్ల రెండు రోజుల వరుస లాభాలు నిలిచాయి. ముఖ్యంగా ఐటీ రంగంలో అమ్మకాల ఒత్తిడి సూచీలను నెమ్మదిగా చేసింది. ఎఫ్ఎంసీజీ, మెటల్ రంగ షేర్లు సూచీలను మద్దతుగా నిలిపాయి.

సెన్సెక్స్ సూచీ ఉదయం లాభాల్లో ప్రారంభమై, రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొంది. ఇంట్రాడేలో సూచీ 85,342.99 నుండి 85,704.93 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి 42.64 పాయింట్ల నష్టంతో 85,524.84 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సూచీ 4.75 పాయింట్ల నష్టంతో 26,177.15 వద్ద ముగిసింది.సెన్సెక్స్ 30లో ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్, అదానీ పోర్ట్స్, సన్‌ఫార్మా, టెక్ మహీంద్రా ప్రధానంగా నష్టపోయాయి. ఐటీసీ, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా స్టీల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎన్టీపీసీ షేర్లు లాభపడ్డాయి. ఈ మిశ్రమ పరిస్థితి సూచీలకు తేడా చూపింది.అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ధర 62.18 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్సు 4,486.48 వద్ద ట్రేడవుతోంది. రూపాయ్ విలువ డాలర్‌తో 89.66 వద్ద ఉంది. ఈ స్థిరమైన పరిస్థితులు రాబోయే వాణిజ్య దశలపై ప్రభావం చూపవచ్చు.

దేశీయ స్టాక్ మార్కెట్ ఈరోజు ఫ్లాట్‌గా ముగిసింది, రెండు రోజులు వరుస లాభాలకు బ్రేక్ పడింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలు సూచీలపై నెమ్మదిగా ప్రభావం చూపాయి.

అమెరికా, యూరోప్, ఆసియా మార్కెట్ల ఆర్థిక ఫలితాలు, కేంద్ర ప్రభుత్వ విధానాలు, ఆర్బీఐ నిర్ణయాలు ఇండియన్ మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నాయి.

దీనివల్ల ట్రేడర్లు, ఇన్వెస్టర్లు సావధానంగా వ్యవహరిస్తున్నారు.

ఈరోజు ఐటి రంగం అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంది. ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టపోయాయి. ఫార్మా రంగం సన్‌ఫార్మా, ఇతర హెల్త్‌కేర్ షేర్లకు మిశ్రమ ప్రభావం ఉండగా, హెచ్‌డీఎఫ్‌సీ, టాటా స్టీల్, ఐటీసీ, అల్ట్రాటెక్ సిమెంట్ లాభంలో నిలిచాయి. ఫాస్ట్ మూవ్‌మెంట్ మరియు వినియోగదారుల వినియోగంపై ఆధారపడి ఈ రంగాల ప్రదర్శన లోతుగా మారుతుంది.

విదేశీ నిధులు కొంతమేర అమ్మకాలు చేసినందున సూచీలపై నెమ్మదిగా ఒత్తిడి ఏర్పడింది. రూపాయి డాలర్‌కు 89.66 వద్ద ఉండటం ఎగుమతిదారుల వ్యాపారానికి ప్రభావం చూపింది.

ఈ మారకం విలువ మార్పులు ఇన్వెస్టర్ల సెంటిమెంట్, ట్రేడింగ్ నిర్ణయాలపై ప్రభావం చూపవచ్చు. అలాగే, ఎఫ్ఐఐ ఫ్లోస్ ట్రెండ్స్ ఆధారంగా సూచీలు భవిష్యత్‌లో కూడా స్థిరమైన లేదా స్వల్ప మార్పులను చూపే అవకాశం ఉంది. వచ్చే వారాలు, నెలల్లో సూచీలు కొత్త ట్రెండ్స్‌ను సూచించే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వం, ఆర్బీఐ విధానాలు, మదుపు ప్రేరణలపై మార్కెట్ దృష్టి పెట్టింది. ట్రేడర్లు, మదుపర్లు ప్రాధాన్యత ఉన్న షేర్లపై దృష్టి పెట్టి, డైవర్సిఫికేషన్ ద్వారా రిస్క్ తగ్గించుకోవడం అవసరం. అంతేకాక, ఇంట్రాడే ట్రేడింగ్, ఎస్ఐపి, మ్యూచువల్ ఫండ్స్ ఫ్లోస్ వంటి అంశాలు కూడా సూచీల స్థిరత్వానికి కీలకంగా ఉంటాయి.

## రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ 2025 ముగింపు, రుణ రహిత వృద్ధి



2025లో స్థిరమైన ప్రదర్శన.రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ 2025లో నీరు, చెత్తనిర్వహణ, ఇండస్ట్రియల్ పార్కులు, అర్బన్ బిల్డింగ్స్ వంటి విభాగాల్లో నిరంతర ప్రదర్శనను సాధించింది. కంపెనీ సులభమైన, పెద్ద ప్రాజెక్టులపై దృష్టి పెట్టి, ఫ్రాగ్మెంటేషన్ తగ్గిస్తూ, సమయానికి పూర్తి చేసే విధానాలను చేపట్టింది. ఈ విధానం 1,000 కోట్ల నుంచి 2,000 కోట్ల రూపాయల మధ్య ప్రాజెక్టులపై మరింత నియంత్రణను కల్పిస్తుంది.

ఆపరేషన్ మరియు కమిషనింగ్ దృక్పథం.రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుల కమిషనింగ్‌ను నియంత్రిత మార్గంలో నిర్వహిస్తోంది. సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు మరియు నీటి వ్యవస్థలలో నిర్మాణం ముగిసిన తరువాత, ఆపరేషనల్ బాధ్యతలను పూర్తి చేసేందుకు కంపెనీ ప్రత్యేక దృష్టి సారిస్తుంది. 15-20 సంవత్సరాల వాడకం కోసం ప్రాజెక్టులను డిజైన్ చేయడం, పరికరాల ఎంపిక, కమిషనింగ్ ప్రమాణాలను సమగ్రంగా పరిగణిస్తుంది. రుణ రహిత స్థితి మరియు మూలధన పునర్నిర్మాణం.కంపెనీ స్వతంత్ర రుణ రహితంగా ఉంది. ప్రాజెక్ట్-స్పెసిఫిక్ అప్పులు మాత్రమే ఉన్నాయి.

కాపిటల్ రీసైక్లింగ్, ఆస్తుల ఆధారిత మోనటైజేషన్ ద్వారా ఆర్థిక తార్కికతను పెంచుతోంది. హామ్ మోడల్‌లో కొత్త ఆర్డర్లు పొందడం ద్వారా రాంకీ భవిష్యత్ వృద్ధి, స్థిరమైన నగదు ప్రవాహాన్ని మరింత బలోపేతం చేస్తోంది.క్యూ2ఆర్థిక సంవత్సరం 26లో ఆగస్టు-సెప్టెంబర్ త్రైమాసికంలో ₹4,716 మిలియన్ల సంపూర్ణ ఆదాయం, ₹1,420 మిలియన్ల ఇబిఐటిడిఎ, ₹778 మిలియన్ల పిఎటి సాధించింది. ఆర్థిక సంవత్సరం26లో 25-30% ఆదాయం వృద్ధి, 22-23% ఇబిఐటిడిఎ, 13-15% పిఎటి సాధించే లక్ష్యాన్ని కంపెనీ పెట్టింది. 5 సంవత్సరాలలో 5 రెట్లు వృద్ధి సాధించేందుకు కంపెనీ కొత్త ప్రాజెక్టుల నిష్పత్తిని ఎగ్జిక్యూషన్‌కి మార్చే ప్రణాళికను అమలు చేస్తోంది.

## హైదరాబాదు, వరంగల్‌లో ప్రత్యేక ఇంటర్నెట్ ఆఫర్లు

ACT FIBERNET

హైదరాబాదు మరియు వరంగల్ నగరాల్లో ఇంటర్నెట్ సేవలను మరింత చేరువ చేయడానికి ఏసీటీ ఫైబర్‌నెట్ కొత్త ఆఫర్లను ప్రారంభించింది. వినియోగదారులు ₹549/మాసపు ప్రారంభ ధరతో ప్రత్యేక డిస్కౌంట్లు పొందవచ్చు. దీన్ని ముఖ్యంగా ఇంట్లో మరియు వ్యాపారాల్లో ఎయి-పవర్డ్ స్మార్ట్ వై-ఫై ఉపయోగించుకునే వారికి రూపొందించారు.ఈ ఆఫర్లలో 50 ఎంబిపిఎస్ మరియు 100 ఎంబిపిఎస్ కోసం 6 నెలల ప్లాన్లపై 5% తగ్గింపు, 12 నెలల ప్లాన్లపై 10% తగ్గింపు, మరియు 200 ఎంబిపిఎస్ పైగా ప్లాన్లపై 12 నెలల కోసం 5% తగ్గింపు లభిస్తుంది. దీని ద్వారా వినియోగదారులు పొడిగిన కాలపరిమితి ఉన్న ప్లాన్లపై ప్రత్యేక లాభాలు పొందగలరు.ఏసీటీ ఫైబర్‌నెట్ యొక్క ఏఐ-పవర్డ్ స్మార్ట్ వై-ఫై ఇంటెలిజెంట్ బ్యాండ్‌విడ్ మేనేజ్‌మెంట్, విస్తృత కవరేజీ, మరియు అనేక పరికరాలపై సజావుగా కనెక్టివిటీ అందిస్తుంది. దీని ద్వారా ఇంట్లో మరియు వ్యాపారాల్లో వినియోగదారులు సమ-ర్థవంతమైన మరియు నమ్మదగిన ఇంటర్నెట్ అనుభవాన్ని పొందగలరు.హెడ్ ఆఫ్ మార్కెటింగ్ రవి కార్తీక్ ప్రకారం, ఈ ప్రత్యేక ఆఫర్లు వినియోగదారులకు స్మార్ట్ ఇంటర్నెట్ అనుభవాన్ని అందించడం మరియు హైదరాబాదు, వరంగల్‌లో ఫెస్టివ్ సీజన్‌లో ఇంటర్నెట్ ద్వారా ఆనందాన్ని పంచడం లక్ష్యంగా ఉన్నాయి. ఏసీటీ ఫైబర్‌నెట్ భారతదేశంలో పెద్ద ఐఎస్పిలులో ఒకటిగా నిలిచింది మరియు విస్తృత రేంజ్‌లో వినియోగదారులకు సేవలు అందిస్తోంది.

## భారత్‌లో 2025 ఉద్యోగ వ్యూహాలు మరియు మహిళా పాలన



2025 లో భారత్‌లో ఉద్యోగ మార్కెట్ స్థిరమైన వృద్ధిని చూపింది. అప్నా.కో "ఇండియా అట్ వర్క్ 2025" నివేదిక ప్రకారం, 9 కోట్లు పైగా ఉద్యోగ దరఖాస్తులు నమోదు అయ్యాయి, ఇది గత సంవత్సరం కంటే 29% ఎక్కువ. మహిళలు మరియు యువత మధ్య ఉద్యోగానికి రుణిత వృద్ధి ప్రధాన కారణం, టియర్ 1, 2, 3 నగరాలలో సేవా రంగంలో భర్తీ పెరుగుదల చోటు చేసుకుంది.

మహిళల దరఖాస్తులు 3.8 కోట్లు పైగా నమోదయ్యాయి, 36% వృద్ధి సాధించింది. నూతన ఉద్యోగార్థులు 2.2 కోట్లు దరఖాస్తులు చేశారు, 10% పెరుగుదలతో, ప్రధానంగా పరిపక్వతా సేవా ఉద్యోగాల్లో ఆసక్తి చూపారు. సీనియర్ మరియు నాయకత్వ స్థానాల కోసం మహిళల దరఖాస్తులు 35% పెరిగాయి, దీని ద్వారా భవిష్యత్తు నాయకత్వానికి దోహదం అయ్యింది.

స్వల్ప, మధ్య స్థాయి వ్యాపారాలు 10 లక్షల ఉద్యోగాలను ప్రకటించాయి, ప్రధాన నగరాలు కాకుండా టియర్ 2, 3 నగరాలలో విస్తరణ కనిపించింది. పెద్ద కంపెనీలు 4 లక్షల ఉద్యోగాలు ప్రకటించాయి, బిఎఫ్ఎస్ఐ, లాజిస్టిక్స్, ఆరోగ్య, రిటైల్ మరియు సాంకేతిక సేవలలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా లభించాయి.

ఏఐ ఆధారిత ఇంటర్వ్యూ సదస్సులు 73 లక్షలుగా నిర్వహించబడ్డాయి, 1.9 కోట్లు నిమిషాలు నమోదయ్యాయి.

ఏఐ సాధనాలు ఉద్యోగార్థులకు సిద్ధతలో, కంపెనీలకు ఎంపికలో సమయం మించిన మానవ ప్రయత్నం తగ్గించాయి. ఫ్రెషర్స్, మహిళలు మరియు టియర్ 2, 3 నగరాల అభ్యర్థులు ఈ టూల్స్ ఎక్కువగా ఉపయోగించారు, దీని ద్వారా ఉద్యోగ భర్తీ ప్రక్రియ మరింత సమ-ర్థవంతంగా మారింది.

## జీ ప్రదర్శిస్తుంది జీ ఇమర్స్ కొత్త బ్రాండ్ ఐపిలు



జీ ఎంటర్‌టైన్‌మెంట్ జీ ఇమర్స్ అనే కొత్త విభాగాన్ని ప్రారంభించింది, ఇది ఇంటిగ్రేటెడ్, వేదికలపై పరిమితి లేకుండా బ్రాండ్ ఇంటలెక్ట్చువల్ ప్రాపర్టీస్ (ఐపి) సృష్టించడంపై దృష్టి సారిస్తుంది. దీని ద్వారా లంబ్ మరియు షార్ట్ ఫార్మాట్లలో, డిజిటల్ ఫస్ట్ కథనాలు, ప్రాంతీయ కథనాలు, మరియు టెలివిజన్, సోషల్, యూట్యూబ్, ఆన్-గ్రౌండ్ అనుభవాలపై కంటెంట్ తయారు చేయబడుతుంది.

ఈ కొత్త విభాగం ద్వారా ప్రేక్షకులు కేవలం వీక్షకులు కాకుండా, కథల్లో భాగంగా, సంస్కృతిక చర్చల్లో చురుకుగా పాల్గొనగలుగుతారు. చేర్చడం (అంతర్గత భాగస్వామ్యం) ఆధారంగా బ్రాండ్లు తమ కథనాలను వినియోగదారులతో పంచుకునే అవకాశాన్ని పొందుతాయి, ఇది ఇప్పటి వరకు కేవలం ఎంగేజ్‌మెంట్ లేదా అనుభవానికి మించిపోయింది.జీ ఇమర్స్ బ్రాండ్లకు కథలను కలిసి సృష్టించే అవకాశాన్ని ఇస్తుంది, ఇది విభిన్న వేదికలపై సజావుగా ప్రసారం అవుతుంది. ఫ్రేమ్‌వర్క్ ద్వారా సినిమాలు, యువకుల కంటెంట్, ఇన్‌ఫ్లూయెన్సర్స్ మరియు డిజిటల్ కథనాలను కలపడం ద్వారా సాంస్కృతికంగా సంబంధిత ఐపి రూపొందించబడతాయి.

విభాగాన్ని రాజ్ శ్రీవాస్తవ్ నేతృత్వంలో నడుపుతారు, జీ డిజిటల్ మరియు ట్రేడ్ మార్కెటింగ్ లోని అనుభవంతో. జీ ఇమర్స్ ద్వారా బ్రాండ్లు కథలను కేవలం చూడటానికి కాకుండా, వినియోగదారులు వాటిని అంగీకరించి, వాటిలో భాగంగా అనుభవించగలుగుతారు, అంటే కథ చెప్పడం ఒక వ్యక్తిగత అనుభవం కాకుండా, పంచుకునే అనుభవంగా మారుతుంది.

## వెదంత రైతు ఆధారిత వ్యవసాయ ఆర్థికసహాయం



వెదంత లిమిటెడ్ 50,000 కి పైగా రైతులను వ్యవసాయ ఆధారిత వ్యవస్థల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేస్తోంది. దీని ద్వారా రైతులు కేవలం జీవనాధారానికి పరిమితమ కాకుండా, స్వయం నిర్ణయం తీసుకునే, వ్యాపార-సంచలనాత్మక జీవనశైలిని అనుసరించగలుగుతారు. ఆర్థిక సంవత్సరం 2024-25 లో ఈ కార్యక్రమాలు దాదాపు ₹14 కోట్ల ఆదాయం సృష్టించాయి.

కంపెనీ ప్రధానంగా రైతు సొంత సంస్థల సృష్టి, వ్యవసాయ పద్ధతుల మరింత సమూహీకరణ, మరియు మార్కెట్-లింక్డ్ వ్యవస్థల రూపకల్పనపై దృష్టి పెట్టింది. హైదరాబాద్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో రైతులు పశు పాలన, పాల ఉత్పత్తులు, మరియు విలువ చేర్చిన వ్యవసాయ పరిశ్రమల్లో పాల్గొని సగటున 10% ఆదాయ వృద్ధి, మరియు పంటల పంటల 25% వరకు పెరుగుదల సాధించారు.

వివిధ, పర్యావరణ-సహన శక్తిగల జీవనోపాధులు కూడా వెదంత మద్దతు ఇస్తోంది. పాల ఉత్పత్తులు, తోటపంటలు, ఆయిల్‌సీడ్స్ వంటి రంగాల్లో రైతులు విస్తరించగలుగుతున్నారు. స్మార్ట్ వ్యవసాయ పద్ధతులు, సౌర-శక్తితో నడిచే నీటి వ్యవస్థలు, వాతావరణ అంచనాలు మరియు కుప్పల పర్యవేక్షణ ద్వారా పంటల స్థిరత్వం మరియు నీటి సంరక్షణను పెంచుతున్నారు.

మహిళలు మరియు యువత రైతు సంఘాల నాయకత్వంలో కేంద్రీకృతంగా పాల్గొంటున్నారు. వృత్తి, సామాజిక, మరియు సాంకేతిక శిక్షణల ద్వారా యువత భవిష్యత్తు వ్యవస్థల స్థిరత్వానికి దోహదం చేస్తున్నారు. వృత్తి-, వ్యవసాయ-, మరియు పశుపాలన మార్గాలను కలిపి, వెదంత-సమ్మిళిత ఆర్థిక వృద్ధి మరియు గ్రామీణ సమాజాల బలోపేతానికి మోడల్‌ను సృష్టిస్తోంది.

## క్రిస్మస్ కోసం కాలిఫోర్నియా బాదం ప్రత్యేక అనుభవం




క్రిస్మస్ సీజన్ ఉత్సాహం, కుటుంబసమయం మరియు ఆనందాన్ని తెస్తుంది. ఈ సమయాన్ని మరింత ప్రత్యేకం చేయడానికి కాలిఫోర్నియా బాదాలను ఉపయోగించడం మంచి ఆలోచన. ఇవి 15 ముఖ్య పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి, హృదయ ఆరోగ్యం, శక్తి వృద్ధి, మరియు ఆకలిని నియంత్రించడంలో సహాయపడతాయి. ఈ నెలలో పండుగలు, వేడుకలు మరియు ప్రయాణాలతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం బాదాలు ఉపయోగకరంగా ఉంటాయి.ఇవి మొత్తం, కత్తిరించి లేదా రాయించి వంటకాల్లో రుచిని మరియు పదార్థాన్ని పెంచుతాయి. ఫ్రూట్ కేక్స్, కుకీస్, భారతీయ మిఠాయిలు, ఆధునిక బేక్డ్ ట్రీట్స్ మరియు డిన్నర్ వంటకాల్లో బాదాలు చేర్చడం సులభం. కొంతమంది కుటుంబాలు బ్రేక్‌ఫాస్ట్‌లో కూడా బాదాలను ఉపయోగించడం ద్వారా ఆరోగ్యకరమైన ప్రారంభం పొందుతున్నారు.క్రిస్మస్ గిఫ్టింగ్‌లో కూడా కాలిఫోర్నియా బాదాలు ప్రీమియం మరియు ఆలోచనాత్మక ఎంపిక. హాంపర్స్, హోమ్‌మేడ్ బాదం ట్రీట్స్ ద్వారా ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన మరియు సీజనల్ ఉత్సాహాన్ని పంచవచ్చు. ఈ బాదాలు కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు సహచరులకు బహుమతిగా ఇవ్వడం సౌకర్యవంతంగా మరియు విలువైన అనుభవాన్ని ఇస్తాయి.

## హ్యుందాయ్ ఐసీసీతో గ్లోబల్ భాగస్వామ్యం



హ్యుందాయ్ మోటార్ సంస్థ అంతర్జాతీయ క్రికెట్ మండలితో భాగస్వామ్యం కుదుర్చుకుని రెండువేల ఇరవై ఆరు నుండి రెండువేల ఇరవై ఏడు వరకు జరిగే పురుషులు మరియు మహిళల ప్రధాన క్రికెట్ టోర్నమెంట్‌లకు ప్రధాన భాగస్వామిగా వ్యవహరించనుంది. ఈ ఒప్పందంతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది క్రికెట్ అభిమానులతో బ్రాండ్ అనుసంధానాన్ని మరింత బలోపేతం చేయడం, మైదానంలోనూ డిజిటల్ వేదికలపైనా వినూత్న అభిమాన అనుభవాలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యంగా భారతదేశంలాంటి క్రికెట్ ప్రధానమైన మార్కెట్లలో హ్యుందాయ్ ఉనికిని మరింత బలపరుస్తూ, క్రీడల ద్వారా వినియోగదారులతో దీర్ఘకాలిక సంబంధాలను నిర్మించాలనే గ్లోబల్ వ్యూహానికి ఇది అనుగుణంగా ఉంది.

## భవిష్యత్ పట్టణ విస్తరణలో నాణ్యమైన గృహాల పోటీ

BCG

భారతదేశంలో వచ్చే రెండు దశాబ్దాల్లో రెండు వందల నుండి రెండు వందల యాభై మిలియన్ల మంది పట్టణాలవైపు కదలడంతో గృహ అవసరాలు భారీగా మారనున్నాయి. ఇది కేవలం ఇళ్ల సంఖ్య పెంచడమే కాకుండా, మెరుగైన వెలుతురు, గాలి, పచ్చని ప్రాంతాలు, భద్రత, రవాణా సౌకర్యాలు, ఉపాధికి సమీపం వంటి నాణ్యత అంశాలపై ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తోంది. ప్రధాన నగరాలకే పరిమితం కాకుండా మధ్యస్థ మరియు చిన్న పట్టణాల్లో కొత్త అవకాశాలు ఏర్పడుతూ, సమగ్ర ప్రణాళికలు, నియంత్రణలు, పారదర్శకత అవసరం మరింత పెరుగుతోంది. దీర్ఘకాలిక జీవన సౌలభ్యం, స్థిరత్వం, అందుబాటు ధరలపై దృష్టి పెట్టే అభివృద్ధిదారులు మరియు విధాన నిర్ణేతలే రాబోయే పట్టణీకరణ తరంగంలో విజయాన్ని సాధించగలరని విశ్లేషణ స్పష్టం చేస్తోంది.

## డెకాథ్లాన్-ప్లేయో భాగస్వామ్యంతో క్రీడలకు ప్రాముఖ్యం



డెకాథ్లాన్ ఇండియా, ప్లేయోతో భాగస్వామ్యం కుదుర్చుకుని "అన్ని కోసం క్రీడలు" లక్ష్యాన్ని మరింత బలోపేతం చేసింది. ఈ ఒప్పందంతో దేశవ్యాప్తంగా 5 మిలియన్లకు పైగా వినియోగదారులు నమ్మకమైన, అద్దె ధరల్లో క్రీడా వేదికలకు సులభంగా ప్రాప్తి పొందగలరు. 36 డెకాథ్లాన్ ప్లేగ్రౌండ్లు ప్లేయో యాప్‌లో లభించగా, వినియోగదారులు ముందస్తుగా బుకింగ్ చేసుకుని ఫుట్‌బాల్, క్రికెట్, బాస్కెట్‌బాల్, పేడెల్, యోగా వంటి అనేక క్రీడలలో పాల్గొనవచ్చు. ఈ భాగస్వామ్యం క్రీడా ఆత్మవిశ్వాసం, ఆరోగ్యం మరియు సామాజిక అనుసంధానాన్ని పెంపొందిస్తూ, వినియోగదారులకు క్రీడలను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవడానికి సులభతరం చేస్తుంది.

## టాటా.ఈవీ 2.5 లక్షల ఎలక్ట్రిక్ విజయాలు

TATA ev 250k — & beyond

టాటా మోటార్స్ భారతీయ ఎలక్ట్రిక్ వాహన మార్కెట్‌లో ప్రముఖ స్థానం సాధించింది, 2.5 లక్షల టాటా.ఈవీ వాహనాలు రోడ్లపై నడుస్తున్నాయి. నెక్సన్.ఈవీ 1,00,000 సంచిత విక్రయాలను దాటిన మొదటి వాహనం అవగా, టాటా.ఈవీ వినియోగదారులు 1,000 కంటే ఎక్కువ పట్టణాల్లో విస్తరించి, 84% వాటిని ప్రధాన వాహనంగా ఉపయోగిస్తున్నారు. టాటా.ఈవీ వాహనాలు 12 బిలియన్ కి.మీ. ప్రయాణించి 1.7 మిలియన్ టన్నుల కార్బన్ ఉత్సర్జన తగ్గించాయి. టాటా.ఈవీ పోర్ట్‌ఫోలియోలో టియాగో.ఈవీ, పంచ్.ఈవీ, నెక్సన్.ఈవీ, కర్వ్ఈవీ, హారియర్.ఈవీ ఉన్నాయి,సివై26 లో సియేరా.ఈవీ, కొత్త పంచ్.ఈవీ, అవిన్యా లాంచ్‌లు ప్లాన్ అయ్యాయి. 2030 వరకు 1 మిలియన్ చార్జింగ్ పాయింట్లు, 1,500 ప్రత్యేక ఈవీ సర్వీస్ బేస్‌లు, స్థానిక హెచ్‌వి బ్యాటరీ ఉత్పత్తి వంటి తతంగమైన పర్యావరణం మరియు సేవలతో, టాటా.ఈవీ భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల విస్తరణను ముందడుగు వేస్తోంది.

## గుంటూరు ఇన్‌స్టామార్ట్ 2025 విశ్లేషణ




2025లో గుంటూరు ఇన్‌స్టామార్ట్ వినియోగదారులు వేగవంతమైన, జీవనశైలి కేంద్రిత షాపింగ్‌ను ప్రదర్శించారు. ఆటలు 901%, ఎలక్ట్రానిక్స్ 557%, బొమ్మలు 634% సంవత్సరానికి పెరిగాయి, పట్టణంలో ఫిట్‌నెస్, టెక్నో-కేంద్రీకృత కుటుంబ జీవనశైలిని సూచిస్తూ. గుంటూరు ఇన్‌స్టామార్ట్‌లో అతి పెద్ద వినియోగదారు ₹4.38 లక్షలు 24కె గోల్డ్ కాయిన్లపై ఖర్చు చేసి, పెద్ద బడ్జెట్, ప్రణాళికాబద్ధమైన కొనుగోళ్లపై నమ్మకాన్ని చూపించాడు. నగరంలో అతి ఎక్కువగా ఆర్డర్ చేసినవి ముద్దటి స్నాక్స్, తీరా కూరగాయలు, పానీర్ స్టాపుల్స్, మరియు ప్రత్యేక స్థానిక ఉత్పత్తులు.ఐసిసి ఫైనల్స్ సమయంలో ఆర్డర్లు 1.9ఎక్స్ పెరిగి, స్పోర్ట్స్ ఫ్రీక్వెన్సీని ప్రదర్శించాయి. ఇన్‌స్టామార్ట్ 128ం నగరాల్లో 10 నిమిషాల్లో హైజీన్స్, గ్రోసరీ, ఎలక్ట్రానిక్స్ వంటి వస్తువులను అందిస్తూ, భారతీయుల రోజువారీ జీవనశైలిని సులభతరం చేస్తోంది.

## వాగన్‌ఆర్ 35 లక్షల తయారీ మైలురాయి




మారుతి సుజుకి వాగన్‌ఆర్ 2025లో 35 లక్షల యూనిట్ల ఉత్పత్తిని దాటింది, ఇది మూడు తరం వాహనాలను కవర్ చేస్తుంది. 1999లో భారతదేశంలో ప్రవేశించిన వాగన్‌ఆర్, విస్తృత అంతర్గత స్థలాలు, ఫ్యూయల్ సామర్థ్యం మరియు ఐకానిక్ 'టాల్-బాయ్' డిజైన్‌తో వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించింది. గుర్గావ్ మరియు మనేసర్ ఫ్యాక్టరీల్లో తయారు అయ్యే వాహనం, సుజుకి బ్రాండ్ ప్రేమను నిరంతరం కొనసాగిస్తూ, ప్రపంచవ్యాప్తంగా 75కి పైగా దేశాల్లో అమ్మకాలను సాధించింది. ఈ మైలురాయి వాహనానికి భారతదేశంలో మరియు అంతర్జాతీయ స్థాయిలో విశ్వసనీయతను సూచిస్తుంది.

## హెచ్‌సిఎల్ సాఫ్ట్‌వేర్ విశ్లేషణ సామర్థ్యాల విస్తరణ

HCLSoftware | JASPERSOFT

హెచ్‌సిఎల్ టెక్‌కు చెందిన హెచ్‌సిఎల్ సాఫ్ట్‌వేర్ సంస్థ డేటా మరియు కృత్రిమ మేధస్సు విభాగాన్ని మరింత బలోపేతం చేయడానికి జాస్పర్‌సాఫ్ట్‌ను కొనుగోలు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ కొనుగోలు ద్వారా సంస్థకు అంతర్గత విశ్లేషణలు, ఖచ్చితమైన నివేదికలు, దృశ్య రూపకల్పన సామర్థ్యాలు పెరిగి, వినియోగదారులకు సమగ్ర డేటా నిర్వహణ అనుభవం లభించనుంది. ముఖ్యంగా నియంత్రిత రంగాల్లో విశ్వసనీయమైన నివేదికల అవసరాన్ని తీర్చడంలో ఇది కీలక పాత్ర పోషించనుంది. కృత్రిమ మేధస్సు ఆధారిత విశ్లేషణలను వినియోగదారుల అనువర్తనాల్లో సులభంగా సమీకరించడం ద్వారా భవిష్యత్ వ్యాపార నిర్ణయాలకు ఇది దోహదం చేయను

## విజయవాడ ఇంస్టామార్ట్ 2025 షాపింగ్ ట్రెండ్




2025 లో విజయవాడలో ఇంస్టామార్ట్ ద్వారా క్విక్ కామర్స్ విప్లవం చోటు చేసుకుంది, ఈ నగరం కేవలం దైనందిన సరుకులకే కాకుండా ప్రీమియం జీవనశైలి ఉత్పత్తులకూ ఆసక్తి చూపుతోంది. బ్యాగులు, ఆక్సెసరీస్ +538%, స్పోర్ట్స్ & ఫిట్‌నెస్ ం495%, జ్యువెలరీ & హెర్ ఆక్సెసరీస్ +330% వృద్ధి, టాయ్స్ +245%, ఎలక్ట్రానిక్స్ ం223% సంవత్సరానికి పెరిగాయి. స్థానిక రుచులు, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు, పండుగ సందర్భంగా భోగము, మోర్నింగ్ రష్‌లో దైనందిన కాండులు, మరియుజీవనశైలి, వ్యక్తిగత సంరక్షణ, ఎలక్ట్రానిక్స్, ఫిట్‌నెస్ గేర్ వంటి ప్రీమియం షాపింగ్ మిశ్రమం ద్వారా విజయవాడ వినియోగదారులు ₹3.62 లక్షల వరకు ఖర్చు చేసి, సౌలభ్యం మరియు జీవనశైలి ఉత్పత్తుల కోసం ఇంస్టామార్ట్ను ప్రధానంగా ఉపయోగించారు.

# బంగ్లాదేశ్‌లో హింసపై ఐరాస ఆందోళన

● పౌరుల భద్రతపై స్పందించిన ఐరాస చీఫ్ గుటెరస్ ● ఐరాస మానవ హక్కుల కమిషనర్‌ని కదిలించిన - హాదీ మృతి



వాషింగ్టన్ : బంగ్లాదేశ్లో నెలకొన్న హింస, మైనార్టీ వ్యక్తిని కొట్టి చంపడంపై ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోని ప్రతి పౌరుడి భద్రతను ప్రభుత్వం కాపాడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్లో జరుగుతున్న ఆందోళనలపై గుటెరస్ చేసిన కామెంట్స్ను ఆయన ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ మీడియాకు వెల్లడించారు.

'బంగ్లాదేశ్లో ఇటీవల జరిగిన హింస్మాతక ఘటనలపై మేం ఆందోళన చెందుతున్నాం. అంతేకాకుండా మైనార్టీలపై జరుగుతున్న దాడులు గురించి కూడా విన్నాం. బంగ్లాదేశ్ లేదా ఇతర ఏ దేశంలో అయినా సరే మైనార్టీలు సురక్షితంగా ఉన్నామనే భావన కలిగి ఉండాలి. దేశంలోని ప్రతి పౌరుడి భద్రతను ప్రభుత్వం కాపాడుతుందని మేము విశ్వసిస్తున్నాం' అని దుజారిక్ అన్నారు.

**హాదీ మృతిపై నిష్పక్షపాత దర్యాప్తు జరగాలి :** యూఎన్ మానవ హక్కుల కమిషనర్ మరోవైపు విద్యార్థి నాయకుడు షరీఫ్ ఉస్మాన్ బిన్ హాదీ హత్యపై ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిషనర్ వోల్కర్ టర్క్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రతీకారం, ప్రతిఘటన హింసను మరింత పెంచుతాయని అన్నారు. అవి విభేదాలను మరింత పెంచి, అందరి హక్కులను దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. హాది హత్యకు కారణమైన దాడిపై త్వరిత, నిష్పక్షపాత, పారదర్శక దర్యాప్తు జరిపించాలని తెలిపారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి బంగ్లాదేశ్ అధికారులను కోరారు. ప్రతి ఒక్కరూ హింసకు దూరంగా ఉండి శాంతిని పాటించాలని పిలుపునిచ్చారు. అలాగే పార్లమెంట్ ఎన్నికలు వేళ ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ అవసరమని వోల్కర్ టర్క్ అన్నారు. ప్రజలు భయం లేకుండా ప్రజాజీవితంలో పాల్గొనడానికి అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరచే వాతావరణం అత్యంత కీలకమని తెలిపారు. అలాగే, ఈ క్లిష్ట సమయంలో వ్యక్తిగత స్వేచ్ఛ, శాంతియుత నిరసన హక్కు, పత్రికా స్వేచ్ఛ, జర్నలిస్టుల భద్రతను కాపాడాలని ఆయన అధికారులను కోరారు. ఈ సమయంలో హింస మరింత పెరగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**భారత్కు వీసా సేవల్ని నిలిపివేసిన బంగ్లా**

మరోవైపు బంగ్లాదేశ్లోని ఛత్తోగ్రాంలో ఉన్న తన వీసా కేంద్రం సేవల్ని భారత్ రద్దు చేసినందుకు, ప్రతిగా బంగ్లా కూడా దిల్లీ, త్రిపురలోని తన దౌత్య కార్యాలయాల్లో వీసా సేవల్ని సోమవారం తాత్కాలికంగా నిలిపివేసింది. తదుపరి సమాచారం అందించే వరకూ వీసా సేవల్ని నిలిపివేస్తున్నట్లు బంగ్లాదేశ్ వెల్లడించింది. అనివార్య కారణాల రీత్యా బంగ్లాదేశ్ హైకమిషన్ అన్ని దౌత్య, వీసా సేవల్ని తాత్కాలికంగా నిలిపివేస్తోంది అని దిల్లీలోని బంగ్లా రాయబార కార్యాలయం ప్రకటించింది.

గత సంవత్సరం బంగ్లాదేశ్లో ప్రభుత్వ మార్పునకు దారితీసిన విద్యార్థి యువజన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఇంకిలాబ్ మంచా నాయకుడైన షరీఫ్ ఉస్మాన్ హాదీ ఇటీవల హత్యకు గురయ్యాడు. డిసెంబర్ 12 ఎన్నికల ప్రచారంలో ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి అతడిపై కాల్పులు జరిపారు. మెరుగైన వైద్యం కోసం సింగపూర్కు తరలించగా, అక్కడ చికిత్స పొందతూ డిసెంబర్ 18న ప్రాణాలు కోల్పోయాడు. దీంతో ఢాకాలో నిరసనలు వెల్లువెత్తాయి. పత్రికా కార్యాలయాలపై నిరసనకారులు దాడి చేసి నిప్పు పెట్టారు. మాజీ అధ్యక్షుడు షేక్ ముజిబుర్ రహ్మాన్ నివాసంపై కూడా ఆందోళనకారులు దాడి చేశారు. దీంతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఆ సమయంలోనే మైనార్టీ వ్యక్తి దీపూ చంద్ర దాస్ దారుణ హత్యకు గురయ్యారు. మైమెన్సింగ్ నగరంలో చంద్ర దాస్ను ఒక గుంపు తీవ్రంగా కొట్టి చెట్టుకు వేలాడదీసి ఉరి తీశారు. అనంతరం రహదారి పక్కన పడేశారు. ఆ తర్వాత మళ్లీ ఇంకొందరు ఆ మృతదేహానికి నిప్పు అంటించారు. ఇదిలా ఉండగా, గత సంవత్సరం బంగ్లాదేశ్లో షేక్ హసీనా పదవీచ్యుతికి దారితీసిన విద్యార్థి యువజన ఉద్యమంలో రెండో కీలక నేతగా గుర్తింపు పొందిన మొతాలెబ్ షిక్దర్పై గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం(డిసెంబర్ 22) కాల్పులు జరిపారు.

ఖుల్నా నగరంలో షిక్దర్ నివాసం వద్దే గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరపగా, బుల్లెట్ తలలోకి దూసుకెళ్లింది. ప్రస్తుతం ఖుల్నా వైద్యకళాశాల ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

# రాహుల్‌ది 'భారత్ బద్నామ్ యాత్ర'

● ఇంకా చిన్నపిల్లాడిలా ప్రవర్తన : బీజేపీ ● జర్మనీలో కేంద్రంపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు
● విదేశాల్లో భారత్‌ను అవమానిస్తున్నారని బీజేపీ మండిపాటు ● దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలుపుతున్నారని ఆగ్రహం

న్యూఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేత, లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ రాజధాని బెర్లిన్లో కేంద్ర ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో తీవ్ర దుమారాన్ని రేపాయి. హర్టీ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన రాహుల్ గాంధీ, భారత ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, స్వతంత్ర సంస్థలపై బీజేపీ ప్రభుత్వం దాడి చేస్తోందని ఆరోపించారు. ఈడీ, సీబీఐ, ఎన్నికల కమిషన్ వంటి సంస్థలను రాజకీయ ఆయుధాలుగా వాడుకుంటోందని విమర్శించారు.

'సంస్థల స్వాధీనం- రాజ్యాంగానికి ముప్పు' :భారత్లో సంస్థలన్నీ బీజేపీ ఆధీనంలోకి వెళ్తున్నాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. రాజ్యాంగంలోని సమానత్వ సూత్రాలను నిర్వీర్యం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ముఖ్యంగా ఈడీ, సీబీఐలు ప్రతిపక్ష నేతలపై మాత్రమే కేసులు పెడుతున్నాయని, అధికార పార్టీ నేతలపై మాత్రం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. వ్యాపారులు కాంగ్రెస్కు మద్దతిస్తే బెదిరింపులు ఎదుర్కొవాల్సి వస్తోందని తెలిపారు.

'వోట్ థెఫ్ట్ జరిగింది' అంటూ సంచలన వ్యాఖ్యలు వివిధ రాష్ట్రాల ఎన్నికల్లో ఓటు చోరీ జరిగిందని రాహుల్ గాంధీ మరోసారి ఆరోపించారు. హరియాణా ఎన్నికల్లో తాము గెలిచామని, మహారాష్ట్ర ఎన్నికలు న్యాయంగా జరగలేదని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో ఒకే వ్యక్తి పేరు పలుమార్లు నమోదైనట్లు ఆధారాలు చూపించినా ఎన్నికల కమిషన్ స్పందించలేదన్నారు. హరియాణాలో ఒక బ్రెజిలియన్ మహిళ పేరు 22 సార్లు ఓటర్ల జాబితాలో ఉందని ఉదాహరణగా పేర్కొన్నారు. విదేశాల్లో భారత్ ప్రతిష్ఠను దిగజారుస్తున్నారని బీజేపీ విమర్శ రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బీజేపీ జాతీయ ప్రతినిధి షెహజాద్ పూనావాలా మాట్లాడుతూ, విదేశీ పర్యటనలు అంటే భారత్ను విమర్శించడం రాహుల్ గాంధీకి అలవాటుగా మారిందన్నారు. భారత్ను అవమానించడం, చైనాకు పరోక్షంగా మద్దతివ్వడం కాంగ్రెస్ నేతల స్వభావమని ఆరోపించారు. భారత వ్యతిరేక శక్తులతో చేతులు కలిపి దేశానికి వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. మోడ్రన్ డే గెబ్బెల్స్ అంటూ సీఆర్ కేశవన్ ఘాటు వ్యాఖ్యలు బీజేపీ జాతీయ ప్రతినిధి సీఆర్ కేశవన్ మరింత తీవ్రంగా స్పందించారు. రాహుల్ గాంధీని 'మోడ్రన్ డే గెబ్బెల్స్'గా అభివర్ణించిన ఆయన, భారత్ను అంతర్జాతీయంగా దూషించడం రాహుల్ లక్ష్యమన్నారు. జార్జ్ సోరోస్ మాటలను అనుకరిస్తూ దేశాన్ని అస్థిరపరిచే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాహుల్ను లీడర్ ఆఫ్ ప్రొపగాండాగా పేర్కొన్న ఆయన, విదేశీ పర్యటనలను 'భారత్ బద్నామ్ యాత్ర'గా ఎద్దేవా చేశారు.



ప్రతిపక్ష నేత కాదు- దేశ వ్యతిరేక నేత:- శోభా కరంద్లాజే

కేంద్ర మంత్రి, బీజేపీ నేత శోభా కరంద్లాజే కూడా రాహుల్ గాంధీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన ప్రతిపక్ష నేత కాదని, దేశ వ్యతిరేక నేత అని విమర్శించారు. విదేశాలకు వెళ్లి భారత్పై విమర్శలు చేయడం ద్వారా ఏమి సాధించాలని చూస్తున్నారని ప్రశ్నించారు. ఓ పార్టీకి అగ్రనేతగా ఉన్నప్పటికీ ఇంకా చిన్నపిల్లాడిలా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు.

మదీ పాలనలో భారత్ ఎదుగుదల- బీజేపీ : గత 11 ఏళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ స్థాయిలో బలమైన దేశంగా ఎదిగిందని బీజేపీ నేతలు స్పష్టం చేశారు. స్వయం సమృద్ధి సాధించిన భారత్ను చూసి రాహుల్ గాంధీ తట్టుకోలేకపోతున్నారని ఆరోపించారు. ప్రజల మద్దతుతో బీజేపీ వరుసగా విజయం సాధిస్తుండటమే రాహుల్ విమర్శలకు కారణమన్నారు.

# భారత్-పాక్‌తో సహా 8 యుద్ధాలు ఆపా

● రష్యా, ఉక్రెయిన్ మాత్రమే మిగిలింది ● భారత్, పాక్ యుద్ధంపై అమెరికా అధినేత ట్రంప్ పాత పాట



వాషింగ్టన్ : భారత్-పాకిస్థాన్ మధ్య తలెత్తిన యుద్ధాన్ని తానే ఆపినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వ్యాఖ్యానించారు. ఈ వివాదంలో ఎనిమిది విమానాలు కూడా కూల్చివేశారని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాదిలో ఎనిమిది యుద్ధాలు ఆపానని పేర్కొన్నారు. కానీ ఇప్పటివరకు తను పరిష్కరించలేకపోయిన ఏకైక యుద్ధం రష్యా-ఉక్రెయిన్ అని చెప్పారు. వాషింగ్టన్ డీసీలో విలేకరులతో సమావేశంలో ఈ మేరకు మాట్లాడారు.

**'నేను ఎనిమిది యుద్ధాలను పరిష్కరించాను. థాయ్లాండ్-**కంబోడియా మధ్య పరిస్థితి క్రమంగా సద్దుమణుగుతోంది. భారత్-పాకిస్థాన్ మధ్య తలెత్తిన అణు యుద్ధాన్ని మేం ఆపాం. పాకిస్థాన్ ప్రధాని ట్రంప్ 10 మిలియన్ల ప్రాణాలు కాపాడారని అన్నారు. కావచ్చు ఇంకా ఎక్కువే. ఆ యుద్ధంలో ఎనిమిది విమానాలు కూల్చివేయబడ్డాయి. పరిస్థితి కూడా తీవ్రంగా మారింది. కానీ ఆ వివాదాన్ని పరిష్కరించా. ఈ యుద్ధాలను ఆపడానికి వాణిజ్య సుంకాలను ఉపయోగించా. అమెరికా జోక్యంతో 24 గంటల్లోనే ముగిశాయి. కానీ ఇప్పటివరకు నేను పరిష్కరించలేకపోయిన ఏకైక యుద్ధం రష్యా-ఉక్రెయిన్' అని ట్రంప్ పేర్కొన్నారు.

**పుతిన్- జెలెన్స్కి మధ్య విపరీతమైన ద్వేషం :** ట్రంప్ రష్యా-ఉక్రెయిన్ శాంతి చర్చలపై డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఇరు దేశాలు చర్చలు కొనసాగుతున్నాయని, అధ్యక్షుడు పుతిన్, జెలెన్స్కీ మధ్య విపరీతమైన ద్వేషం ఉందని తెలిపారు. ఇటీవల ఫ్లోరిడాలోని మయామీలో జరిగిన శాంతి చర్చల జరిగాయి. ట్రంప్ విదేశాంగ దౌత్య ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్, ఉక్రెయిన్లో శాంతి సాధనకు రష్యా పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపారు. రష్యా ప్రత్యేక దౌత్య ప్రతినిధి కిరిల్ దిమిత్రీవ్ అమెరికన్ ప్రతినిధులతో సానుకూల, నిర్మాణాత్మక సమావేశాలు నిర్వహించారని తెలిపారు. రష్యా, ఉక్రెయిన్ల మధ్య యుద్ధం ముగించేందుకు ట్రంప్ ఇటీవల 28 సూత్రాలతో శాంతి ప్రణాళికను తీసుకొచ్చారు. ఇందులో ఎక్కువ అంశాలు రష్యాకు అనుకూలంగా ఉన్నాయని నాటో దేశాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ క్రమంలో శాంతి ప్రణాళికలో సవరణలు చేయాలని కోరాయి. మరోవైపు, ఈ ప్రతిపాదనపై అసంతృప్తిగా ఉన్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ 20 పాయింట్లతో కొత్త ప్రణాళికను ప్రతిపాదించినట్లు తెలుస్తోంది

ఈ ఏడాది ఏప్రిల్లో పహల్గాంలో అమాయక పర్యటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 26 మంది మరణించారు. దీంతో పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్, పీఓకేలోని ఉగ్రస్థావరాలపై భారత్ మే 7న ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ క్రమంలో వందలాది మంది ముష్కరులు హతమయ్యారు. దీంతో భారత్- పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. యుద్ధ వాతావరణం నెలకొంది. భారత్పై పాక్ వైమానిక దాడుల యత్నించగా, ఇండియా సైన్యం వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టింది. కరాచీ పోర్టు, సైనిక స్థావరాలపై భారత సైన్యం దాడులు చేసి దాయాది దేశాన్ని తీవ్రంగా దెబ్బకొట్టింది. ఈ క్రమంలో మే 10న ఇరు దేశాల డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) ల మధ్య ప్రత్యక్ష చర్చలు జరిగాయి. దీంతో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది.

అయితే భారత్, పాక్ మధ్య యుద్ధాన్ని ఆపానని ట్రంప్ పలు వేదికలపై ఇప్పటివరకు 60 సార్లుకు పైగా చెప్పారు. భారత్, పాకిస్థాన్ను 350 శాతం సుంకాలతో బెదిరించి, రెండు అణుదేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించానని తెలిపారు. తాము యుద్ధానికి వెళ్లబోవడం లేదని భారత ప్రధాని నరేంద్ర మోదీ తనకు ఫోన్ చేశారని పేర్కొన్నారు. అయితే ఇదే విషయంపై భారత్ పలుమార్లు వివరణ ఇచ్చింది. కాల్పుల విరమణను పాకిస్థాన్ కోరిందని వెల్లడించింది. ఇందులో మూడో పక్షం జోక్యం లేదని స్పష్టం చేసింది.

# స్టార్లింక్ ఉపగ్రహాలను కూల్చేలా రష్యా సరికొత్త ఆయుధం!

● రష్యా రూపొందిస్తున్న యాంటీ-శాటిలైట్ ఆయుధం 'జోన్ ఎఫెక్ట్'
● వీటితో ప్రమాదం మాత్రం తీవ్రంగానే ఉంటుందని నిఘా వర్గాలు హెచ్చరిక

మాస్కో : అంతరిక్షంలో పశ్చిమ దేశాల ఆధిపత్యాన్ని, ముఖ్యంగా టెస్లా అధినేత ఎలాన్ మస్క్కు చెందిన స్టార్లింక్ ఉపగ్రహాలే లక్ష్యంగా రష్యా సరికొత్త ఆయుధాన్ని తయారు చేస్తున్నట్టు నాటోకు చెందిన రెండు నిఘా సంస్థలు అనుమానిస్తున్నాయి. కక్ష్యలోనే ఈ ఉపగ్రహాలను పేల్చే విధంగా సరికొత్త యాంటీ-శాటిలైట్ ఆయుధాన్ని అభివృద్ధి చేస్తోందని పశ్చిమ దేశాల నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నాయి. దీనికి సంబంధించి 'అసోసియేటెడ్ ప్రెస్' వెల్లడించిన నివేదిక అంతర్జాతీయంగా కలకలం రేపుతోంది. లక్షలాది లోహపు గుళికలతో ఒకేసారి అధిక సంఖ్యలో ఉపగ్రహాలను ధ్వంసం చేసేలా ఓ ఆయుధాన్ని రష్యా రూపొందిస్తున్నట్లు అంచనా వేస్తున్నాయి. యుద్ధంలో ఉక్రెయిన్ నిలదొక్కుకునేందుకు స్టార్లింక్ ఉపగ్రహాలే కారణమని రష్యా భావించి ఈ ఆయుధాన్ని తయారు చేస్తున్నట్టు పాశ్చాత్య దేశాలు భావిస్తున్నాయి. అయితే, ఈ సందేహాలు నిజమైతే మాత్రం అంతరిక్ష రంగానికి పెను ముప్పు పొంచి ఉందని హెచ్చరిస్తున్నాయి. సాధారణంగా ఒక క్షిపణి ఒక ఉపగ్రహాన్ని మాత్రమే లక్ష్యంగా చేసుకుంటుంది. కానీ రష్యా రూపొందిస్తున్న కొత్త ఆయుధం 'జోన్-ఎఫెక్ట్' పూర్తి భిన్నంగా ఉంటుందని తెలుస్తోంది. ఈ ఆయుధాన్ని ప్రయోగిస్తే కక్ష్యలోకి లక్షలాది చిన్నపాటి, అత్యంత సాంద్రత కలిగిన లోహపు గుళికలను విడుదల చేస్తుందని సమాచారం. ఈ గుళికలు అంతరిక్షంలో ఒక మేఘంలా వ్యాపించి, ఆ మార్గంలో ప్రయాణించే వందలాది స్టార్లింక్ ఉపగ్రహాలను ఏకకాలంలో దెబ్బతీస్తాయని నాటో నిఘా సంస్థలు భావిస్తున్నాయి. ఈ పెల్లెట్లు చాలా చిన్నగా, మిల్లీమీటర్ పరిమాణంలో మాత్రమే ఉంటాయని నిఘా వర్గాల అధ్యయనంలో తేలింది. వీటిని భూమ్మీద గానీ, అంతరిక్షంలో గానీ గుర్తించడం కష్టతరమని పేర్కొన్నాయి. వీటిని ట్రాక్ చేసే అవకాశం లేకపోవడంతో ముప్పును ముందే పసిగట్టలేమని అంచనా వేశాయి. అయితే, వీటితో ప్రమాదం మాత్రం తీవ్రంగానే ఉంటుందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఇలాంటి చిన్న పరిమాణంలో ఉండే శకలం కారణంగా ఇటీవల చైనాకు చెందిన ఓ వ్యోమనౌక దెబ్బతింది. ఫలితంగా భూమ్మీదకు రావాల్సిన ముగ్గురు వ్యోమగాములు సైతం అంతరిక్షంలోనే చిక్కుకుపోయారు.

ఉక్రెయిన్ యుద్ధంలో స్టార్లింక్ ఒక 'వెన్నెముక'లా పనిచేస్తోంది. రష్యా దాడుల వల్ల భూతల ఇంటర్నెట్ వ్యవస్థలు దెబ్బతిన్నా, స్టార్లింక్ ద్వారా ఉక్రెయిన్ తమ కమ్యూనికేషన్ను కాపాడుకోగలుగుతోంది. రష్యా ఒకవేళ 'జోన్-ఎఫెక్ట్' ఆయుధాన్ని వాడితే అతి కెస్లర్ సిండ్రోమ్ ముప్పునకు దారి తీయొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రష్యా ఈ ఆయుధాన్ని ప్రయోగిస్తే అది కేవలం స్టార్లింక్కే కాకుండా మొత్తం అంతరిక్ష రంగానికే ముప్పుగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. రష్యా, చైనా ఉపగ్రహాలకు కూడా ముప్పు కలుగుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంతో పాటు చైనా స్పేస్ స్టేషన్కు కూడా ప్రమాదమని హెచ్చరించారు. ఎర్త్ లోవర్ ఆర్బిట్లో లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం ఉన్న ఎస్-500 క్షిపణి వ్యవస్థను తాము మోహరించినట్లు ఇప్పటికే రష్యా ప్రకటించింది. ప్రచ్ఛన్న యుద్ధ కాలం నాటి ఉపగ్రహాన్ని ధ్వంసం చేసేందుకు 2021లో రష్యా ఓ క్షిపణిని సైతం ప్రయోగించింది. ఈ నేపథ్యంలో రష్యా కొత్త ఆయుధాన్ని తయారు చేస్తున్నట్టు కొన్ని



పశ్చిమ దేశాలు భావిస్తుండగా మరికొన్ని దేశాలు ఆ ప్రచారాన్ని కొట్టిపారేస్తున్నాయి.

రష్యాకు ముప్పేనా?

అయితే, ఇలాంటి అయుధంతో అంతరిక్షంలో తీవ్ర గందరగోళం తలెత్తితే అది రష్యాకు కూడా ప్రతికూలంగానే మారుతుందని కొందరు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రష్యా, దాని మిత్ర దేశం చైనా సహా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు, అనేక కంపెనీలు తమ కమ్యూనికేషన్స్, రక్షణ అవసరాల కోసం వేలాది శాటిలైట్లపై ఆధారపడుతున్నాయి. అందువల్ల ఈ ఆయుధాన్ని మాస్కో వినియోగించకుండా అంతర్జాతీయ సమాజం నిరోధించే అవకాశాలున్నాయని అభిప్రాయపడుతున్నారు.

## పీఎం అభ్యర్థిగా ప్రియాంక గాంధీ..?

### రాబర్ట్ వాద్రా ఆసక్తికర వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రధాని అభ్యర్థిగా ప్రియాంకా గాంధీని ఎన్నుకోవాలని ఆ పార్టీ ఎంపీ ఇమ్రాన్ మసూద్ చేసిన వ్యాఖ్యలపై ఆమె భర్త రాబర్ట్ వాద్రా స్పందించారు. పార్టీ కార్యకర్తలంతా తమ సతీమణి ప్రధాని కావాలని కోరుకుంటున్నారని.. చాలా చోట్ల నుంచి ఇలాంటి డిమాండ్లు వస్తూనే ఉన్నాయని అన్నారు. రాజకీయాల్లో ప్రియాంక ముందడుగు వేయాలని.. తాను కూడా రాజకీయాల్లోకి రావాలని అందరూ కోరుకుంటున్నారని పేర్కొన్నారు. కానీ ప్రస్తుతం ప్రియాంక దృష్టి ప్రజా సమస్యలపైనే ఉందన్నారు. ఇటీవల కాంగ్రెస్ నేత ఇమ్రాన్ మసూద్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రియాంకా గాంధీ ని ప్రధాన మంత్రిగా ఎన్నుకుంటే ఆమె తన నాన్నమ్మ, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ లాగా మంచి ప్రజాదరణ సొంతం చేసుకుంటారని అన్నారు.

# వేతనం ఆధారంగా హెచ్-1బీ..




వాషింగ్టన్ : విదేశీ ఉద్యోగులకు ఇచ్చే హెచ్-1బీ వీసా ఎంపిక ప్రక్రియలో కీలక మార్పులకు అమెరికా సిద్ధమైన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించి డిపార్ట్మెంట్ ఆఫ్ హోమ్ల్యాండ్ సెక్యూరిటీ ఇప్పటికే ప్రతిపాదనలు రూపొందించగా.. వాటిపై తుది

**'లాటరీ'లో మార్పులపై ఫైనల్ రివ్యూ..!**

సమీక్ష మొదలైంది. నైపుణ్యం, వేతనాల ఆధారిత లాటరీ వ్యవస్థ కోసం రూపొందించిన నిబంధనలను 'ఆఫీస్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ బడ్జెట్' సమీక్షిస్తోంది. ఈ మేరకు ఇమిగ్రేషన్ సంస్థ ఫ్రాగోమెన్ నివేదికను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. ఫెడరల్ నిబంధనల మార్పుల ప్రక్రియలో ఆఫీస్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ బడ్జెట్ సమీక్షను చివరిదశగా పరిగణిస్తారు. ఇక్కడ ఆమోదం పొందిన తర్వాత నిబంధనలు ఖరారు చేసి వాటిని ప్రకటిస్తారు. వీలైనంత త్వరగా ఈ రివ్యూను పూర్తి చేసి తుది నిబంధనలకు సంబంధించిన అడ్వాన్స్ కాపీని త్వరలోనే విడుదల చేయనున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది నుంచే హెచ్-1బీ వీసాల జారీకి ఈ కొత్త నిబంధనలను అమలుచేయాలని అమెరికా సర్కారు భావిస్తోంది. అయితే, దీనిపై ఇంకా అధికారిక ప్రకటనేదీ వెలువడలేదు.

**వెయిటెడ్ లాటరీ విధానం..**

నిపుణులైన కార్మికులు మాత్రమే దేశంలోకి వచ్చేలా, అమెరికన్లకు ప్రాధాన్యం కల్పించేలా అగ్రరాజ్యం ఈ కొత్త మార్పులు తీసుకురానుంది. ప్రస్తుతం హెచ్-1బీ వీసాల జారీకి కంప్యూటరైజ్డ్ లాటరీ విధానాన్ని అనుసరిస్తుండగా.. ఇకపై వెయిటెడ్ సెలక్షన్ సిస్టమ్ను ప్రవేశపెట్టనున్నారు. దీని ప్రకారం.. ఉద్యోగి వేతన స్థాయిని అనుసరించి రిజిస్ట్రేషన్లో ప్రాధాన్యం.




## ఉత్తరకొరియా పౌరులకు అమెజాన్ 'నో ఎంట్రీ'




న్యూఢిల్లీ : తన సంస్థలో ఉద్యోగాల కోసం ఉత్తరకొరియా పౌరుల నుంచి వచ్చిన దరఖాస్తులను ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ బ్లాక్ చేసింది. ఈ విషయాన్ని లింక్డిన్ పోస్ట్ ద్వారా అమెజాన్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ స్టీఫెన్ ష్మిత్ వెల్లడించారు . ప్రపంచవ్యాప్తంగా మరీ ముఖ్యంగా అమెరికాలో రిమోట్ (ఆఫీస్లకు దూరంగా) ఐటీ ఉద్యోగాలను పొందేందుకు నార్త్కొరియన్లు ప్రయత్నిస్తున్నారు. గత ఏడాది కాలంలో ఉత్తరకొరియా నుంచి తమ సంస్థకు వచ్చిన అప్లికేషన్లలో 30 శాతం పెరుగుదల కనిపించిందని స్టీఫెన్ పేర్కొన్నారు.

ఇలాంటివారంతా ల్యాప్టాప్ ఫార్మ్స్ (ఉదా: కంప్యూటర్లు అమెరికాలో ఉంటాయి. వాటిని విదేశాల నుంచి ఆపరేట్ చేస్తారు) పై ఆధారపడతారని ష్మిత్ హెచ్చరించారు. దీనిలో ఉద్యోగుల ఫోన్ నంబర్లు, విద్యార్హతలు వంటి వాస్తవ వివరాలు తెలుసుకోవడం కష్టమవుతుందన్నారు. ఈ సమస్య అమెజాన్ ఒక్కటే ఎదుర్కోవడం లేదన్నారు. ఇలాంటి మోసాలు కేవలం ఉద్యోగాలకే పరిమితం కావని, ఆర్థిక దోపిడీ, డేటా ఉల్లంఘనలకు దారితీయొచ్చని ఆందోళన వ్యక్తంచేశారు. ఇటీవల ఆరిజోనాలో ల్యాప్టాప్ ఫార్మ్స్ నిర్వహిస్తూ ఉత్తరకొరియా ఐటీ ఉద్యోగులకు సహకరించిన ఓ మహిళకు 8 ఏళ్ల జైలు శిక్ష పడింది. ఈ వ్యవహారంలో ఆపరేటర్, ఉత్తర కొరియా ప్రభుత్వానికి 17 మిలియన్ డాలర్ల ఆదాయం సమకూరిందని అధికారులు దర్యాప్తులో గుర్తించారు. పేదరికంలో కొట్టుమిట్టాడుతోన్న కిమ్ జోంగ్ ఉన్ ప్రభుత్వం నిధుల కోసం తన పౌరులను ఇతర దేశాల్లో ఉద్యోగాల్లోకి చొప్పిస్తుంటుంది. వారి జీతం సొమ్మును అణుకార్యక్రమాలకు మళ్లిస్తుందన్న ఆరోపణలు ఉన్నాయి.

**3 వేల డాలర్లు తీసుకొని అమెరికా వీడండి.. అక్రమ వలసదారులకు ఆఫర్**

ప్రముఖ కంపెనీల్లో ఉత్తరకొరియా వాసులు.. అమెరికా వారిలా నటిస్తూ ఉద్యోగాలు చేస్తున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. వీరు దొంగిలించిన లేదా తప్పుడు ఐడీలతో ఈ ఉద్యోగాలు సంపాదించినట్లు గుర్తించారు. ఐరాస అంచనాల ప్రకారం ఉత్తర కొరియా ఐటీ వర్కర్స్ స్కామ్ రూపంలో 2018 నుంచి ఏటా ఆ దేశానికి 250 నుంచి 600 మిలియన్ డాలర్ల వరకు చేరుతున్నట్లు తేలింది. ముఖ్యంగా ఏఐ వినియోగంలోకి వచ్చాక ఉత్తరకొరియా వాసుల స్కామ్లు పెరిగిపోయినట్లు పేర్కొంది. గూగుల్ క్లౌడ్లో ఇంటెలిజెన్స్ లీడర్గా పనిచేసే మిషెల్ బార్న్హార్ట్ కొన్నేళ్లుగా ఉత్తరకొరియా నుంచి వచ్చే ముప్పులను అధ్యయనం చేస్తున్నారు. ఆయన ఈ స్కామ్ ఎలా జరుగుతోందో వివరించారు. ఈ ఇంజినీర్లను చైనా, రష్యాలో ఉంచి ఏఐ సాయంతో ఓ మంచి కంపెనీలో అనుభవం ఉన్నట్లు బయో తయారు చేస్తారు. అప్పటికే దొంగతనం చేసి సిద్ధంగా ఉంచిన అమెరికన్ ఐడీలతో ఉద్యోగాలకు దరఖాస్తు చేస్తారు. వీరికి అమెరికాలో లేదా ఇతర ప్రాంతాల్లోని ఫెసిలిటేటర్లు సాయం చేస్తారు. కొందరు ఏకంగా డమ్మీ ఐటీ కంపెనీలు, వెబ్డిజైన్ ఏజెన్సీలను తెరుస్తారు. ఇవి నిజమైనవే అని నమ్మి ఫార్చ్యూన్ 500 కంపెనీలు కూడా వారిని నియమించుకొంటున్నట్లు చెప్పారు.

## బంగ్లాకు సర్జరీ అవసరం

### అసోం సిఎం హిమంత బిశ్వశర్మ కీలక వ్యాఖ్యలు



అసోం: పొరుగుదేశం బంగ్లాదేశ్ను ఉద్దేశించి అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. బంగ్లాతో దౌత్యానికి సమయం దాటిపోయిందని, ఇక శస్త్రచికిత్స అవసరమన్నారు. జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ''వ్యూహాత్మకంగా కీలకమైన చికెన్స్ నెక్ గురించే ఆందోళన అంతా. దౌత్యం, ఇతరమార్గాల ద్వారా 20-22 కి.మీ భూభాగాన్ని భారత్ కాపాడుకోవాల్సి ఉంది. ఔషధాలు విఫలమైనప్పుడు, శస్త్రచికిత్స అవసరం'' అని హిమంత వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్లో ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్న తరుణంలో ఈవిధంగా స్పందించారు. బంగ్లా తాత్కాలిక సారథి మహమ్మద్ యూనస్ గతంలో చైనా పర్యటన సందర్భంగా ఈ చికెన్స్ నెక్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేశారు. "భారత ఈశాన్య ప్రాంతంలోని ఏడు రాష్ట్రాలను సెవెన్ సిస్టర్స్ అంటారు. అవి బంగ్లాదేశ్తో భూపరివేష్టితమై(సముద్రతీరం లేని రాష్ట్రాలు) ఉన్నాయి. వారు సముద్రానికి చేరుకోవడానికి వేరే మార్గం లేదు. ఈ ప్రాంతంలో సముద్రానికి మేమే రక్షకులం. కాబట్టి ఇది భారీ అవకాశం. చైనా ఆర్థిక బేస్ను విస్తరించుకోవడానికి అనుకూలంగా ఉంటుంది" అని నోరు పారేసుకున్నారు.

నిర్ణీత సమయంలోనే బంగ్లాదేశ్లో ఎన్నికలు: మహమ్మద్ యూనస్

చికెన్స్ నెక్ కారిడార్ .. పశ్చిమబెంగాల్లోని సిలిగురి భూభాగంలో ఉంది. '7 సిస్టర్స్'గా పిలిచే 7 ఈశాన్య రాష్ట్రాల (అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, త్రిపుర)ను భారత ప్రధాన భూభాగంతో ఈ కారిడార్ కలుపుతోంది. ఈ ప్రాంతంలో కొంతభాగం కేవలం 22 కిలోమీటర్ల వెడల్పు ఉంది. నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్లకు అతి దగ్గర్లో ఉంది. చైనా అధీనంలోని చుంబీలోయ దీనికి అత్యంత సమీపంలో ఉంది.

ఈ ప్రదేశంపై దాడి చేసి భారత్ నుంచి ఈశాన్య రాష్ట్రాలను వేరు చేసే ప్రమాదం ఉందని సైనిక వ్యూహకర్తలు కొన్ని దశాబ్దాలుగా ఆందోళన చెందుతున్నారు. ఇదే జరిగితే ఈశాన్య ప్రాంతాల్లోని సైనిక దళాలకు సరఫరాలు కష్టమైపోతాయి. డోక్లాం ట్రై జంక్షన్ వద్ద చైనా రోడ్డు నిర్మాణాలను భారత్ దళాలు అడ్డుకోవడానికి గల ప్రధాన కారణాల్లో ఇది కూడా ఒకటి. డోక్లాం ప్రాంతం తమదేనంటూ డ్రాగన్ వాదిస్తూ వస్తోంది. ఈ విషయమై 2017లో భారత్-చైనా ల మధ్య 72 రోజుల పాటు ప్రతిష్టంభన నెలకొంది.

## నిర్ణీత సమయంలోనే బంగ్లాదేశ్‌లో ఎన్నికలు

### మహమ్మద్ యూనస్



ఢాకా : గతేడాది బంగ్లాదేశ్లో జరిగిన విద్యార్థుల ఆందోళనల్లో కీలక పాత్ర పోషించిన ఇంకిలాబ్ మోంచో నాయకుడైన షరీఫ్ ఉస్మాన్ హాదీ మరణంతో దేశంలో అశాంతి నెలకొంది. ఈ క్రమంలో దేశ తాత్కాలిక ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ యూనస్ జరగబోయే ఎన్నికల గురించి కీలక ప్రకటన చేశారు. సకాలంలోనే ఎన్నికలు జరుగుతాయని భారత్‌లోని అమెరికా దౌత్యవేత్త సెర్గియో గోర్కు హామీ ఇచ్చారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 12న బంగ్లా లో ఎన్నికలు జరగనున్నాయి. సెర్గియోతో ఫోన్లో మాట్లాడినట్లు యూనస్ ఎక్స్ వేదికగా తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాలనే నిబద్ధతను పునరుద్ఘాటించినట్లు వెల్లడించారు. మాజీ ప్రధాని షేక్ హసీనా పాలన గురించి ప్రస్తావిస్తూ..'నిరంకుశ పాలన సమయంలో దొంగలించిన తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు' అని యూనస్ వ్యాఖ్యానించారు. ఇదే క్రమంలో ఎన్నికల ప్రక్రియకు అంతరాయం కలిగించేందుకు పదవి కోల్పోయిన (హసీనాను ఉద్దేశిస్తూ)వారి మద్దతురాలు మిలియన్ల డాలర్లు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. దేశం విడిచి పారిపోయిన వారు హింసను ప్రేరేపిస్తున్నారన్నారు. అన్ని సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తాత్కాలిక ప్రభుత్వం సిద్ధంగా.




# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో సర్కారు వైఫల్యం

● పాలకుల ప్రకటనలే తప్ప పరిష్కారం లేదు ● అక్రిడిటేషన్ల జీవో తప్పుల తడక
● టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన రెండేళ్లలో జర్నలిస్టులకు చేసిన మేలు శూన్యమని అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, రెండేళ్ల తర్వాత ప్రభుత్వం ఆగమేఘాల మీద జారీ చేసిన అక్రిడిటేషన్ల జీవో తప్పుల తడకగా ఉందని అన్నారు. అక్రిడిటేషన్ రూల్స్-2025'ను ఖరారు చేస్తూ జారీ చేసిన జీవో 252 జర్నలిస్టులకు అన్యాయం చేసేదిగా ఉందని,జర్నలిస్టులకు అన్యాయం చేసే ఇలాంటి జీవోలెందుకని ప్రశ్నించారు. ఈ జీవోను వెంటనే సమీక్షించి సవరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జీవో ద్వారా కేవలం కొద్ది మంది జర్నలిస్టులకే మేలు జరుగుతుందని, మెజారిటీ జర్నలిస్టులకు, ముఖ్యంగా చిన్న పత్రికల జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జీవో ద్వారా ప్రభుత్వం చిన్న పత్రికలను చిదిమేస్తూ మూలిగే నక్క మీద తాటి పండు పడ్డట్టు చేసిందని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం జారీ చేసిన జీవో 239కు ఈ జీవోకు పెద్ద తేడా ఏమీ లేదని అన్నారు. జర్నలిస్టులను మభ్యపెట్టేందుకు తప్పుడు ప్రకటనలు చేయడం సరైంది కాదని, ప్రభుత్వానికి పెద్దగా ఆర్థిక భారం లేని సమస్యలను కూడా పరిష్కరించకపోవడం శోచనీయమని అన్నారు. జర్నలిస్టులకు ఇళ్లస్థలాల ఊసే లేదని, సుప్రీం కోర్టు తీర్పు సాకుతో ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే హామీ నుంచి తప్పించుకుంటున్నదని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో జాప్యం చేయడం తగదని, వెంటనే సమస్యలను పరిష్కరించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాపితంగా ఆందోళన చేపడతామని ఆయన అన్నారు.




# పీవీ తెలివితేటలతో భారతదేశం అగ్రస్థానంలో నిలిచింది

● బహుభాషా కోవిదుడు పీవీ నరసింహారావు ● ఎన్నికల వరకే పార్టీ ఎన్నికల తర్వాత అభివృద్ధిపై ఆలోచన
● పీవీ స్ఫూర్తితోనే కేంద్ర ప్రభుత్వం దూసుకెళ్తోంది ● పీవీ తెలుగు వాడు కావడం గర్వకారణం
● బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సామాజిక న్యాయ స్ఫూర్తిదాత పి.వి. నరసింహారావుకు ఘన నివాళి దేశంలో ఆర్థిక ప్రగతికి, సమగ్ర సంక్షేమ సాధనకు బలమైన పునాదులు వేసిన ధార్మనిక పరిపాలకుడు, భారత మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు అని తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు. మంగళవారం నాడు పి.వి. నరసింహారావు 21వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని పి.వి. జ్ఞానభూమి వద్ద డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పి.వి. నరసింహారావు పాలన కాలం (1991%–%1996) భారతదేశ ఆధునిక చరిత్రలో ఒక నిర్ణాయక మలుపుగా నిలిచిందని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా బీసీలకు రిజర్వేషన్ల అమలులోకి తీసుకువచ్చిన ఘనత ఆయనదేనని వకుళాభరణం పేర్కొన్నారు. సామాజిక న్యాయాన్ని కేవలం నినాదంగా కాకుండా, విధానపరమైన చర్యల రూపంలో అమలు చేసిన నాయకత్వం పి.వి. నరసింహారావుదేనని స్పష్టం చేశారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు, మహిళల హక్కుల పరిరక్షణ కోసం కమిషన్లను ఏర్పాటు చేసి, అణగారిన వర్గాలకు రాజ్యాంగ పరమైన భరోసా కల్పించిన దూరదృష్టి గల పరిపాలకుడిగా ఆయన నిలిచారని అన్నారు. ఈ కమిషన్లు నేటికీ పాలనలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఆర్థిక రంగంలో లైసెన్స్ రాజ్‌ను రద్దు చేయడం, విదేశీ పెట్టుబడులకు ద్వారాలు తెరవడం, ప్రైవేట్ రంగానికి ప్రోత్సాహం ఇవ్వడం వంటి సాహసోపేత నిర్ణయాలతో దేశ ఆర్థిక దిశనే మార్చారని పేర్కొన్నారు. ఆ రోజున అమలులోకి తీసుకువచ్చిన సంస్కరణలే నేటి స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా వంటి కార్యక్రమాలకు పునాదులుగా నిలిచాయని వివరించారు. విద్యా రంగంలో నవోదయ విద్యాలయాల ఏర్పాటు ద్వారా గ్రామీణ, పేద కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకువచ్చి, ఎందరో ప్రతిభావంతుల భవిష్యత్తుకు మార్గదర్శనం చేసిన నాయకత్వం పి.వి. నరసింహారావుదేనని అన్నారు. విద్య, ఆర్థిక అభివృద్ధి, సామాజిక సమానత్వాన్ని సమన్వయపరిచి పాలన సాగించిన అరుదైన ఉదాహరణగా ఆయన పాలన నిలిచిందని వ్యాఖ్యానించారు. తక్షణ రాజకీయ లాభాలకన్నా, తరతరాల భారత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకున్న ధార్మనిక పరిపాలకుడిగా పి.వి. నరసింహారావు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు పేర్కొన్నారు.

# కేంద్రం తెలంగాణకు ఎక్కడా అన్యాయం చేయలేదు

● బిజెపి మద్దతుతోనే తెలంగాణ వచ్చింది ● కెసిఆర్ అబద్ధపు ప్రచారంతో బిజెపిని విమర్శిస్తున్నారు
● కృష్ణా జలాలు, పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల విషయంలో విషయంలో ఆయన చేసిన ఆరోపణలు తప్పు
● కెసిఆర్ ప్రభుత్వం పోయాక పార్లమెంట్, ఎమ్మెల్సీ, మధ్యంతర ఎన్నికల్లో గెలిచారా? ● బిఆర్ఎస్ తన అస్తిత్వాన్ని కోల్పోయింది
● ఇది తెలంగాణ ప్రజలు నమ్మవద్దు ● బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఎక్కడా అన్యాయం చేయలేదు.. చేయదు.. కృష్ణా జలాలు, పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ విషయంలో బిజెపిపై, కేంద్ర ప్రభుత్వంపై కేసీఆర్ చేసిన ఆరోపణలు పూర్తిగా తప్పుడు ఆరోపణలు నమ్మవద్దని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు అన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు మాట్లాడుతూ కేసీఆర్ అబద్ధపు ప్రచారాలతో శని, దరిద్రం అంటూ కేంద్ర ప్రభుత్వాన్ని అవమానపరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని ఆయన అన్నారు. మరో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభావంతో కేంద్రం డి పి ఆర్ తిరస్కరించిందన్న కేసీఆర్ వ్యాఖ్యలు అవాస్తవం అన్నారు. డిపిఆర్పై కేంద్రం అడిగిన ప్రశ్నలు కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడే మొదలయ్యాయి, తెలంగాణలో ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కొత్తగా ఏమీ జరగలేదన్నారు. తిమ్మిని బొమ్మిని చేసి కేంద్రానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలన్న కేసీఆర్ మాటలు కేవలం రాజకీయ నాటకం అని అన్నారు. వాస్తవాలు ప్రజల ముందుంచకుండా సెంటిమెంట్ రాజకీయం చేయడమే కేసీఆర్ ధ్యేయం అని పేర్కొన్నారు. తెలంగాణలో కొన్ని నెలల తర్వాత కేసీఆర్ బయటకు వచ్చి చేస్తున్న ఓటీపీ రాజకీయాలు ఇక నడవవు అని అన్నారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో కేసీఆర్.. ఏవేవో కథలు చెప్పడం మొదలుపెట్టారు. ఇన్నాళ్లూ తెలంగాణ ప్రజల నోట్లో మన్ను కొట్టారు. అందుకే ప్రజలు కేసీఆర్‌కు వీఆర్ఎస్ (వాలంటరీ రిటైర్మెంట్ స్కీమ్) ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఓటుశాతం క్రమేణా పెరుగుతోంది. ప్రజల మన్ననలు అపూర్వంగా లభిస్తున్నాయన్నారు. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను బీజేపీ గెలుచుకుంది. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సరైన అభ్యర్థులు కూడా దొరకని పరిస్థితి ఏర్పడింది. గతంలో బీఆర్ఎస్‌కు సుమారు 8 వేల మంది సర్పంచులు ఉండగా, ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఆ సంఖ్య కేవలం 2 వేలకే పడిపోయింది. అదే సమయంలో బీజేపీ 164 నుంచి వెయ్యి మంది సర్పంచులకు పెరిగింది. ఇది బీజేపీ బలం ఎంత పెరిగిందో స్పష్టంగా చూపిస్తోందన్నారు. బీజేపీకి పెరుగుతున్న ప్రజాబలం, విశ్వాసాన్ని చూసి భయపడి ప్రజలను మభ్యపెట్టేందుకు కేసీఆర్ మళ్లీ బయటకు వచ్చారు.కానీ తెలంగాణ ప్రజలు చాలా చైతన్యవంతులు. కేసీఆర్ చెప్పే అబద్ధాలకంటే వాస్తవాలు వారికి బాగా తెలుసు అని అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై కేసీఆర్ సభ్యత లేకుండా బూతులతో విరుచుకుపడుతున్నారు. ఆ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ గౌరవప్రదమైన రాజకీయాలే చేస్తుంది. పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్‌కు ఈరోజు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో బీజేపీ కీలకంగా పాల్గొంది. పార్లమెంటులో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర బిల్లు వచ్చినప్పుడు టీఆర్ఎస్ సభ్యులు లేనప్పటికీ, బీజేపీ తరఫున సుష్మా స్వరాజ్, రాజ్‌నాథ్ సింగ్ తెలంగాణ కోసం గట్టిగా వాదించారు. బీజేపీ కృషితోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని, అయినా కాంగ్రెస్ పార్టీ.. సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని అంటోంది. బీఆర్ఎస్ పార్టీ 'మేమే తెలంగాణ తెచ్చాం' అని పదేపదే చెబుతోంది. కాని ఆ రెండు పార్టీలు అసలు వాస్తవాలను దాచిపెడుతున్నాయన్నారు. కేసీఆర్ గత పదేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వంపై అబద్ధాలతోనే కాలయాపన చేశారు. ఆయన ఇటీవల మాట్లాడిన మాటలన్నీ అసత్యాలే అని ఆయన అన్నారు. కృష్ణా జలాల విషయంలో మొత్తం 811 టీఎంసీలలో ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలు, తెలంగాణకు కేవలం 299 టీఎంసీలు సరిపోతాయని సంతకం పెట్టి మన రాష్ట్రానికి అన్యాయం చేసిన వ్యక్తి కేసీఆర్ అని పేర్కొన్నారు.

# అడ్వెంచర్ డెస్టినేషన్ 'మ్యాజిక్ డిస్ట్రిక్ట్' ప్రారంభం

● ఆసియాలోనే మొట్టమొదటి రియల్-లైఫ్ మల్టీ-థీమ్
● సాహసాలను అనుభవించే సరికొత్త ఫార్మాట్ ● సరికొత్త కాన్సెప్ట్‌లకు భారీ స్పందన




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర రాజధాని లోని ఏబీఎన్ మాల్‌లోని శరత్ సిటీ క్యాపిటల్ మాల్‌లో ఆసియాలోనే మొట్టమొదటి రియల్-లైఫ్ మల్టీ-థీమ్ అడ్వెంచర్ డెస్టినేషన్ 'మ్యాజిక్ డిస్ట్రిక్ట్' ప్రారంభమైంది. ఈ అడ్వెంచర్ జోన్ విశేషాలపై మీడియా సమావేశంలో నిర్వాహకులు తెలిపారు. ఇది కేవలం చూసే వినోదం మాత్రమే కాదు, సందర్శకులు స్వయంగా కథలో పాత్రధారులుగా మారి నడుస్తూ సాహసాలను అనుభవించే సరికొత్త ఫార్మాట్. నేషనల్ అవార్డు గ్రహీత, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ హోల్డర్ తవ్వ శ్రీనివాస్ ఈ 'మ్యాజిక్ డిస్ట్రిక్ట్'కు రూపకల్పన చేశారు. భారతీయుల మేధస్సు, సృజనాత్మకతను ప్రపంచానికి చాటిచెప్పడమే మా లక్ష్యం" అని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా మరో 27 విభిన్న కాన్సెప్టులను తీసుకురావాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు. 'మ్యాజిక్ డిస్ట్రిక్ట్' సృష్టికర్త నేషనల్ అవార్డు గ్రహీత, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ హోల్డర్ తవ్వ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ రంగంలో మాకు 25 ఏళ్ల అనుభవం ఉంది.

ఇండియాలో మరెక్కడ లేనివిధంగా ప్రపంచస్థాయి సాహసాల అనుభవాలను ఏర్పాటు చేశాం అని అన్నారు. భారతీయ ప్రజలకు సరికొత్త సాహసాలను పరిచయం చేసేందుకు మా కూతురు, ఆపరేషన్ మేనేజర్ చందన లిపి అమెరికాలో జాబ్ వదిలేసి వచ్చింది. ఈ ఫేస్ 1 ఇప్పుడు ప్రారంభించాము." అని అన్నారు. ఆపరేషన్ డైరెక్టర్ చందన లిపి మాట్లాడుతూ... మొదటి దశలో నాలుగు సాహస ప్రపంచాలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. నిర్వాహకుల్లో ఒకరైన కే రాజ్ కుమార్ మాట్లాడుతూ.. ఏర్పాటు చేసిన సరి కొత్త కాన్సెప్ట్ లు ఏర్పాటు చేశాం. రెస్పాన్స్ భారీగా వస్తోంది అని చెప్పారు. మొత్తం ఏడు విభిన్న థీమ్‌లను ప్లాన్ చేయగా, ప్రస్తుతం మొదటి దశలో నాలుగు సాహస ప్రపంచాలను అందుబాటులోకి తెచ్చారు.

హార్డ్ కోర్ హారర్ అనుభవాన్ని కోరుకునే వారి కోసం లైవ్ ఇంటరాక్షన్లు, భయంకరమైన సౌండ్ ఎఫెక్ట్స్‌తో దీనిని రూపొందించారు.

బూ బూ హౌస్ ఇది ప్రత్యేకంగా పిల్లల కోసం రూపొందించబడింది. పిల్లల్లో ధైర్యాన్ని పెంచుతూ, నవ్వుతూ ఆడుకునేలా ఇక్కడ స్పూకీ థీమ్స్ ఉంటాయి. కుటుంబ సభ్యులు, విద్యార్థులు, పర్యాటకులు అందరికీ ఒక మరపురాని అనుభవాన్ని అందించేలా మ్యాజిక్ డిస్ట్రిక్ట్ సిద్ధంగా ఉంది.

# ఆర్టీసీనీ ప్రభుత్వంలో విలీనం చేయాలి

● ఆర్టీసీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి ● ఆర్టీసీ బీసీ ఉద్యోగులు సంఘానికి ప్రభుత్వ గుర్తింపునివ్వాలి ● సింగరేణి లాగా ఆర్టీసీ లాభాల్లో కార్మికులకు కూడా వాటా ఇవ్వాలి ● ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేస్తామన్న హామీని నిలబెట్టుకోలేకపోయిందని, ఇకనైనా ఆర్టీసీ ఉద్యోగులకు ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని, బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సమావేశానికి ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఈ నిరంజన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీసీ జేఏసీ చైర్మన్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ గౌరవ అధ్యక్షులు పవన్ కుమార్ గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆర్టీసీలో పనిచేస్తున్న బీసీ ఉద్యోగ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అవుట్ సోర్సింగ్ విధానం రద్దుచేసి ఖాళీగా ఉన్న డ్రైవర్, కండక్టర్ పోస్టులను శాశ్వత ప్రతిపదికగా భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల శ్రమ ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం విజయవంతంగా నిర్వహించడంలో ఆర్టీసీ ఉద్యోగులు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని, ఆర్టీసీ సంస్థను లాభాల్లోకి తీసుకు వస్తున్న కార్మికులకు సింగరేణి కార్మికుల తరహాలో ఆర్టీసీ లాభాల్లో కూడా ఆర్టీసీ కార్మికులకు 30% వాటా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టీసీలో సగానికి పైగా బీసీ ఉద్యోగులు పనిచేస్తున్నారని బీసీ ఉద్యోగుల సంక్షేమం కోసం పనిచేస్తున్న ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు నివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం గ్రేటర్ హైదరాబాద్ జోన్ గౌరవాధ్యక్షులు పవన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఆర్టీసీ బీసీ ఉద్యోగులు ఐక్యంగా ఉండాలని, హక్కుల కోసం సంఘటితంగా పోరాడాలని ఆయనే పిలుపునిచ్చారు. ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ నిరంజన్ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి మూడు నెలల గడువు ఇస్తున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి, రవాణా శాఖ మంత్రి, ఆర్టీసీ ఎండి జోక్యం చేసుకొని మానవతా దృక్పథంతో ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో మార్చి 10వ తేదీన బస్సు భవనం వేలాదిమంది కార్మికులతో ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం సికింద్రాబాద్ జోన్ అధ్యక్షుడు బాలరాజు యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు తిరుపతయ్య, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, కార్యదర్శి బండి స్వామి, రేణుక, మంగమ్మ, రమేష్, దుర్గయ్య, పవన్ కుమార్ యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల వల్ల నష్టపోయిన సోయాబీన్ రైతులకు న్యాయం చేయాలి

● కేంద్రానికి లేఖల ద్వారా మంత్రి తుమ్మల విజ్ఞప్తి ● కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు పలు అంశాలతో లేఖ
● మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధర కల్పనకు కృషి చేయాలని వినతి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో వానాకాలం (ఖరీఫ్) 202526 సీజన్‌లో కురిసిన అకాల, దీర్ఘకాలిక భారీ వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన సోయాబీన్ రైతులను ఆదుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కి మంత్రి తుమ్మల ప్రత్యేకంగా లేఖను రాసి, తెలంగాణ రైతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణలో సోయాబీన్ ఒక ప్రధాన ఖరీఫ్ పంటగా ఉన్నదని, ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో గిరిజన రైతులు పెద్ద ఎత్తున ఈ పంటపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని తెలిపారు. 202526 సీజన్‌లో సుమారు 3.66 లక్షల ఎకరాల్లో సోయాబీన్ సాగు జరగగా, దాదాపు 2.79 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉందన్నారు. అయితే, కోత దశలో కురిసిన భారీ వర్షాల వల్ల సోయాబీన్ పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందని, దీంతో పెద్ద మొత్తంలో పంట నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేకుండా మారిందని ఆ లేఖ లో తెలిపారు. ఆదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి, సంగారెడ్డి వంటి జిల్లాల్లో ప్రధానంగా గిరిజన రైతులు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో సుమారు 36 వేల మెట్రిక్ టన్నుల వర్షనష్టం చెందిన సోయాబీన్‌ను ధర మద్దతు పథకం కింద కొనుగోలు చేసేందుకు అనుమతించాలని కేంద్రాన్ని కోరారు. అవసరమైతే ఎఫ్ఏక్యూ నిబంధనల్లో సడలింపులు ఇస్తూ, అమలుకావాల్సిన ధర విధానాన్ని రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. ఇలా చేస్తే రైతులు దళారుల చేతిలో నష్టపోకుండా, గిట్టుబాటు ధర పొందగలుగుతారని మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా, మొక్కజొన్న రైతుల పరిస్థితిపై కూడా మంత్రి తుమ్మల కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణలో ఈ సంవత్సరం మొక్కజొన్న సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని, మార్కెట్లకు భారీగా పంట రావడంతో ధరలు కనీస మద్దతు ధర కంటే చాలా తక్కువకు పడిపోయాయని తెలిపారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు సుమారు 2.96 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేసి, వేలాది రైతులకు అండగా నిలిచిందన్నారు. అయితే, ఈ కొనుగోళ్ల వల్ల రాష్ట్ర ఖజానాపై ఇప్పటికే దాదాపు 750 కోట్ల ఆర్థిక భారం పడిందని తెలియజేశారు.

ఈ నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన నాఫెడ్ ద్వారా రాష్ట్రం కొనుగోలు చేసిన మొక్కజొన్నను ఎథనాల్ మరియు డిస్టిలరీ పరిశ్రమలకు సరఫరా చేసేలా తక్షణ ఆదేశాలు జారీ చేయాలని కేంద్రాన్ని కోరారు. దీనివల్ల రాష్ట్రంపై పడుతున్న ఆర్థిక భారం కూడా తగ్గడంతో పాటు మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధర కల్పనలో రాష్ట్రప్రభుత్వానికి చేయూతనిచ్చినట్లు అవుతుందని అన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని, కేంద్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటే కొనుగోలు, నిల్వ, రవాణా, లాజిస్టిక్స్, మౌలిక వసతుల పరంగా పూర్తి సహకారం అందిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు స్పష్టం చేశారు. తెలంగాణ రైతులు నష్టపోకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నిర్ణయం తీసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదే విషయంపై కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డికి కూడా లేఖలు రాసిన మంత్రి తుమ్మల సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సానుకూల నిర్ణయం తీసుకునేవిధంగా చొరవ చూపాలని కోరారు.

# బీసీ ఉద్యోగులు ఏకం కావాలి

బీసీ నేత, ఎంపీ ఆర్. కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీసీ ఉద్యోగులు ఏకం కావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య పిలుపు ఇచ్చారు. మంగళవారం. కృష్ణయ్య 20వ రాష్ట్ర మహాసభ 2026, డైరీ, మరియు క్యాలెండరు పోస్టర్ ఆవిష్కరణ చేశారు మంగళవారం హైదరాబాద్ కృష్ణయ్య నివాసం నందు జనవరి 8న విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రం నందు జరగబోవు 20వ రాష్ట్ర మహా సభ,, 2026 డైరీ మరియు క్యాలెండరు పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాజధాని నడిబొడ్డున జరిగే సభకు పెద్దఎత్తున బి. సి. ఉద్యోగులందరు కార్యక్రమానికి హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లొ రాష్ట్ర అధ్యక్షులు జి. కె. వీరభద్రయ్యగారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. ముప్పసాని రామకృష్ణగారు, అన్ని కంపెనీల అధ్యక్షులు. మరియు కార్యదర్సులు, డా. ఎన్. టి. టి. పి. ఎస్. బ్రాంచ్ సెక్రటరీ ఎస్ శ్రీహరి పాల్గొన్నారు.

# మహర్ దివస ఉత్సవాలను విజయవంతం చేయాలి

దళిత బహుజనపార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జనవరి 1 న దేశ వ్యాప్తంగా జరిగే భీమా కోరగా మహర్ విజయ్ దివస 207 వ మహొత్సవం లను విజయవంతం చేయాలని పోస్టర్ ను నేడు ఉదయ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో దళిత బహుజనపార్టీ జాతీయ అధ్యక్షులు వడ్ల మురి కృష్ణ స్వరూప్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అంటరానితనం, కుల,వర్ణ వివక్ష కు మూలమైన బ్రాహ్మణ అరాచకం 25 వేల మంది సాయుధ సైనిక రాజ్యం ను మహర్ సైనికుల తిరుగుబాటు చే ఆ హంతక దోపిడీ సామ్రాజ్యం ను కూల్చి దళిత బహుజన పీడిత సమాజానికి స్వతంత్ర ను ఆత్మగౌరవం ను అందించిన మహర్ సైనికుల విజయం సాధించిన రోజు సందర్భంగా అణగారిన సమాజం అంతా ఘనంగా ఉత్సవాలు నిర్వహించాలని కృష్ణ స్వరూ పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చొప్పరి, సుబ్బారావు,కె నర్సింహా చారి మద్దెల ప్రవీణ్ కుమార్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్లావత్ బాలాజీ పవార్,నక్కా దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.


## తెలంగాణ ప్రభుత్వం

రెవెన్యూ (భూసేకరణ) శాఖ

ఫారం - 6

(ప్రాథమిక ప్రకటన)

(తెలంగాణ సవరణ చట్టం 2016లోని ఛాప్టర్ IIIఎలోని 10ఎ అనుసరించి)
(చట్టంలోని సెక్షన్-11 క్రింద దీనిలో 10ఎ మినహాయింపు కలదు)
(నిబంధన 6/12 చూడుము)

గెజిట్ నెం. /111/2025 తేది: 20.12.2025
జిల్లా కలెక్టరు యాదాద్రి భువనగిరి ఫైలు నెం. G4/5567/2025 తేది : 19.12.2025
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (L.A) యాదాద్రి భువనగిరి ఫైల్ నెం.A/50/2025 తేది: .10.2025

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా, పోచంపల్లి మండలం పెద్ద రావులపల్లి గ్రామములో విస్తీర్ణం ఎ.3.27½ గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం బొల్లేపల్లి కాలువ నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని భావించినందున సదరు భూసేకరణ ప్రకటన జారీచేయనైనది.

ప్రభుత్వము ఉత్తర్వుల నెం.28, ఇరిగేషన్ మరియు సి.ఏ.డి. (భూసేకరణ) డిపార్ట్‌మెంట్, తేది: 28.08.2025 ద్వారా బొల్లేపల్లి కాలువ కొరకు భూసేకరణ నష్టపరిహారం మరియు పునరుపాధి కల్పన (పారదర్శకత మరియు న్యాయబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు) చట్టం-2013లోని ఛాప్టర్-II (సామాజిక ప్రభావ లెక్కింపు అధ్యయనం) మరియు ఛాప్టర్-III (ఆహార భద్రత పరిరక్షణ) వర్తింపు నుండి మినహాయింపు ఇవ్వనైనది.

కావున, పైన తెలిపిన బొల్లేపల్లి కాలువ నిర్మాణ నిమిత్తం యాదాద్రి భువనగిరి జిల్లా, పోచంపల్లి మండలం పెద్ద రావులపల్లి గ్రామములో విస్తీర్ణం ఎ.3.27½ గుంటల భూమి యొక్క వివరములు ఈ దిగువ చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీచేయనైనది.

జిల్లా : యాదాద్రి భువనగిరి మండలం : పోచంపల్లి గ్రామం : పెద్ద రావులపల్లి

| సర్వే నెం/ భూమి స్వభావం విస్తీర్ణం (ఎ.గుం.) | పట్టాదారు పేరు మరియు తండ్రి/భర్త పేరు | అనుభవదారు పేరు మరియు తండ్రి/ భర్త పేరు | విస్తీర్ణము (ఎ.గుం.) | చెట్లు / కట్టడ ములు |
|---|---|---|---|---|
| 120 ఖుష్కి/పట్టా 0.04 | కొత్త నరసింహ తండ్రి : బాలయ్య | కొత్త నరసింహ తండ్రి : బాలయ్య | 0.04 | -- |
| | కొత్త వీరా స్వామీ తండ్రి: బాలయ్య | కొత్త వీరా స్వామీ తండ్రి: బాలయ్య | | |
| | కొత్త గోపాల్ తండ్రి: బాలయ్య | కొత్త గోపాల్ తండ్రి: బాలయ్య | | |
| 119 ఖుష్కి/పట్టా 0.04 | కోరే రమేష్ తండ్రి : వెంకటయ్య | కోరే రమేష్ తండ్రి : వెంకటయ్య | 0.22 | -- |
| | కొత్త నరసింహ తండ్రి: బాలయ్య | కొత్త నరసింహ తండ్రి: బాలయ్య | 0.27 | -- |
| | కొత్త వీరా స్వామీ తండ్రి: బాలయ్య | కొత్త వీరా స్వామీ తండ్రి: బాలయ్య | | |
| | కొత్త గోపాల్ తండ్రి: బాలయ్య | కొత్త గోపాల్ తండ్రి: బాలయ్య | | |
| | తాడోజు సుదర్శన్ తండ్రి: ఈశ్వరా చారి | తాడోజు సుదర్శన్ తండ్రి: ఈశ్వరా చారి | 0.05 | -- |
| 134 ఖుష్కి/పట్టా 0.15 | రాసాల సత్తయ్య తండ్రి : పెద్ద మల్లయ్య | రాసాల సత్తయ్య తండ్రి : పెద్ద మల్లయ్య | 0.02 | -- |
| | కొత్త నరసింహ తండ్రి: బాలయ్య | కొత్త నరసింహ తండ్రి: బాలయ్య | 0.13 | -- |
| | కొత్త వీరా స్వామీ తండ్రి: బాలయ్య | కొత్త వీరా స్వామీ తండ్రి: బాలయ్య | | |
| | కొత్త గోపాల్ తండ్రి: బాలయ్య | కొత్త గోపాల్ తండ్రి: బాలయ్య | | |
| 133 ఖుష్కి/పట్టా 1.15 | అంబటి ప్రవీణ్ రెడ్డి తండ్రి : రఘునందన్ రెడ్డి | అంబటి ప్రవీణ్ రెడ్డి తండ్రి : రఘునందన్ రెడ్డి | 0.30 | -- |
| | కొత్త నరసింహ తండ్రి: బాలయ్య | కొత్త నరసింహ తండ్రి: బాలయ్య | 0.05 | -- |
| | కొత్త వీరా స్వామీ తండ్రి: బాలయ్య | కొత్త వీరా స్వామీ తండ్రి: బాలయ్య | | |
| | కొత్త గోపాల్ తండ్రి: బాలయ్య | కొత్త గోపాల్ తండ్రి: బాలయ్య | | |
| | బాతుక చంద్రయ్య | బాతుక చంద్రయ్య | 0.20 | |
| 132 ఖుష్కి/పట్టా 0.19 ½ | కొత్త నరసింహ తండ్రి : బాలయ్య | కొత్త నరసింహ తండ్రి : బాలయ్య | 0.19 ½ | -- |
| | కొత్త వీరా స్వామీ తండ్రి: బాలయ్య | కొత్త వీరా స్వామీ తండ్రి: బాలయ్య | | |
| | కొత్త గోపాల్ తండ్రి: బాలయ్య | కొత్త గోపాల్ తండ్రి: బాలయ్య | | |
| | | మొత్తం విస్తీర్ణం | 03.27½ | |

భూసేకరణ పునరావాసం మరియు పునఃస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్టపరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (చట్టం 21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరావాసం మరియు పునఃస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్టపరిహారాన్ని పొందే హక్కు 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) యొక్క నిబంధనలను అనుసరించి సంబంధిత వ్యక్తులు అందరికీ తెలియజేయుటకుగాను ఈ ప్రకటన జారీచేయడమైనది.

భూమి యొక్క ప్లాన్, ఏదైనా పని దినము మరియు పని వేళలలో జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి మరియు ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే.), ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా వారి కార్యాలయంలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, యాదాద్రి-భువనగిరి గారు ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే.), విభాగము-2, యాదాద్రి భువనగిరి జిల్లా గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇతర పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం జిల్లా కలెక్టర్, యాదాద్రి-భువనగిరి గారి అనుమతి లేకుండా ఇట్టి ప్రకటన జారీచేసిన తేదీ నుండి నోటిఫికేషనులో ప్రకటించిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి లావాదేవీలు/తాకట్లు మొదలగు చర్యలు చేపట్టరాదు. సదరు చట్టములోని సెక్షన్ (15) అనుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏవైనా అభ్యంతరాలు గానీ, ఆక్షేపణలు గానీ ఉన్నట్లయితే సేకరణలో ఉన్న భూమితో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైనా, పరిహారం నిర్ణయం కొరకు జరిపే సంప్రదింపుల వల్ల ప్రభావితులయ్యే వారెవరైనా ఇట్టి ప్రకటన జారీచేసిన తేదీ నుండి 60 (అరవై) దినముల లోపు జిల్లా కలెక్టరు/ అధీకృత అధికారి గారికి వారి అభ్యంతరములు వ్రాతపూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/-.ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా
సం/- అదనపు కలెక్టర్, యాదాద్రి భువనగిరి
సం/-. జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి

DIPR.Ro.No.963/LA-PP/ADVT/PUB/2025-26



# రసవత్తరం ఏపీ రాజకీయం



**మరో వారం రోజుల్లో కొత్త సంవత్సరం రానుంది. 2025 కనుమరుగు కానుంది. 2026లోకి షిఫ్ట్ అయిపోతాం కూడా. ప్రతి సంవత్సరం ఆఖరిలో జరిగిపోయిన విషయాలను మననం చేసుకోవడం అందరూ చేసే పని . ఈ మననంలో ఇన్ని విషయాలు జరిగాయా అని ఆశ్చర్యపోయే పరిణామాలు ఉంటాయి. ఏపీలోనూ అలాంటివి చాలా జరిగాయి. కీలకమైన పది విషయాలను ఇయర్ ఎండర్‌గా గుర్తు చేసుకుంది. 2025లో ఏపీ రాజకీయాలు అభివృద్ధి, సంస్కరణలు, వివాదాల మధ్య సమతుల్యంగా సాగాయి. కూటమి ప్రభుత్వంలో టీడీపీ, జనసేనల హడావుడి ఎక్కువగా కనిపిస్తుంది కానీ బీజేపీ చాలా నిశబ్దంగా ఉండిపోవడం వల్ల అది ప్రభుత్వంలో ఉందా లేదా? అనిపిస్తుంది. వైసీపీ ఎక్కువగా గ్రౌండ్ లెవల్‌కు రాకపోవడంతో.. ప్రభుత్వానికి పెద్దగా ఇబ్బంది లేకుండానే ఏడాది అంతా గడిచిపోయింది. ఆసక్తికరంగా ముందుకు వెళితే....**

ఆంధ్రప్రదేశ్ పొలిటికల్ రౌండప్ 2025

## దూకుడు మీదున్న కూటమి పార్టీలు
## ఓటమి నుంచి కోలుకుంటున్న విపక్ష వైసిపీ

మనతో పార్టీ మన రాజకీయాలు కూడా మారిపోతాయి. అయితే గత ఏడాది కూటమి పాలన గురించి, విపక్ష పాత్ర గురించి ఒక్కసారి రివ్యూ చేసుకుంటే అనేక రకాల అంశాలు మన కళ్ళెదుట తిరుగుతాయి. మూడు పార్టీల మధ్య పొత్తు కుదరదని భావించారు. కానీ పొత్తు కుదిరింది. మూడు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు సవ్యంగా సాగదని అంచనా వేశారు. కానీ ఎంచక్కా మూడు పార్టీలు పంచుకున్నాయి. అధికారంలోకి వచ్చాక కుదురుగా ఉండదని భావించాయి. కానీ ఏడాదిన్నర పాలన సజావుగా ముందుకు సాగిపోయింది. అయితే ఈ పరిణామాలు అన్నింటికి 2025 సజీవ సాక్షంగా నిలిచింది. మనతో పాటే మన రాజకీయాలు కూడా. సినిమా రిలీజ్ అయిన తర్వాత అది ఎలా ఉందో రివ్యూలు చెప్తాయి. ఏడాది ముగింపులో ఏపీలో కూటమిలో పార్టీలు, వాటి ప్రభుత్వం పని తీరు, పరిస్థితిపై ఓ రివ్యూ అవసరమే. ఒక విధంగా చెప్పాలంటే కూటమికి ఈ ఏడాది ప్లస్ పాయింట్ గా నిలిచింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మాత్రం చేదు గుళికను మిగిల్చిందని చెప్పక తప్పదు.

**'వాట్సాప్ గవర్నెన్స్' ప్రయోగం ప్రారంభం**
ఆంధ్రప్రదేశ్ ప్రపంచంలో మొదటి రాష్ట్రంగా 'వాట్సాప్ గవర్నెన్స్'ను జనవరిలో ప్రవేశపెట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో, పౌరులు వాట్సాప్ ద్వారా ఫిర్యాదులు, సేవలు పొందుతున్నారు. ఈ డిజిటల్ సంస్కరణ కూటమి ప్రభుత్వం టెక్నాలజీ-ఫోకస్డ్ విధానాన్ని చాటింది. మరో 5 రాష్ట్రాలు దీనిని అనుసరించాయి.

**2025-26 బడ్జెట్ రికార్డు**
మార్చిలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అభివృద్ధి, వ్యవసాయం, విద్యా రంగాలకు ప్రాధాన్యత ఇచ్చిన రూ. 2.5 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇందులో 'సూపర్ 6' పథకాలు, రైజ్‌లా వంటి ఇన్‌ఫ్రా ప్రాజెక్టులకు రూ. 50,000 కోట్ల కేటాయింపు ఉంది.

**మేలో కడపలో తెలుగుదేశం మహానాడు**
కడపలో జరిగిన టిడిపి మహానాడు-2025లో కీలక రాజకీయ పరిణామం. టీడీపీ ప్రస్తానంతోపాటు రాయలసీమ అభివృద్ధి పై చర్చలు జరిగాయి. ముఖ్యమంత్రి నాయుడు ఆధ్వర్యంలో 6 ముఖ్య



తీర్మానాలు ఆమోదం చేశారు. ఈ మహానాయుడు టిడిపి క్యాడర్‌ను ఉత్సాహపూరితం చేసింది. జగన్ సొంత గడ్డపై జరిగిన ఈ మహానాడు.. కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది.

**జూన్‌లో కూటమి ప్రభుత్వం మొదటి సుపరిపాలన దినోత్సవం**
'సూపరిపాలన' అనే థీమ్‌తో జూన్ 12న మొదటి సంవత్సర పాలన విజయాలను జరుపుకున్నారు. విజయవాడలో భారీ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ విజయాలను ప్రకటించారు. ప్రజాపాలనకు మళ్లీ పునరంకితం అయ్యేలా.. అప్పటికి గాడిన పెట్టేసిన పనులను మరింత చురుకుగా సాగేలా నిర్ణయాలు తీసుకున్నారు.

**సెప్టెంబర్‌లో అసెంబ్లీ సమావేశాలు** అమరావతిలో సెప్టెంబర్ 18 నుంచి అసెంబ్లీ సమావేశాలు జరిగాయి. . బిల్లుల చర్చలు, వ్యవసాయ రైతు సంక్షేమ బిల్లు పాసయ్యాయి. వైసీపీ ఎమ్మెల్యేలు సభకు హాజరు కాలేదు. కానీ ఎమ్మెల్సీలు మాత్రం సభకు హాజరయ్యారు. మండలిల చర్చలు వాడివేడిగా జరిగాయి.

**అక్టోబర్ లో ప్రధాని మోదీ ఏపీసందర్శన**
ప్రధాని నరేంద్ర మోదీ అక్టోబర్ 16న ఏపీకు విచ్చేసి, తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకు న్నారు. ప్రత్యేక సభలో ఇన్‌ఫ్రా ప్రాజెక్టులు ప్రారంభించారు. ఎన్‌డిఏ కూటమి బలాన్ని ప్రదర్శించిన ఈ సందర్శనలో రూ. 10,000 కోట్ల పెట్టుబడులు ప్రకటించారు.

**నవంబర్: సిఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్**
విశాఖపట్నంలో సిఐఐ సమ్మిట్‌లో రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 'దావోస్ మోడల్'గా పెట్టుబడుల సదస్సును నిర్వహించారు. ఈ సమ్మిట్ ఏపిను ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా మార్చే మైలురాయిగా నిలిచింది.

**తిరుమల కేంద్రంగా వివాదాలు** ఏపీ రాజకీయాల్లో 2025 మొత్తం తిరుమల కేంద్రంగా వివాదాలు నడిచాయి. లడ్డూ కల్తీ నెయ్యి, పరకామణి చోరీ, పట్టు వస్త్రాల స్కాం వంటివి వివాదం అయ్యాయి. వాటిపై ఇంకా విచారణలు జరుగుతున్నాయి.



**విపక్షం అంచనాలు తారుమారు**
మూడు పార్టీల మధ్య పొత్తు ఎంత కాలం ఉంటుందిలే అని తేలిగ్గా తీసుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అవి ఎ కలిసి ప్రభుత్వం నడపలేవని చాలా ఆశపెట్టుకుంది. కానీ దాని అంచనాలకు భిన్నంగా మూడు పార్టీలు చాలా సఖ్యంగా పనిచేస్తుండటమే కాక సంకీర్ణ ప్రభుత్వాలు ఏ విధంగా పనిచేయాలో తెలియజేస్తున్నట్లు ఆదర్శప్రాయంగా నిలిచాయి.
అయితే సంకీర్ణ ప్రభుత్వాలు ఏ విధంగా పనిచేయాలో తెలియజేస్తున్నట్లు అన్నట్లు కూటమిపాలన నడిచింది. సందర్భం వచ్చినప్పుడల్లా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పరస్పరం గౌరవించుకుంటు న్నారు. కూటమి ఐక్యతకు ప్రధాన కారణం సిఎం చంద్రబాబు నాయుడు, డెప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఇద్దరూ పరస్పరం గౌరవించుకోవడమే.
ముఖ్యంగా డెప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కు తన శాఖల నిర్వహణలో సిఎం చంద్రబాబు నాయుడు పూర్తి స్వేచ్ఛనీ యడం, వాటిలో కలుగజేసుకోకుండా ఆయన శాఖలకు అడిగిన వెంటనే నిధులు కేటాయిస్తుండటం మరో కారణంగా చెప్పుకోవచ్చు. సిఎం చంద్రబాబు నాయుడు టీడీపి మంత్రులతో పాటు జనసేన, బీజేపీ మంత్రులకు కూడా తగిన ప్రాధాన్యత ఇస్తూ వారికి మార్గదర్శనం చేస్తున్నారు. తనతోపాటు గౌరవ మర్యాదలు పవన్ కళ్యా ణ్ కు అందిస్తూ వచ్చారు చంద్రబాబు. పేరుకే సంకీర్ణ కూటమి కానీ.. ఒకే పార్టీ పాలన సాగిస్తున్నట్టుగా ఉంది. గత 18 నెలల కాలంలో మూడు పార్టీల మధ్య విభేదాలు ఎప్పుడు వస్తాయా? చొచ్చుకు పోదామా? అన్నట్టు వేచి చూసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ వారి పాచిక పారలేదు.
ఇద్దరి మధ్య ఆరోగ్యకర పోటీ..లోకేష్ విషయంలో పవన్ లో అభద్రతాభావం రావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేయని ప్రయత్నం లేదు. కానీ పవన్ కళ్యాణ్, నారా లోకేష్ ఇద్దరూ కూడా ముఖ్యమంత్రి పదవి గురించి ఆలోచించకుండా.. ముందుగా సమర్థులైన మంత్రులుగా నిరూపించుకునేం దుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. తొలిసారిగా పదవి, అధికారం చేపట్టిన డెప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కూడా పాలనాపరమైన విషయాలు నేర్చుకోవడం చాలా అవసరమని గ్రహించారు. కనుక మొహమాటపడకుండా సిఎం చంద్రబాబు నాయుడు శిష్యరికంలో తనను తాను సాన పెట్టుకోవడానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. మంత్రి నారా లోకేష్ రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు, ఐటి కంపెనీలు ఒపం కృషి చేస్తు, వాటిని సాధిస్తూ ,పేరు తెచ్చుకుంటుంటే, డెప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ మారుమూల గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ప్రజల మనసులు గెలుచుకుంటున్నారు. ఇలా ఇద్దరూ కూడా ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండాలనే స్వభావంతో ముందుకు వెళ్తున్నారు. అందుకే వారిద్దరి మధ్య సహృద్భావ వాతావరణం, ఆరోగ్యకరమైన పోటీ కనిపిస్తోంది. ఇద్దరూ కూడా ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండాలనే సూత్రం ఒంట బట్టించుకొని వ్యవహరిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.

**ఎవరి పాత్రలో వారు..**
సీఎం చంద్రబాబు తనకు వచ్చిన అవకాశాన్ని తన విషయాల దృక్పథం, దూర దృష్టితో రాష్ట్ర అభివృద్ధికి గట్టిగానే కృషి చేస్తున్నారు. పాలనలో తనదైన మార్క్ చూపిస్తున్నారు. ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమంతో అడుగులు వేస్తున్నారు. క్షణం తీరికలేని బిజీగా ఉన్న సమయంలో.. ప్రతి నెలలో ఏదో ఒక జిల్లాలో పర్యటిస్తూ ప్రజలతో సంబంధాలు బలపరుచుకుంటున్నారు. ఇంత కలిసికట్టుగా పనిచేస్తూనే ముగ్గురు తమ తమ పార్టీలను బలోపేతం చేసుకుంటున్నారు. బిజెపికి పెద్దన్న పాత్ర ఇస్తూ కూటమి ముందుకు సాగుతున్న తీరు మాత్రం అభినందనలు అందుకుంటుంది.

**మొత్తంగా చూస్తే** కూటమిలో పార్టీల మధ్య చాలా ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొని ఉంది. కూటమి ప్రభుత్వం చాలా చురుకుగా పనిచేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి ప్రజల మనసులు గెలుచుకునే ప్రయత్నం చేస్తోంది. వచ్చే ఎన్నికల వరకు, ఆ తర్వాత కూడా ఇలాగే ఐకమత్యంగా పనిచేస్తే వాటికి తిరుగే ఉండదు. అందుకే 2025 అధికార కూటమికి తిరుగులేని ఏడాదిగా నిలవగా.. వైసీపీకి మిశ్రమ లబ్ధి ఇచ్చింది.

**గొట్టిపాటి నాగేశ్వరరావు**
**ఏపీ బ్యూరో ప్రతినిధి - ఒంగోలు**



## వైసీపీకి చేదు గుళిక

2024లో ఓడిపోయారు జగన్మోహన్ రెడ్డి కానీ కొద్ది కాలానికి ఆయన రీచార్జ్ అయ్యారు. పార్టీని నిలబెట్టే ప్రయత్నం చేశారు. కూటమి పార్టీలపై విపరీతమైన ప్రజా వ్యతిరేకత ప్రారంభం అయిందని చెప్పుకొచ్చారు. కానీ అధికార పార్టీపై, పాలనపై సంతృప్తికి ఉప ఎన్నిక రెఫరండం. అలా వైసీపీకి కడప జిల్లాలో రెండు ఉప ఎన్నికలు కలిసి వచ్చాయి. పైగా అవి జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లాకు చెందినవి కావడం గమనార్హం. అందు లోనూ ఒకటి పులివెందుల. కానీ రెండు చోట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిజాస్టర్ ఫలితాలను సాధించింది. పులివెందులలో డిపాజిట్లు కూడా రాలేదు. అయితే రాజకీయంగాను కలిసి రాలేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పుంజుకోలేదు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై గట్టి పోరాటం చేసింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. ఆ పార్టీకి ఎంతో కొంత సంతృప్తి ఇచ్చింది ఈ పోరాటమే.దయనీస్థితిలో లేదు.. 2025 ఏడాదిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిస్థితిపై రివ్యూ చేస్తే.. దయనీయ స్థితిలో లేద నే చెప్పొచ్చు. జగన్మోహన్ రెడ్డితో పాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలు శాసనసభకు హాజరు కాకపోవడం..అదే దురహంకారంతో మాట్లాడుతుండడం మాత్రం ఆ పార్టీకి బ్యాక్ డ్రాప్. కూటమి ప్రభుత్వం అభివృద్ధితో పాటు సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చి ప్రజల మనసును గెలవాలని చూస్తోంది. జగన్మోహన్ రెడ్డి సైతం తమ పార్టీ శ్రేణులకు అదే పిలుపునిచ్చి ప్రజలతో మమేకం కావాల్సిన పరిస్థితి ఉంది. కానీ ఆయన అలా చేయడం లేదు. ఎంతవరకు ప్రభుత్వంపై వ్యతిరేకత, ప్రజావ్యతిరేకత వంటి మాటల దాడితో గడిపేస్తున్నారు. దీనివల్ల ఆ పార్టీకి నష్టమే తప్ప ఎటువంటి ప్రయోజనం లేదు. ప్రజలు ఇష్టపడే, మెచ్చుకునే విధంగా పోరాటాలు చేయాలి. అలా చేయకపోతే ఆ పార్టీకి ఎప్పటికీ కష్టమే.

**తిరిగి నిలబెట్టడంలో..**
వైసీపీని తిరిగి నిలబెట్టడంలో మాత్రం జగన్ కొంతవరకు సక్సెస్ అయ్యారు. ఎలాగోలా పార్టీని నిలబెట్టాలి అనేది ఆయన ఆలోచన. ఎలాగూ టిడిపి కూటమికి ప్రత్యామ్నాయం లేదు. జగన్ తో పాటు వైసీపీ నేతల ఆలోచన కూడా అదే. పార్టీని నిలబెట్టుకుంటే చాలు అధికారం తనంతట అదే వస్తుందని ఆయన భావిస్తున్నారు. రాజకీయ పార్టీల అంతిమ లక్ష్యం అధికారమే అయినప్పుడు దానిని సాధించే దిశగా ముందుకు సాగాలి అనే విషయాన్ని గ్రహించలేకపోతున్నారు. మంచి గానైనా చెడుగానైనా ఏదో విధంగా పార్టీ గురించి చర్చ జరగాలన్నది వారి ఆలోచన. జగన్ చేస్తున్న ప్యాలెస్ రాజకీయాలతో వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ గెలుస్తుందా? లేదా? అని చెప్పడం చాలా కష్టం. అయితే ఏపీలో తిరుగులేని పార్టీగా నిలపడంలో జగన్ సఫలం అయ్యారని చెప్పవచ్చు. కానీ ఆయన వెళ్తున్న విధానం విరుద్ధం. అయితే ప్రజల్లో పార్టీని నిలబెట్టాలి అంటే ఏదో ఒక మార్గం అవసరం. లేకుంటే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని జగన్మోహన్ రెడ్డికి తెలుసు. అందుకే ఏదో ఒక ఫైట్ చేయాలని పార్టీని యధాతథంగా నిలిపి.. తన మార్కు రాజకీయాన్ని నచ్చే పార్టీ శ్రేణులను నిలబెట్టుకుంటూ వెళు తున్నారు జగన్మోహన్ రెడ్డి. ప్రజలు ఇష్టపడుతున్నారా? అది ప్రజాస్వామ్య యుతమా? అన్నది కాదు. ఎలాగోలా పార్టీని నడిపి అలానే ఉంచితే ఏపీ ప్రజలే తనకు అధికారం ఇస్తారన్న ధీమా జగన్మోహన్ రెడ్డిది. అంతకు మించి ఏమీ కనిపించడం లేదు కూడా.

# రిటైర్మెంట్ ఇచ్చేసిన క్రీడా దిగ్గజాలు

- రోకో డెసిషన్ అందరికీ పెద్ద షాక్! ● 2025లో క్రికెట్ పిచ్ నుంచి ఫుట్ బాల్ మైదానం వరకు
- టెన్నిస్ కోర్ట్ నుంచి డబ్ల్యూ డబ్ల్యూఈ రింగ్ వరకు వీడ్కోలు




2025లో క్రీడా ప్రపంచం పలువురు దిగ్గజ ఆటగాళ్ల వీడ్కోలుకు సాక్షిగా నిలిచింది. క్రికెట్, ఫుట్బాల్, టెన్నిస్, డబ్ల్యూడబ్ల్యూఈ వంటి విభిన్న క్రీడల్లో కొన్నేళ్లుగా ప్రేక్షకులను ఉర్రూతలూగించి కోట్లాది అభిమానుల గుండెల్లో నిలిచిపోయిన ఆటగాళ్లు తమ కెరీర్కు ముగింపు పలికారు. క్రికెట్ టీమ్ఇండియా స్టార్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ నుంచి ఫుట్బాల్లో సెర్గియో బుస్కెట్స్, జోర్డీ అల్బా, మార్సెలో, హమ్మెల్స్ లాంటి ప్రపంచ స్థాయి ఆటగాళ్ల వరకు పలువురు ప్రపంచస్థాయి ప్లేయర్స్ తమ సుదీర్ఘ కెరీర్కు రిటైర్మెంట్ ప్రకటించి అభిమానులకు షాక్ ఇచ్చారు. 2025 ఏడాదికి మరికొన్ని రోజుల్లోనే గుడ్బై చెప్పనున్న వేళ, ఈ ఏడాది రిటైర్మెంట్ ప్రకటించిన దిగ్గజ క్రీడాకారులు ఎవరో తెలుసుకుందాం.

టెస్టు క్రికెట్కు విరాట్ కోహ్లీ గుడ్బై : భారత క్రికెట్ చరిత్రలో విరాట్ కోహ్లీ ఓ లెజెండ్. సమకాలీన ప్రపంచ క్రికెట్లో అతడు రారాజు. అలాంటి దిగ్గజ ఆటగాడు 2025 మే 12న టెస్టు క్రికెట్కు వీడ్కోలు పలికాడు. 36 ఏళ్ల వయసులో ఈ నిర్ణయం తీసుకున్న కోహ్లీ, సోషల్ మీడియా ద్వారా తన రిటైర్మెంట్ను ప్రకటించాడు. 14 ఏళ్ల టెస్టు కెరీర్లో కోహ్లీ 123 మ్యాచ్లు ఆడి, 9,230 పరుగులు (సగటు 46.85) సాధించాడు. భారత తరఫున టెస్టుల్లో సచిన్ తెందూల్కర్, రాహుల్ ద్రవిడ్, సునీల్ గావస్కర్ తర్వాత అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు కోహ్లీ. అతడి నాయకత్వంలో భారత్ జట్టు అద్భుతమైన విజయాలు అందుకుంది. విదేశీ గడ్డపై చిరస్మరణీయ టెస్టు విజయాలు కోహ్లీ సేన సాధించింది. 2024లో టీ20 వరల్డ్ కప్ విజయం అనంతరమే టీ20 ఫార్మాట్కు వీడ్కోలు పలికిన కోహ్లీ, ప్రస్తుతం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నాడు.

హిట్మ్యాన్ రోహిత్ శర్మ వీడ్కోలు : భారత టెస్టు జట్టు కెప్టెన్గా ఉన్న సమయంలోనే రోహిత్ శర్మ 2025 మే నెలలో టెస్టు క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. సుదీర్ఘ టెస్టు కెరీర్కు రోహిత్, విరాట్ కంటే ఐదు రోజుల ముందే (మే 07న) గుడ్ బై చెప్పేశాడు. 2013లో టెస్టు అరంగేట్రం చేసిన రోహిత్, 67 మ్యాచ్లలో 4,301 పరుగులు సాధించాడు. అతని టెస్టు కెరీర్లో 12 శతకాలు, 18 అర్ధశతకాలు ఉన్నాయి. 2019లో దక్షిణాఫ్రికాపై చేసిన 212 పరుగులు అతని టెస్టు కెరీర్ అత్యుత్తమ ఇన్నింగ్స్గా నిలిచింది. కెప్టెన్గా 24 టెస్టుల్లో భారత్కు నడిపిన రోహిత్, 12 విజయాలు అందించి తనదైన ముద్ర వేశాడు. అలాగే, 2024లో టీ20 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత రోహిత్ సైతం ఆ ఫార్మాట్కు వీడ్కోలు పలికాడు. ప్రస్తుతం కోహ్లీతో పాటు రోహిత్ కూడా వన్డేల్లో కొనసాగుతున్నాడు. 2027లో వన్డే ప్రపంచకప్ లక్ష్యంగా రోహిత్-కోహ్లీ వన్డేలపై ఫోకస్ పెట్టారు.

హెన్రిచ్ క్లాసెన్- నికోలస్ పూరన్ కూడా అదే బాటలో : హెన్రిచ్ క్లాసెన్: దక్షిణాఫ్రికా విధ్వంసకర బ్యాటర్ క్లాసెన్ జూన్ నెలలో అంతర్జాతీయ క్రికెట్కు రిటైర్మెంట్ ప్రకటించాడు. 33 ఏళ్ల క్లాసెన్ పరిమిత ఓవర్ల క్రికెట్లో దక్షిణాఫ్రికాకు కీలక ఆటగాడిగా సేవలందించాడు. దక్షిణాఫ్రికా మిడిల్ ఆర్డర్కు క్లాసెన్ ఓ మూలస్తంభంలా నిలిచాడు.

నికోలస్ పూరన్: వెస్టిండీస్ స్టార్ బ్యాటర్ పూరన్ అనూహ్యంగా అంతర్జాతీయ క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. టీ20 ఫార్మాట్లో వెస్టిండీస్ తరఫున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా ఆయన రికార్డు సృష్టించాడు.

ఫుట్బాల్ మైదానాన్ని వీడిన లెజెండ్స్ సెర్గియో బుస్కెట్స్: బార్సిలోనా, స్పెయిన్ జట్లకు వెన్నెముకగా దిగ్గజ మిడ్ఫీల్డర్ బుస్కెట్స్ (37) ఫుట్బాల్కు ఈ ఏడాదే వీడ్కోలు పలికాడు. 2010 ప్రపంచకప్ విజేత అయిన ఆయన, తన కెరీర్ ముగింపులో మెస్సీతో కలిసి మయామీ తరఫున ఆడాడు. స్పెయిన్ తరఫున 143 మ్యాచ్లు ఆడిన అతడు 2010 వరల్డ్ కప్, 2012 యూరో కప్ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. అలాగే, తన కెరీర్లో మొత్తం 700కుపైగా మ్యాచ్లు ఆడి 9 లా లిగా టైటిళ్లు, 3 ఛాంపియన్స్ లీగ్లు గెలిచాడు. ఫుట్బాల్లో బుస్కెట్స్ ఆట శైలి చాలా ప్రత్యేకమైంది. తన ఆట తీరుతో కోట్లాది మంది అభిమానులను ఆయన సంపాదించుకున్నాడు. ఫుట్బాల్ ఆటలో స్పెయిన్ స్వర్ణయుగ కాలంలో బుస్కెట్స్ కీలక పాత్ర పోషించాడు.

జోర్డీ అల్బా : బార్సిలోనా లెజెండ్ జోర్డీ అల్బా 2025 ఎంఎల్ఎస్ సీజన్ ముగింపుతో ఫుట్బాల్కు వీడ్కోలు పలికాడు. 36 ఏళ్ల అల్బా 2012 లండన్ ఒలింపిక్స్లో పాల్గొనడమే కాకుండా, స్పెయిన్ తరఫున 2012 యూరో కప్, 2023 నేషన్స్ లీగ్ టైటిళ్లు గెలిచాడు. బార్సిలోనా తరఫున లా లిగా 6 సార్లు, 2015 ఛాంపియన్స్ లీగ్ సహా మొత్తం 17 ప్రధాన ట్రోఫీలు గెలిచాడు. 2023లో మయామీకి వెళ్లి మెస్సీతో కలిసి ఆడాడు.

బ్రెజిల్ డిఫెండర్ మార్సెలో : ఫుట్బాల్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన లెఫ్ట్ బ్యాక్లో ఒకరైన మార్సెలో 36 ఏళ్ల వయసులో రిటైర్ అయ్యాడు. 18 ఏళ్లకే రియల్ మాడ్రిడ్లో చేరిన మార్సెలో 15 ఏళ్ల క్లబ్కు సేవలందించి 5 ఛాంపియన్స్ లీగ్స్, 6 లా లిగా టైటిళ్లు సహా మొత్తం 25 ప్రధాన ట్రోఫీలు గెలిచాడు. 2021లో క్లబ్ కెప్టెన్గా నియమితుడయ్యాడు. రియల్ మాడ్రిడ్ చరిత్రలో కెప్టెన్ అయిన తొలి నాన్-స్పానిష్ ఆటగాడిగా నిలిచాడు. అనంతరం ఫ్లుమినెన్స్ తరఫున రెండు సీజన్లలో 68 మ్యాచ్లు ఆడాడు.

జర్మన్ దిగ్గజం మాట్స్ హమ్మెల్స్ : జర్మనీకి చెందిన అత్యుత్తమ డిఫెండర్లలో ఒకరైన మాట్స్ హమ్మెల్స్ 36 ఏళ్ల వయసులో 18 ఏళ్ల సుదీర్ఘ కెరీర్కు వీడ్కోలు పలికాడు. బోరుసియా డార్ట్మండ్తో రెండు సార్లు, బాయర్న్ మ్యూనిక్తో మూడు సార్లు బుండెస్లిగా టైటిళ్లు గెలిచాడు. డార్ట్మండ్ రెండు ఛాంపియన్స్ లీగ్ ఫైనల్స్ చేరడంలో కీలక పాత్ర పోషించాడు. టెన్నిస్కు హాలెప్ గుడ్బై రెండుసార్లు గ్రాండ్ స్లామ్ విజేత అయిన రొమేనియాకు చెందిన సిమోనా హాలెప్ 33 ఏళ్ల వయసులో టెన్నిస్ నుంచి రిటైర్ అయ్యారు. 2017లో ప్రపంచ నంబర్ వన్ ర్యాంకు చేరుకున్న హాలెప్ 2018 ఫ్రెంచ్ ఓపెన్, 2019 వింబుల్డన్ టైటిళ్లు గెలిచారు. మొత్తంగా 24 సింగిల్స్ టైటిళ్లు, 40 మిలియన్ డాలర్లకు పైగా ప్రైజ్ మనీతో ఆమె కెరీర్ ముగిసింది.%జెజెజు% గ్రేట్ జాన్ సీనా వీడ్కోలు : ప్రొఫెషనల్ రెజ్లింగ్ దిగ్గజం జాన్ సీనా ఈ ఏడాది డిసెంబర్లో డబ్ల్యూడబ్ల్యూఈ ఈవెంట్స్ నుంచి రిటైర్ అవుతున్నట్లు ప్రకటించాడు. 2001లో డబ్ల్యూడబ్ల్యూఈలో చేరిన సీనా రెజ్లింగ్ స్థాయిలో 16 సార్లు వరల్డ్ ఛాంపియన్గా నిలిచాడు. 2018లో నటుడిగా మారాడు.

# మీరట్ గోల్డెన్ గర్ల్ ఇషికా




మీరట్లోని ఒక సాధారణ కుటుంబానికి చెందిన ఇషికా శర్మ, క్రీడా ప్రపంచంలో ఒక స్ఫూర్తిదాయకమైన కథను లిఖిస్తోంది. క్రికెట్ లాంటి ఆడంబరం, ఫుట్బాల్ లేదా టెన్నిస్ లాంటి హంగులు లేని ఒక క్రీడలో భారతదేశానికి బంగారు పతకం సాధించి ఆమె ప్రపంచ వేదికపై దేశానికి గర్వకారణంగా నిలిచింది. పెద్దగా ప్రాచుర్యం లేని క్రీడలో ఆమె సాధించిన విజయం నిజంగా అద్భుతమైనది, మరియు ఓటమిని ఎదుర్కొన్న తర్వాత తిరిగి పుంజుకోవడానికి ఆమె పట్టుదల, సంకల్పాన్ని ప్రదర్శించింది.

ఇషికా మీరట్లోని శాస్త్రి నగర్ ప్రాంతంలో నివసిస్తుంది. ఈ ప్రాంతంలోని ఇరుకైన సందుల మధ్య, సంజయ్ శర్మ మరియు అతని భార్య ఆకాంక్ష శర్మ తమ కుటుంబంతో నివసించే ఒక సాధారణ ఇల్లు ఉంది. సంజయ్ శర్మ ఒక ప్రైవేట్ ఉద్యోగం చేస్తారు, మరియు అతని భార్య ఆకాంక్ష ఒక చిన్న దుకాణం నడుపుతుంది. సంజయ్ మరియు ఆకాంక్షతో పాటు, వారి కుటుంబంలో వారి కుమార్తె ఇషికా శర్మ మరియు వారి కుమారుడు ఉన్నారు. వారి ఇద్దరు పిల్లలు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ప్రస్తుతం ఆ ప్రాంతం వారందరూ మరియు వారి బంధువులు ఇషికా సాధించిన ఈ ప్రత్యేక విజయాన్ని జరుపుకుంటున్నారు. 22 ఏళ్ల వయస్సులో వారి కుమార్తె సాధించడం చాలా కష్టమైన ఒక ఘనతను సాధించింది.

భారతదేశం రోల్ బాల్ ప్రపంచ కప్పు గెలుచుకుంది డిసెంబర్ 14 నుండి 18 వరకు జరిగిన 7వ మహిళల రోల్ బాల్ ప్రపంచ కప్ టోర్నమెంట్లో పాల్గొనడానికి ఇషికా దుబాయ్కి వెళ్లింది మరియు ఆమె భారత జట్టుకు కెప్టెన్గా వ్యవహరించింది. ఆమె కెప్టెన్సీలో, భారతదేశం ఫైనల్లో రెండుసార్లు డిఫెండింగ్ ఛాంపియన్గా ఉన్న కెన్యాను ఓడించి బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఆమె మీరట్కు తిరిగి వచ్చినప్పుడు, ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు, పొరుగువారు మరియు మరికొందరు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ముఖ్యంగా, ఇషికా గతంలో 2019 మరియు 2023తో సహా మూడు ప్రపంచ కప్ ఎడిషన్లలో ఆడింది. ఇషికా 2011లో స్కేటింగ్ నేర్చుకోవడం ప్రారంభించింది. ఈ సమయంలో, ఆమె గురువు మరియు కోచ్ అంకుర్ ఆమెను రోల్ బాల్ క్రీడకు పరిచయం చేశారు. ఆమె క్రమంగా ఈ క్రీడను నేర్చుకోవడం ప్రారంభించింది. ఒక సంవత్సరం కఠోర శ్రమ మరియు నిరంతర సాధన తర్వాత, ఆమె అద్భుతమైన ఫలితాలను సాధించింది. 2012లో జాతీయ క్రీడలలో ఆడే అవకాశం వచ్చినప్పుడు ఆమె చాలా సంతోషించింది. జాతీయ క్రీడల సమయంలో, ఇషికా అద్భుతంగా ఆడి బంగారు పతకాన్ని గెలుచుకుంది. జాతీయ జట్టులోకి ఆమె ప్రయాణం మరియు ప్రమాదం తర్వాత పునరాగమనం ఇషికా 2011 నుండి వివిధ జాతీయ పోటీలలో పాల్గొని, శ్రద్ధగా సాధన చేస్తూనే ఉంది. 2019లో భారత ప్రపంచ కప్ జట్టుకు ఎంపికైనప్పుడు తన ఆనందానికి అవధులు లేవని ఆమె చెబుతోంది. ఆ జట్టులో చోటు సంపాదించడానికి ఆమెకు ఎనిమిది సంవత్సరాలు పట్టింది. ఆ ప్రపంచ కప్లో తాను రెగ్యులర్ క్రీడాకారిణిగా అద్భుతంగా రాణించినప్పటికీ, తన జట్టుకు కేవలం రజత పతకం మాత్రమే సాధించిపెట్టగలిగానని ఇషికా చెప్పింది. ఆ ప్రపంచ కప్లో కెన్యా జట్టు స్వర్ణ పతకాన్ని గెలుచుకుంది. తన జట్టుకు స్వర్ణం సాధించిపెట్టలేకపోయాననే బాధ ఆమె హృదయంలో మిగిలిపోయింది, దాంతో ఆమె తిరిగి తీవ్రమైన శిక్షణకు శ్రీకారం చుట్టింది. ఆమె ఇంకా మాట్లాడుతూ, 2022 సంవత్సరం తన జీవితంలో అత్యంత కష్టతరమైన దశ అని చెప్పింది. ఒక ప్రమాదంలో తీవ్రంగా గాయపడటంతో, అది ఆమెకు తీవ్రమైన వేదన కలిగించింది, దాంతో ఆమె రోల్ బాల్ ఆడలేకపోయింది. క్రీడకు దూరంగా ఉండటం వల్ల కలిగిన బాధ హృదయ విదారకంగా ఉంది. అయినప్పటికీ, ఆమె ఆశ వదులుకోలేదు. ఈ కష్టకాలంలో ఆమె తల్లిదండ్రులు ఆమెను ప్రోత్సహించారు. డాక్టర్ ఆమెను ఒక సంవత్సరం పాటు క్రీడకు దూరంగా ఉండమని సలహా ఇచ్చినా, ఆమె కేవలం మూడు నెలల్లోనే తిరిగి మైదానంలోకి అడుగుపెట్టింది.

ప్రపంచ కప్ విజయానికి దేశానికి నాయకత్వం వహించడం ఆమె కఠోర శ్రమ ఫలితంగా 2023లో సెలెక్టర్లు ఆమెను మరోసారి రోల్ బాల్ జట్టుకు ఎంపిక చేశారు. ఈసారి, కెన్యా వంటి ప్రపంచ ఛాంపియన్ జట్టును ఓడించాలనే పూర్తి సంకల్పంతో ఆమె వచ్చింది. కానీ దురదృష్టవశాత్తు, భారత జట్టు మరోసారి ప్రపంచ కప్లో ఓడిపోయింది. జట్టు కాంస్య పతకంతో సరిపెట్టుకోవలసి వచ్చింది. ఈసారి కూడా కెన్యానే ప్రపంచ కప్ గెలుచుకుంది. తన దేశానికి స్వర్ణ పతకం సాధించిపెట్టలేకపోయానని ఇషికా నిరాశ చెందింది. ఆమె మీరట్కు తిరిగి వచ్చి, భారతదేశానికి స్వర్ణ పతకం సాధించాలనే తన కలను నిజం చేసుకోవాలనే పట్టుదలతో మళ్లీ కఠోర సాధన ప్రారంభించింది. ఈ క్రీడ గురించి దేశంలో చాలా తక్కువ మందికి తెలుసని ఇషికా చెబుతోంది. 50కి పైగా దేశాలు ఈ క్రీడను ఆడుతున్నాయి మరియు మన దేశంలో కూడా కొంతమంది నాణ్యమైన క్రీడాకారులు ఉన్నారు. ప్రభుత్వం ఈ క్రీడలోని క్రీడాకారులను ప్రోత్సహించాలి, తద్వారా వారు దేశానికి మరింత కీర్తిని తీసుకువస్తారు. ఇషికా సాధించిన విజయానికి ఆమె తండ్రి సంజయ్ శర్మ ఎంతో సంతోషించారు. తన కుమార్తె క్రీడా కోటా ద్వారా ప్రభుత్వ ఉద్యోగం సంపాదించిందని ఆయన పేర్కొన్నారు. ఆమె తల్లి ఆకాంక్ష శర్మ మాట్లాడుతూ, తన కుమార్తెలపై తనకు పూర్తి నమ్మకం ఉందని మరియు వారు రాణించడానికి తాను ఎల్లప్పుడూ వారిని ప్రోత్సహిస్తానని చెప్పారు.

# మహిళా క్రికెటర్ల మ్యాచ్ ఫీజులు భారీగా పెంపు

- ఫీజులను రెట్టింపుకన్నా ఎక్కువగా పెంచిన బీసీసీఐ
- క్రికెట్ను కెరీర్గా ఎంచుకున్న అమ్మాయిల ఆర్థిక భద్రత




దేశవాళీ క్రికెట్లో మహిళా క్రికెటర్లకు బీసీసీఐ గుడ్ న్యూస్ చెప్పింది. మహిళా క్రికెటర్లు, మ్యాచ్ అధికారుల ఫీజులను రెట్టింపుకన్నా ఎక్కువగా పెంచింది. దీంతో క్రికెట్ను కెరీర్గా ఎంచుకున్న అమ్మాయిల ఆర్థిక భద్రత మరింత బలపడనుంది. ఇటీవల భారత్ తొలిసారిగా మహిళల వన్డే ప్రపంచకప్పు గెలుచుకోవడం చారిత్రక ఘట్టంగా నిలిచిన నేపథ్యంలో కీలక నిర్ణయాన్ని బీసీసీఐ తీసుకుంది. ఈ పెంపుదలను బోర్డు అపెక్స్ కౌన్సిల్ అధికారికంగా ఆమోదం తెలిపింది.

రెట్టింపుకు పైగా పెరుగుదల

సవరించిన చెల్లింపు విధానం ప్రకారం మహిళల దేశవాళీ టోర్నీల్లో పాల్గొనే ఆటగాళ్లకు భారీగా ఫీజులు పెరిగాయి. సీనియర్ మహిళల దేశవాళీ వన్డే టోర్నమెంట్తో పాటు బహుళ రోజుల టోర్నీల్లో తుది జట్టులో చోటు దక్కించుకున్న ప్లేయర్లకు రోజుకు రూ.50 వేల మ్యాచ్ ఫీజు చెల్లించనున్నారు. ఇప్పటివరకు ఈ ఫీజు కేవలం రూ.20 వేలు మాత్రమే ఉండేది. ఇక రిజర్వ్ ఆటగాళ్లకు రోజుకు రూ.25 వేలు అందించనున్నారు. అంటే గతంతో పోలిస్తే రెట్టింపుకు పైగా పెరుగుదల నమోదైంది. అలాగే జాతీయ స్థాయి మహిళల టీ20 టోర్నీల్లోనూ ఫీజులు గణనీయంగా పెరిగాయి. ఈ టోర్నీల్లో తుది జట్టులో ఉన్న ఆటగాళ్లకు రోజుకు రూ.25 వేలు చెల్లిస్తారు. రిజర్వ్లకు రోజుకు రూ.12,500 ఇవ్వనున్నారు. ఈ విధంగా అన్ని ఫార్మాట్లలో ఆడే అగ్రశ్రేణి మహిళా క్రికెటర్లు ఒక సీజన్లో రూ.12 లక్షల నుంచి రూ.14 లక్షల వరకు సంపాదించే అవకాశం ఉందని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఇది మహిళా క్రికెటర్లకు పెద్ద ఊరటగా మారనుంది.

మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని!

యువ క్రికెటర్లను కూడా బీసీసీఐ మర్చిపోలేదు. అండర్-23, అండర్-19 విభాగాల్లో ఆడే మహిళా క్రికెటర్లకు కూడా మ్యాచ్ ఫీజులు పెంచింది. ఈ విభాగాల్లో తుది జట్టులో ఉన్న ఆటగాళ్లకు రోజుకు రూ.25 వేలు చెల్లించనున్నారు. రిజర్వ్ ఆటగాళ్లకు రోజుకు రూ.12,500 అందిస్తారు. చిన్న వయసులోనే క్రికెట్ను కెరీర్గా ఎంచుకుంటున్న అమ్మాయిలకు ఇది మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని క్రికెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

మరోవైపు దేశవాళీ క్రికెట్లో కీలక పాత్ర పోషించే మ్యాచ్ అధికారుల ఆదాయాన్ని కూడా బీసీసీఐ పెంచింది. అంపైర్లు, రిఫరీలకు రోజుకు రూ.40 వేల మ్యాచ్ ఫీజు చెల్లించనున్నారు. ఇక నాకౌట్ మ్యాచ్లకు అయితే మ్యాచ్ ప్రాధాన్యతను బట్టి రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు ఫీజు ఉంటుంది. దీని ప్రకారం ఒక అంపైర్ రంజీ ట్రోఫీ లీగ్ మ్యాచ్కు సుమారు రూ.1.60 లక్షలు సంపాదిస్తారు. అదే నాకౌట్ మ్యాచ్లకు అయితే రూ.2.5 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ఆర్జించే అవకాశం ఉంటుంది.

భవిష్యత్తుకు బలమైన పునాది : మొత్తంగా చూస్తే మహిళల క్రికెట్కు బీసీసీఐ పెద్ద పీట వేస్తున్నట్లు ఈ నిర్ణయం స్పష్టంగా చెబుతోంది. మ్యాచ్ ఫీజుల పెంపుతో మహిళా క్రికెటర్లకు ఆర్థిక భరోసా పెరగడమే కాకుండా, దేశవాళీ స్థాయిలో మరిన్ని యువతులు క్రికెట్ వైపు ఆకర్షితులయ్యే అవకాశముందని విశ్లేషకులు చెబుతున్నారు. మహిళల ప్రపంచకప్ విజయం తర్వాత తీసుకున్న ఈ నిర్ణయం, భారత మహిళల క్రికెట్ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని క్రీడా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. మరోవైపు, ఇటీవల ముగిసిన అండర్-19 ఆసియా కప్లో ఆయుష్ మాత్రే నేతృత్వంలోని భారత జట్టు వరుసగా అన్ని మ్యాచ్లు గెలిచి కీలకమైన టైటిల్ పోరులో తడబడింది. పాకిస్థాన్తో జరిగిన ఫైనల్లో భారత్ 191 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. ఈ విషయాన్ని బీసీసీఐ సీరియస్గా తీసుకుంది. ఇటీవల అండర్-19 జట్టు ప్రదర్శనపై సోమవారం ఆన్లైన్లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో బోర్డు సభ్యులు చర్చించారు.

# వీల్చైర్ వీరుడు బిక్రామ్




డాక్టర్లు బిక్రామాదిత్య జెనాకు ఇక నిలబడనని, నడవనని చెప్పిన రోజు ఆకాశం కూలిపోయినట్లు అనిపించింది. 2017లో జరిగిన ఒక రోడ్డు ప్రమాదం అప్పటి 20 ఏళ్ల వ్యక్తిని వీల్చైర్కే పరిమితం చేసింది, అతని ప్రపంచాన్ని తలక్రిందులుగా చేసి, అతను ఊహించని భవిష్యత్తును ఎదుర్కోవలసి వచ్చింది. కానీ అది స్థితిస్థాపకత, ధైర్యసాహసాలు మరియు దృఢ సంకల్పంతో కూడిన అసాధారణ ప్రయాణానికి ప్రారంభ బిందువుగా మారింది. ప్రస్తుతం 28 ఏళ్ల జెనా, రాష్ట్రానికి చెందిన ఆశాజనక పారా అథ్లెట్, 2025 అక్టోబర్లో జాతీయ ఛాంపియన్షిప్ను గెలుచుకున్న ఒడిశా వీల్చైర్ రగ్బీ జట్టులో కూడా ఉంది. అయితే, హాస్పిటల్ బెడ్ నుండి అంతర్జాతీయ క్రీడా రంగానికి ప్రయాణం జెనాకు చాలా సులభం. ఒడిశాలోని కియోంఝర్ జిల్లాలోని ఆనంద్పూర్కు చెందిన ఆ యువకుడు పరిస్థితులకు లొంగిపోకూడదని నిర్ణయించుకున్నాడు. ప్రమాదానికి చాలా సంవత్సరాల ముందు, 2014లో జెనా తన తండ్రిని కోల్పోయాడు. అతని తల్లి మరియు ఇద్దరు తమ్ముళ్ళు అతనిపై ఆధారపడి ఉండటంతో, మనుగడ కోలుకోవడం అంతే అత్యవసరంగా మారింది. జెనా తన గ్రాడ్యుయేషన్ పూర్తి చేయాలని నిర్ణయించుకుంది మరియు బ్యాంకులో పార్ట్టైమ్గా పనిచేయడం ప్రారంభించింది.”ప్రమాదం తర్వాత, నేను పూర్తిగా విరిగిపోయినట్లు అనిపించిన రోజులు ఉన్నాయి. నా భవిష్యత్తును నేను చీకటిగా చూడగలను. కానీ నా తల్లి మరియు తమ్ముళ్ళు నాపై ఆధారపడి ఉండటం వలన వదులుకోవడం నాకు ఎప్పుడూ ఒక ఎంపిక కాలేదు. నేను నా కాళ్ళపై నిలబడలేకపోయినా, నేను ఉన్నతంగా నిలబడాలని నిర్ణయించుకున్నాను” అని జెనా కి చెప్పారు. కటక్లోని ఓలాట్పూర్లోని స్వామి వివేకానంద నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రిహాబిలిటేషన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ లోని పునరావాస కేంద్రాన్ని సందర్శించమని ఎవరో సూచించినప్పుడు ఒక మలుపు తిరిగింది. ఒక సాధారణ సందర్శనగా ప్రారంభమైనది జీవితాన్ని మార్చే అనుభవంగా మారింది. అక్కడ, జెనాకు వివిధ క్రీడలు పరిచయం అయ్యాయి.”వెన్నుపాము గాయంతో బాధపడుతున్న రోగులకు, మేము వారిని పారా స్పోర్ట్స్కు పరిచయం చేస్తాము. మేము ఈ రోగుల బలాన్ని అంచనా వేసి వారికి కార్యకలాపాలను సూచిస్తాము. అంతేకాకుండా, ఇక్కడ వారు ఇలాంటి ఇబ్బందులు ఉన్న ఇతరులతో కలిసి ఉంటారు. కలిసి సమయం గడపడం మరియు వివిధ క్రీడలు ఆడటం మరియు క్రీడలలో కెరీర్లను అన్వేషించడం వారి నిరాశను అధిగమించడంలో వారికి సహాయపడటమే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం పొందడం మరియు కొన్నిసార్లు రిజర్వ్ కేటగిరీ కింద ప్రభుత్వ ఉద్యోగాలు పొందడంలో కూడా సహాయపడుతుంది” అని %బాఎ% డైరెక్టర్ డాక్టర్ పాటితాపబన్ మొహంతి అన్నారు. జెనా అంకితభావం మరియు కృషి గురించి డాక్టర్ మొహంతి మాట్లాడుతూ, “బిక్రామాదిత్య బహుముఖ ప్రజ్ఞాశాలి, మరియు పారా-అథ్లెటిక్స్లో అతనికి అపారమైన సామర్థ్యం ఉంది. భవిష్యత్తులో అతను రాష్ట్రానికి మరియు దేశానికి మరిన్ని కీర్తిప్రతిష్టలు తెస్తాడని నేను చాలా ఆశిస్తున్నాను” అని అన్నారు. క్రమశిక్షణ మరియు దృష్టితో శిక్షణ పొందిన జెనా, పారా అథ్లెటిక్స్లో తన పిలుపును కనుగొన్నాడు. అతని అంకితభావం త్వరలోనే ఫలించింది. గత సంవత్సరం, అతను జావెలిన్ త్రోలో రాష్ట్ర స్థాయి బంగారు పతకాన్ని, పారా-అథ్లెట్గా షాట్పుట్లో రజత పతకాన్ని గెలుచుకున్నాడు. అతని విజయం అక్కడితో ఆగలేదు. 2025లో జాతీయ వీల్చైర్ రగ్బీ ఛాంపియన్షిప్ను గెలుచుకున్న ఒడిశా వీల్చైర్ రగ్బీ జట్టులో జెనా కూడా కీలక సభ్యురాలు అయ్యింది.”నేను లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వీడియోల నుండి ప్రేరణ పొందాను. అవి నా పరిమితులను అధిగమించడానికి మరియు గొప్ప పనులు చేయడానికి నన్ను ప్రేరేపిస్తాయి” అని జెనా చెప్పారు. జావెలిన్ త్రోలో జాతీయ మరియు అంతర్జాతీయ రికార్డులను బద్దలు కొట్టాలనేది అతని ఆశయం ధైర్యంగా మరియు స్పష్టంగా ఉంది. “ప్రస్తుతం నేను జావెలిన్లో 23 -24 మీటర్ల దూరం విసిరేస్తున్నాను, అయితే జాతీయ రికార్డు 27 మీటర్లు, త్వరలో మరిన్ని ప్రాక్టీస్తో నేను దానిని బద్దలు కొడతానని నాకు చాలా నమ్మకంగా ఉంది” అని జెనా అన్నారు. జెనా ఫుడ్ డెలివరీ బాయ్గా కూడా పనిచేస్తున్నాడు మరియు తన లక్ష్యాలను చేరుకోవడానికి తన ట్రైసైకిల్ను ఉపయోగించి నగరంలోని బై-లేన్ల గుండా కదులుతాడు.

# 40ఏళ్లరికార్డ్ బ్రేక్‌చేసిన ఆర్సీబీ బౌలర్

- వేలంలో అమ్ముడైన వారం లోనే 'డఫీ' రేర్ ఫీట్
- వెస్టిండీస్పై న్యూజిలాండ్ గ్రాండ్ విక్టరీ, విజయంలో కీలక పాత్ర




2026 ఐపీఎల్ మినీ వేలంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు అమ్ముడైన న్యూజిలాండ్ పేసర్ జాకబ్ డఫీ తాజాగా వెస్టిండీస్తో టెస్టు సిరీస్లో అదిరే ప్రదర్శన చేశాడు. తాజాగా ముగిసిన మూడో టెస్టులోనూ రెండు ఇన్నింగ్స్లో కలిపి 9 వికెట్లు దక్కించుకున్నాడు. దీంతో మూడు మ్యాచ్ల టెస్టు సిరీస్లో 15.43 యావరేజ్తో ఏకంగా 23 వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. ఇందులో మూడుసార్లు ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. దీంతో డఫీకి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు దక్కింది. ఈ క్రమంలోనే అతడు 40ఏళ్ల రికార్డును బద్దలు కొట్టాడు. అదేంటంటే?

**40 ఏళ్ల రికార్డ్ బ్రేక్ :** తాజా సిరీస్తో కలిపి ఈ ఏడాది డఫీ మొత్తం 39 ఇన్నింగ్స్లో 17.11 యావరేజ్తో 81 వికెట్లు నేలకూల్చాడు. దీంతో న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ సర్ రిచర్డ్ హాడ్లీ 40ఏళ్ల రికార్డును డఫీ బద్దలు కొట్టాడు. ఈ క్రమంలోనే ఓ క్యాలెండర్ ఇయర్లో ఇంటర్నేషనల్ క్రికెట్లో అత్యధిక వికెట్లు నేలకూల్చిన కివీస్ బౌలర్గా డఫీ రికార్డు సృష్టించాడు. రిచర్డ్ హాడ్లీ 1985వ సంవత్సరంలో 29 ఇన్నింగ్స్లో 79 వికెట్లు తీసి ఈ రికార్డ్ నెలకొల్పాడు. గత 40ఏళ్లుగా ఈ రికార్డ్ హాడ్లీ పేరిటే ఉంది. అయితే ఈ మ్యాచ్తో డఫీ ఆ రికార్డును అధిగమించాడు.

**వేలంలో దక్కించుకున్న ఆర్సీబీ :** ఇటీవల అబుదాబి వేదికగా జరిగిన ఐపీఎల్ మినీ వేలంలో ఆర్సీబీ జాకబ్ డఫీని కొనుగోలు చేసింది. అతడిని ఆర్సీబీ ఫ్రాంచైజీ రూ.2 కోట్ల బేస్ప్రైజ్కు దక్కించుకుంది. ఇక తాజా సిరీస్లో అతడు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడంతో ఆర్సీబీ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇక ప్రస్తుతం భీకర ఫామ్లో ఉన్న డఫీని ఆర్సీబీ కూడా తొలి మ్యాచ్ నుంచే బరిలోకి దించే అవకాశం ఉంది. ఇదే రేంజ్లో ఐపీఎల్లోనూ వికెట్లు పడగొడితే డఫీకి వరల్డ్ క్రికెట్లో మరింత క్రేజ్ రావడం పక్కా!

**ఓపెనర్లదీ రికార్డే!**

అయితే ఈ మ్యాచ్లో కివీస్ ఓపెనర్లు టామ్ లేథమ్, డేవన్ కాన్వే అదిరే ప్రదర్శన చేశారు. రెండు ఇన్నింగ్స్లోనూ ఈ ఇద్దరూ రెండేసి సెంచరీలతో మోత మోగించారు. దీంతో టెస్టు క్రికెట్ చరిత్రలో రెండు ఇన్నింగ్స్లలో రెండేసి సెంచరీలు సాధించిన మొదటి ఓపెనింగ్ జోడీగా కాన్వే కాన్వే- టామ్ లేథమ్ చరిత్ర సృష్టించారు. ఈ మ్యాచ్లో కాన్వే వరుసగా 227 పరుగులు, 100 పరుగులు చేయగా, టామ్ లేథమ్ 137 పరుగులు, 101 పరుగులు నమోదు చేశాడు.

**సిరీస్ కైవసం**

కాగా, సొంగడ్డపై వెస్టిండీస్తో టెస్టు సిరీస్ను న్యూజిలాండ్ కైవసం చేసుకుంది. తాజాగా జరిగిన మూడో టెస్టులో విండీస్పై కివీస్ 323 పరుగుల భారీ తేడాతో నెగ్గింది. దీంతో 2-0 తేడాతో సిరీస్ను దక్కించుకుంది. ఈ మ్యాచ్లో బ్యాటింగ్లో టామ్ లాథమ్, డేవన్ కాన్వే సెంచరీలతో రాణించగా, డఫీ బౌలింగ్లో అదిరే ప్రదర్శన చేయడం వల్ల కివీస్ భారీ విక్టరీ కొట్టింది.

# “రౌడీ జనార్ధన”తో విజయ్ దేవరకొండ మీ అందరినీ అలరిస్తాడు



స్టార్ హీరో విజయ్ దేవరకొండ ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ లో నటిస్తున్న క్రేజీ మూవీ “రౌడీ జనార్ధన”. స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. టాలెంటెడ్ యంగ్ డైరెక్టర్ రవి కిరణ్ కోలా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. రూరల్ యాక్షన్ డ్రామా నేపథ్యంతో భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా “రౌడీ జనార్ధన” సినిమా రూపొందుతోంది. ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ ను ఈ రోజు హైదరాబాద్ లో విజయ్ దేవరకొండ అభిమానుల కేరింతల మధ్య గ్రాండ్ గా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రవికిరణ్ కోలా మాట్లాడుతూ – మీ అందరి లాగే నేను కూడా విజయ్ దేవరకొండ అభిమానిని. నేను అభిమానించే కీర్తి సురేష్, రాజు గారు వంటి వారితో కలిసి ఈ సినిమా చేస్తున్నాను. రౌడీ జనార్ధన టైటిల్ మీకు నచ్చిందని అనుకుంటున్నా. రౌడీ జనార్ధన ఎలా ఉంటాడో పరిచయం చేసి ఆ తర్వాత టైటిల్ రివీల్ చేయాలని అనుకున్నాం. కానీ టైటిల్ మీకు తెలిసిపోయింది. సినిమా అనుకున్నది అనుకున్నట్లుగా వస్తోంది. అందుకు మా టీమ్ మెంబర్స్ చాలా కష్టపడుతున్నారు. ఇకపై మా మూవీ నుంచి రిలీజ్ చేసే కంటెంట్ కూడా మీకు నచ్చుతుందని ఆశిస్తున్నా. ఈ కథ చెప్పిన కొద్దిసేపటికే విజయ్ ఆ క్యారెక్టర్ లా మాట్లాడటం, చెప్పే సీన్ కు రౌడీ జనార్ధనలా రియాక్ట్ అవడం మొదలుపెట్టాడు. ఇన్‌స్టంట్‌గా క్యారెక్టర్‌ను ఓన్ చేసుకున్నాడు. నాకు ఎంకరేజింగ్‌గా అనిపించి మిగతా స్క్రిప్ట్ ను ఉత్సాహంగా చెప్పేశాను. ఆ తర్వాత మేము చాలాసేపు మాట్లాడుకున్నాం. అలా ఈ ప్రాజెక్ట్ ఓకే అయ్యింది. వర్క్ షాప్స్ అన్నీ చేసి ఫస్ట్ డే షూట్ కోసం సెట్ రెడీ చేస్తున్నాం. 8 నిమిషాల లాంగ్ సీన్ చేయాలి. ఆ ముందు రోజే విజయ్ సెట్ లోకి వచ్చి ఆ డైలాగ్స్ మొత్తం చెప్పేస్తున్నాడు. అప్పుడు చాలా కాన్ఫిడెంట్ గా అనిపించింది. ఈస్ట్ గోదావరి యాసలో విజయ్ గారు చాలా ఆక్యురేట్ గా డైలాగ్స్ చెబుతున్నారు. నేను ఆ ఏరియాలో పుట్టి పెరిగిన వాడిని కాబట్టి సరిగ్గా మాట్లాడుతున్నారా లేదా అనేది తెలిసిపోతుంది. విజయ్ ఆ యాసలో మాట్లా డటం మేమంతా ఎంజాయ్ చేస్తున్నాం. కథ ఎంత బాగుందో, ఈస్ట్ గోదావరి యాసలో విజయ్ మాట్లాడటం అనేది కూడా అంతే బాగుందని రాజుగారు అనేవారు. అలాగే ఈ యాసలో డైలాగ్స్ ఫ్లేవర్ అలాగే రావాలని విజయ్, రాజు గారు పర్టిక్యులర్‌గా ఉండేవారు అన్నారు.

# ‘దండోరా’ పెద్ద సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను

వైవిధ్యమైన చిత్రం కలర్ ఫొటో, బ్లాక్‌బస్టర్ మూవీ ‘బెదురులంక 2012’ చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందించిన తాజా చిత్రం ‘దండోరా’. ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ సినిమాకు మురళీకాంత్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం డిసెంబర్ 25న భారీ ఎత్తున విడుదల కాబోతోంది. ఈ క్రమంలో సోమవారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో.. అనిల్ రావిపూడి మాట్లాడుతూలి .. “దండోరా’ నిర్మాత బెన్నీ గారి చిత్రాలంటే నాకు




చాలా ఇష్టం. ఆయనకు సినిమా మీద ఉండే అభిరుచి నాకు చాలా ఇష్టం. ఆయనెప్పుడూ టేస్ట్ ఉన్న చిత్రాల్నే నిర్మిస్తుంటారు. మళ్లీ డిసెంబర్ 25న ఈ ‘దండోరా’తో ఆయనకు విజయం దక్కాలి. ‘దండోరా’ టైటిల్ నాకు చాలా నచ్చింది. ఈ పాటను రాసిన కాసర్ల శ్యాంకి నేషనల్ అవార్డు దక్కాలని కోరుకుంటున్నాను. ఈ చిత్రంలో అద్భుతమైన ఆర్టిస్టులు నటించారు. ‘దండోరా’ టీంకు నేను ముందుగానే కంగ్రాట్స్ చెబుతున్నాను. టీజర్, ట్రైలర్ చూస్తుంటే నాకు ‘దండోరా’ చిరస్థాయిగా నిలిచిపోయే చిత్రంగా మారుతుందని అనిపించింది. సమాజంలోని బలహీనతను దమ్ముతో దండోరా వేయించి చెప్పేందుకు చాలా గట్స్ ఉండాలి. డైరెక్టర్ మురళీకాంత్ గారికి చాలా దమ్ము, ధైర్యం ఉంది. బిందు మాధవి చాలా సెలెక్టివ్‌గా పాత్రల్ని ఎంచుకుంటోంది. ‘గౌతమ్ ఎస్ఎస్‌సి’ చిత్రానికి అప్రెంటిస్‌గా పని చేశాను. నవదీప్ ఆర్టిస్ట్‌గా, హీరోగా, నటుడిగా ఎంతో సక్సెస్ అయ్యాడు. నవదీప్ మరిన్ని అద్భుతమైన పాత్రల్ని పోషించాలని కోరుకుంటున్నాను. నా సినిమాలు సక్సెస్ అయితే నా ఫ్యామిలీ మెంబర్లకంటే శివన్న ఎక్కువగా సంతోషిస్తుంటారు. తన కోసం, తనకంటూ కొత్త పాత్రల్ని రాయాలనే సవాల్‌ను రాబోయే దర్శకులకి శివాజీ గారు విసురుతున్నారు. డిసెంబర్ 25న రాబోతోన్న ‘దండోరా’ సినిమా పెద్ద సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను. ప్రమోషన్ చేస్తే సినిమాపై అటెన్షన్ పెరుగుతుంది.. కంటెంట్ ఉంటేనే సినిమాను జనాలు ఆదరిస్తారు, చూస్తారు. గత కొన్ని నెలల నుంచి చిన్న చిత్రాలు పెద్ద విజయాన్ని సాధిస్తున్నాయి. డిసెంబర్ 25న కంటెంట్ ఉన్న చిత్రాలు వస్తున్నాయి. ‘దండోరా’కి అడ్వాన్స్ కంగ్రాట్యులేషన్స్’ అని అన్నారు.

# అవినాష్ తిరువీధుల “వానర” సెకండ్ సింగిల్ ‘లబొరే లబొరే...



అవినాష్ తిరువీధుల హీరోగా, దర్శకుడిగా పరిచయమవుతున్న సినిమా “వానర”. ఈ చిత్రంలో సిమ్రాన్ చౌదరి హీరోయిన్ గా నటిస్తోంది. నందు ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. “వానర” చిత్రాన్ని శంతను పత్తి సమర్పణలో సిల్వర్ స్క్రీన్ సినిమాస్ బ్యానర్ పై అవినాష్ బుయానీ, ఆలపాటి రాజా, సి.అంకిత్ రెడ్డి నిర్మిస్తున్నారు. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్, వివేక్ సాగర్ మ్యూజిక్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ కాబోతున్నాయి. మైథలాజికల్ రూరల్ డ్రామా కథతో తెరకెక్కిన “వానర” సినిమా న్యూ ఇయర్ సందర్భంగా జనవరి 1న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా నుంచి సెకండ్ సింగిల్ ‘లబొరే లబొరే..’ రిలీజ్ చేశారు. ఈ పాటను మంచి బీట్ తో మ్యూజిక్ డైరెక్టర్ వివేక్ సాగర్ కంపోజ్ చేశారు. భరద్వాజ్ గాలి సిచ్యువేషన్ కు తగిన యాప్ట్ లిరిక్స్ అందించారు. రాహుల్ సిప్లిగంజ్, సాయి మాధవ్ ఎనర్జిటిక్ గా పాడారు. ‘లబొరే లబొరే..’ పాట ఎలా ఉందో చూస్తే – ‘ సూడు సూడు మల్లేషు, జుర్రుకుంటా పుల్లైసు, మన వానర వీరుని కహానీ, ఆ లంకను భయపెట్టిన శివుడిని, అరె తోక తోటి కొట్టింది, సింహిక పనిపట్టింది, అనిలాత్మజ హనుములవారే, అరె జెండాపై కపిరాజే రే, లబొరే లబొరే లబ లబ లబ....’ అంటూ ఆకట్టుకుంటుందీ పాట.

# భారతీయ యానిమేషన్ రంగానికి కీలక మైలురాయిగా ‘మిషన్ సాంటా’

ఇటీవల యానిమేషన్ ఫిలింగా రూపొంది భారతదేశంతో పాటు తెలుగు రాష్ట్రాల్లో విశేష ఆదరణ పొందిన నరసింహ అవతార్ సినిమా గురించి అందరికి తెలిసిందే. ఇప్పుడు తాజాగా మరో యానిమేషన్ ఫీచర్ ఫిలిం రిలీజ్ కాబోతుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందిన ఈ భారీ యానిమేటెడ్ ఫిలిం ‘మిషన్ సాంటా’. ఈ అత్యుత్తమ యానిమేషన్ ఫీచర్ ఫిలిం ఈ నెల 25న క్రిస్మస్ కానుకగా భారత్‌తో పాటు ఫ్రాన్స్, జర్మనీ తదితర దేశాల్లో ఒకేసారి ఈ చిత్రం థియేటర్‌లో సందడి చేయబోతుంది. ఇందులో భాగంగా ఈనెల 25న అంటే అదే రోజు రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా ప్రధాన నగరాల్లోని పలు థియేటర్‌లో ‘మిషన్ సాంటా’ రిలీజ్ కాబోతుంది. కుటుంబ సమేతంగా చూడదగ్గ కథతో రూపొందిన హై ఎనర్జీ యానిమేటెడ్ అడ్వెంచర్ చిత్రం ఇది. యానిమేషన్ క్వాలిటీ, సినిమాలో ఉండే ఎమోషన్స్, ఎంటర్‌టైన్‌మెంట్, అడ్వెంచరస్ అన్ని మీకు ఓ అద్భుతమైన సినిమాను చూసిన ఫీలింగ్‌ను, ఎక్స్‌పీరియన్స్‌ను ఈ సినిమా ఇవ్వబోతుంది. అన్ని తరగతుల ప్రేక్షకులు ఈ సినిమాను ఎంజాయ్‌చేస్తారు. సినిమాలో ఉండే ప్రధాన హైలైట్స్. భారతీయ యానిమేషన్ రంగానికి ఈ సినిమా ఓ కీలక మైలురాయిగా నిలువనుంది. ఈ చిత్రానికి సంబంధించిన కథ, స్క్రిప్ట్ మరియు పాత్రల డిజైన్ లాస్ ఏంజిల్స్‌లో డెవలప్ చేశారు. పూర్తి యానిమేషన్ ప్రొడక్షన్ భారత్‌లో భారతీయ సీనియర్ యానిమేషన్ నిపుణుల పర్యవేక్షణలో జరిగింది. సుమారు 20 నెలల పాటు 150కి పైగా భారతీయ యానిమేషన్ నిపుణులు ఈ చిత్ర నిర్మాణంలో పాల్గొన్నారు. ఈ చిత్రాన్ని నిర్మించిన బ్రాడ్‌విజన్ ఇండియా మరియు స్టూడియో56, భారతీయ యానిమేషన్‌ను కేవలం సేవల స్థాయి నుంచి క్రియేటివ్‌గా, వాణిజ్యపరంగా అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్‌ను రూపొందించాయి. ఇంగ్లీష్ భాషలో విడుదలవుతున్న ఈ చిత్రం ప్రేక్షకులకు ఓ ప్రీమియం యానిమేటెడ్ థియేట్రికల్ అనుభవాన్ని అందించనుంది.



ముఖ్యంగా చిన్నారులు, తల్లిదండ్రులు, తాత ముత్తాలు అందరూ కలిసి వెండితెరపై చూడదగ్గ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇది. అద్భుతమైన సినిమా టిక్ విజువల్స్, స్పీడ్‌గా ఉండే కథ, కథనాలు, అన్ని వర్గాల వారి మనసులను తాకే ఎమోషన్స్, థ్రిల్లింగ్‌గా ఫీలయ్యే సాహసాలు, ధైర్యంతో కూడిన పాత్రలు ఈ

# “వృషభ” నుంచి బ్యూటిఫుల్ లవ్ సాంగ్

మలయాళ స్టార్ హీరో మోహన్ లాల్ నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ “వృషభ”. ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని ఈ నెల 25న గీతా ఫిలిం డిస్ట్రిబ్యూషన్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తోంది. “వృషభ” చిత్రాన్ని కనెక్ట్ మీడియా, బాలాజీ టెలిఫిల్మ్స్, అభిషేక్ ఎస్ వ్యాస్ స్టూడియోస్ బ్యానర్లపై శోభా కపూర్, ఏక్తా ఆర్ కపూర్, సి.కె. పద్మ కుమార్, వరుణ్



మాథుర్, సౌరభ్ మిశ్రా, అభిషేక్ ఎస్ వ్యాస్, ప్రవీర్ సింగ్, విశాల్ గుర్నాని, జూహి పరేఖ్ మెహతా నిర్మిస్తున్నారు. విమల్ లహోటి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న “వృషభ” సినిమాను దర్శకుడు నందకిషోర్ మలయాళం, తెలుగులో రూపొందించారు. “వృషభ” సినిమా నుంచి బ్యూటిఫుల్ లవ్ సాంగ్ ‘చిన్ని చిన్ని..’ రిలీజ్ చేశారు. సమర్జిత్ లంకేష్, నయన్ సారికపై చిత్రీకరించిన ఈ లవ్ సాంగ్ కు కల్యాణ్ చక్రవర్తి క్యాచీ లిరిక్స్ రాయగా, అనురాగ్ కులకర్ణి మంచి లవ్ ఫీల్‌తో పాడారు. సామ్ సీఎస్ ఛాట్ బస్టర్ ట్యూన్ తో కంపోజ్ చేశారు. ‘చిన్ని చిన్ని..’ లిరికల్ సాంగ్ ఎలా ఉందో చూస్తే – ‘ ఎవ్వరే నువ్వెవ్వరే చెప్పవే ఓ దేవత, ఏమిటే ఇదేమిటే ఓ మాయగా ఉన్నదే, ఏ శరానివో నీవు, ఏ స్వరానివో నీవు, ఓ వరానివో నీవు, తేలే వీలే లేదే, నా ప్రయా ణమే మారి, నీ పదాలలో చేరి, నా ప్రపంచమే నువ్వైతివే, ఎవ్వరే నువ్వె వ్వరే, నీ ఆలో చనే నా ఆలాపనె పోయో, చిన్ని, చిన్ని నా చిన్ని చిన్ని నా కన్నీ నువ్వే అయిపోయావే..’ అంటూ సాగుతుందీ పాట. పునర్జన్మల నేపథ్యంతో హై టెక్నికల్ వ్యాల్యూస్, స్టార్ కాస్టింగ్‌తో విజువల్ వండర్‌గా “వృషభ” సినిమా ప్రేక్షకుల్ని అలరించబోతోంది.

# డైమండ్ డెకాయిట్ టీజర్ లాంచ్

హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో సినీ ప్రముకుల సమక్షంలో విన్నుత్నంగా హీరో పార్ధ గోపాల్ మరియు హీరోయిన్ మేఘన టీజర్‌ని ప్రేక్షకులు మరియు పాత్రికేయ మిత్రుల కరత్వాలా ధ్వనుల మధ్య మూవీ టీజర్‌ని రిలీజ్ చేసారు ముందుగా హీరో పార్ధ గోపాల్ మాట్లాడుతూ నేను మా డైరెక్టర్ సూర్య జి యాదవ్ గారు గత మూడు సంవత్సరాలనుండి జర్నీ చేస్తూ చాలా ఒడి దుడుకులు ఎదుర్కొని ఇ చిత్రాన్ని తెర కేక్కించ్చినాము



ఈరోజు మీ అందరి సమక్షంలో టీజర్ రిలీజ్ చేయటం చాలా ఆనందంగా వుంది, డైమండ్ డెకాయిట్ ఒక ఫ్యామిలీ ఎమోషనల్ రివంజ్ డ్రామా 2026 ఫిబ్రవరి లో ప్రేక్షకులు ముందుకు తీసుకువస్తున్నాం మీ అందరి సపోర్ట్ కావాలి అని ముగించారు. హీరోయిన్ మేఘన మాట్లాడుతూ ఇ సినిమా ని చాలా కష్ట పడి పనిచేసాము ముఖ్యంగా మా డైరెక్టర్ గారు మరియు హీరో ప్రొడ్యూసర్‌గా చేసిన పార్ధ గోపాల్‌గారు అందరం కష్ట పడి పనిచేసాము మీ అందరి సపోర్ట్ కావాలి థాంక్ యు.

# సినిమా

## ‘శంబాల’ థియేటర్లో చూస్తేనే ఆ ఫీల్‌ను ఎంజాయ్ చేయగలుగుతారు

ఆది సాయి కుమార్ హీరోగా తెరకెక్కిన ‘శంబాల’ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్‌లు, పోస్టర్లు, పాటలు ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌లో మంచి బజ్‌ను క్రియేట్ చేశాయి. డిసెంబర్ 25న ఈ చిత్రం గ్రాండ్‌గా రిలీజ్ అవుతోంది. డిసెంబర్ 23న ఆది సాయి కుమార్ పుట్టిన రోజు సందర్భంగా మీడియాతో ముచ్చటిస్తూ ‘శంబాల’ గురించి ఎన్నో విషయాల్ని పంచుకున్నారు. ఈ మూవీ గురించి ఆయన చెప్పిన సంగతులివే..

**‘శంబాల’పై మంచి బజ్ ఏర్పడింది? ఈ చిత్రంపై పెరిగిన అంచనాల గురించి మీరేం చెబుతారు?**

‘శంబాల’ చిత్రం బాగా వచ్చింది. ఆడియెన్స్‌కి మా సినిమా బాగా నచ్చుతుంది. అందరూ మా మూవీని ఎంజాయ్ చేస్తారని అనుకుంటున్నాను.

**డిసెంబర్ 25న చాలా కాంపిటీషన్ ఉంది కదా? శ్రీకాంత్‌తో మీకు మంచి ఫ్యామిలీ బాండింగ్ కూడా ఉంది. ఈ కాంపిటీషన్‌ను ఎలా చూస్తారు?**

క్రిస్మస్, డిసెంబర్ 25 అనేది మంచి సీజన్. శ్రీకాంత్ గారి ఫ్యామిలీతో మాకు మంచి బాండింగ్ ఉంది. రోషన్‌తో నాకు మంచి పరిచయం ఉంది. మా క్రికెట్ టీంలో రోషన్ చురుకుగా ఉంటాడు. రోషన్ నటించిన ‘ఛాంపియన్’ సినిమా కూడా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను.

**‘శంబాల’ నుంచి వచ్చిన ప్రతీ కంటెంట్ వైరల్ అయింది కదా? సినిమా మీద చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నట్టున్నారు?**



‘శంబాల’ స్టిల్ వదిలిన క్షణం నుంచి మంచి బజ్ ఏర్పడింది. దుల్కర్, ప్రభాస్ నాని వదిలిన టీజర్, ట్రైలర్‌లు మంచి రెస్పాన్స్‌ను దక్కించుకున్నాయి. ఆడియెన్స్‌లో మా మూవీ పట్ల మంచి బజ్ ఏర్పడింది. ఈ సారి మేం మంచి విజయాన్ని అందుకోబోతోన్నామనే కాన్ఫిడెన్స్ ఉంది.

**‘శంబాల’ లాంటి చిత్రానికి యాక్షన్ సీక్వెన్స్, కాస్ట్యూమ్స్ చాలా ఇంపార్టెంట్ కదా?**

‘శంబాల’ చిత్రంలో అద్భుతమైన పోరాట సన్నివేశాలున్నాయి. రాజ్ కుమార్ మాస్టర్ అన్ని యాక్షన్ సీక్వెన్స్‌కి రిహార్సల్స్ చేశారు. దర్శకుడు యుగంధర్‌తో పాటుగా రాజ్ కుమార్ ట్రావెల్ చేశారు. క్లైమాక్స్‌లో వచ్చే యాక్షన్ సీక్వెన్స్ అదిరిపోతుంది. 80వ దశకంలో వచ్చే కథ కాబట్టి.. లుక్స్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. అందుకే కాస్ట్యూమ్స్‌ని చాలా సెలెక్టివ్‌గా తీసుకున్నాం.

## థ్రిల్లింగ్‌తో పాటు అద్భుతమైన థియేట్రికల్ ఎక్స్‌పీరియన్ ఇచ్చే ‘ఈషా’

బన్నీవాస్, వంశీ నందిపాటి ద్వయం తాజాగా ‘ఈషా’ పేరుతో ఓహారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకరా బోతున్నారు. వంశీ నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్‌గా ఈ చిత్రాన్ని డిసెంబరు 25న చిత్రాన్ని థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. అఖిల్‌రాజ్‌తో పాటు త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో హెబ్బాపటేల్ కథానాయిక. శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఈ నెల 25న చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో అఖిల్ రాజ్ విలేకరులతో మాట్లాడారు. ఆ విశేషాలివి.

**రాజు వెడ్స్ రాంబాయి సక్సెస్ తరువాత కొంత గ్యాప్‌లోనే ఈషా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు?**



అనుకోకుండా ఈసినిమా విడుదల డేట్ కుదిరింది. రాజు వెడ్స్ రాంబాయి కంటే ముందు ఒప్పుకున్న సినిమా ఇది. అడిషన్ ఇచ్చి సెలెక్ట్ అయిన సినిమా ఇది. దర్శకుడు ‘ఈషా’ శ్రీనివాస్ రాగా నన్ను ఎంపిక చేసుకున్నారు. ప్రేక్షకులు ఈ సినిమాను కూడా ఆదరిస్తారని నమ్మకం ఉంది.

**ఈషా కథ వినగానే మీకు ఎలా అనిపించింది?**

ఈ కథ చెప్పగానే ఎంతో షాకింగ్‌గా అనిపించింది. నేను ఎంతో ఎంగేజ్ అయ్యాను. తప్పకుండా హారర్ థ్రిల్లర్ సినిమాలు చూస్తే వారికి కొత్త అనుభూతినిస్తుంది. సిని మాలో ట్విస్టులు, సౌండ్ డిజైనింగ్ సూపర్బ్. థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా ఇది. ఈ సినిమా లైట్ ప్యాట్రాన్, విజువల్స్, సౌండ్ డిజైనింగ్ బాగుంటుంది. సినిమా కొత్త ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది.

**కథ వినగానే మీరు ఉలిక్కిపడ్డారా?**

కథ చెప్పినప్పుడు నేను కూడా ఉలిక్కి పడ్డాను. ట్రైలర్ చూసినప్పుడు కూడా అదే ఫీలింగ్. లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి సినిమాను విడుదల చేసిన వంశీ నందిపాటి, బన్నీవాస్ ఆ సినిమా విషయాల్లో ఎలా సక్సెస్ అయ్యారో. ఈసినిమా విషయంలో కూడా అంతే సక్సెస్ అవుతారని నమ్ముతున్నాను. తప్పకుండా అందర్ని భయపెట్టే సినిమా ఇది.

**ఈ సినిమాలో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

వినయ్ అనే పాత్రను చేస్తున్నాను. నలుగురు చిన్నప్పటి స్నేహితుల్లో నేను ఒకర్ని. త్రిగుణ్, సిరి, హెబ్బా పటేల్, మైమ్ మధు వంటి మంచి నటులతోతో కలిసి నటించడం సంతోషంగా ఉంది. ఈ సినిమా నుంచి చాలా నేర్చుకున్నాను. దర్శకుడు శ్రీనివాస్ రాగా నుంచి కూడా చాలా నేర్చుకున్నాను.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.